

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఖమ్మం fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

6-8-2022 శనివారం సంపుటి : 28 సంచిక : 187, పేజీలు : 10+4 వెల : 6.50



ఆర్థిక సంక్షోభం అంచున పాకిస్థాన్ 5లో

నార్మల్ డెలివరీ చేస్తే రూ. 3వేలు ప్రోత్సాహకం 7లో




శుక్రవారం న్యూఢిల్లీలో రాహుల్, ప్రియాంకను అదుపులోకి తీసుకున్న పోలీసులు

## ధరలపై దద్దరిల్లిన ఢిల్లీ

### రాష్ట్రపతి భవన్‌దాకా కాంగ్రెస్ భారీ ప్రదర్శన

### రాహుల్, ప్రియాంక, ఇతర నేతలను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** పెట్రోల్, నిత్యావసరాలు, జీఎస్టీ పెంపు, అగ్నిపథ్ వంటి అంశాలపై కాంగ్రెస్ దేశవ్యాప్తంగా నిరసనలు చేపడుతోంది. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు, సీనియర్ నేతలు ప్రధాని నివాసాన్ని ముట్టడిస్తారని, లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు పార్లమెంట్ నివాసం నుంచి రాష్ట్రపతి భవన్ వరకు ర్యాలీ చేపట్టనున్నట్లు ఇప్పటికే హస్తం పార్టీ ప్రకటించింది. అందుకు తగ్గట్లే ఈ రోజు నిరసనలకుదిగింది. ఢిల్లీలో పార్టీ కేంద్ర కార్యాలయం సహా పలు రాష్ట్రాల్లో ఈ ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, ప్రియాంకగాంధీ, రాహుల్ గాంధీ సహా అంతానలుపు దుస్తులు ధరించి, నిరసన చేపడుతున్నారు. వారంతా పార్లమెంటుకు నలుపు

≫2

# రుసరుసలు.. విసవిసలు

రాష్ట్రంలో కాంగ్రెస్ పరిస్థితి అస్తవ్యస్తంగా మారినట్లు కనిపిస్తోంది. నేతలు ఒకరిపై ఒకరు చేసుకునే దూషణలు ఎక్కువయ్యాయి. శుక్రవారం ఢిల్లీలో అమిత్‌షాను కలిసిన తర్వాత కోమటిరెడ్డి బ్రదర్స్ పిసిసి చీఫ్ రేవంత్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అదే సమయంలో మరో సీనియర్‌నేత దాసోజు శ్రవణ్ కూడా పార్టీకి గుడ్‌బై చెప్పి మరింత సంచలనాన్ని సృష్టించారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అమిత్‌షానుకలిసి బిజెపిలోచేరేందుకు ఈనెల 21న ముహూర్తం కుదుర్చుకున్నారు.



## 21న బిజెపిలో చేరుతున్నా

### -రాజ గోపాల్ రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు5:** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి బిజెపిలోకి చేరే ముహూర్తం ఖరారైంది. ఈనెల 21న కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షా సమక్షంలో ఆయన కాషాయతీర్థం పుచ్చుకోనున్నారు. ఆరోజున తెలంగాణకు అమిత్‌షా రాను

≫2



## కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పిన దాసోజు

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త :** పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ కాంగ్రెస్‌లో అరాచక పరిస్థితులు నెలకొన్నాయనీ, బానిస బతుకు బతకలేక కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఆ పార్టీ ఏఐసిసి అధికార ప్రతినిధి దాసోజు శ్రవణ్ అన్నారు. సోనియా, రాహుల్ చెప్పిన

≫2



## రేవంత్! పిచ్చి నిర్ణయాలు మానుకో..

### కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు5:** కోమటిరెడ్డి బ్రదర్స్ వ్యవహారం కాంగ్రెస్‌లో చినికి చినికి గాలివానలా మారుతోంది. తమ్ముడు రాజీనామా చేసి బిజెపి గూటికి చేరుకున్న తరుణంలో అన్న వెంకట్‌రెడ్డి కూడా అదే దారిలో ఉన్నారన్న వాదన వినిపిస్తోంది. కాగా, కాంగ్రెస్ నుంచి తనను వెళ్లగొట్టేందుకు కొందరు

≫2

## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చరిత్ర హీనుడు.. నయవంచకుడు

### మునుగోడు సభలో రేవంత్ ఫైర్



7లో



శుక్రవారం ఒయు స్నాతకోత్సవంలో సిజెఐ ఎన్వీ రమణకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేస్తున్న గవర్నర్ తమిళిసై

## ఎంత ఎదిగినా.. ఎక్కడున్నా మాతృదేశం, భాషను మరవొద్దు..

### పట్టాలు పొందిన ఒయు విద్యార్థులతో సుప్రీం సిజె ఎన్వీ రమణ

### చీఫ్ జస్టిస్ రమణకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసిన గవర్నర్ తమిళిసై

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** ఎంత ఎత్తుకు ఎదిగినా.. ఎక్కడ ఉన్నా.. మాతృదేశాన్ని, మాతృభాషను మరవొద్దని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి రమణ అన్నారు. యువత ఆలోచనలు సమాజం కోసం ఉపయోగపడేలా ఉండాలన్నారు. ప్రస్తుతం కంప్యూటర్ యుగంలో ఉన్నామని.. అయినా ఉత్తరాలు రాయడం మానుకోవద్దని.. వాటితోపాటు పుస్తకాలను చదవడం అలవాటు చేసుకోవాలని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో వివిధ పట్టాలు పొందిన విద్యార్థులకు సూచించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం 82వ స్నాతకోత్సవం శుక్రవారం యూనివర్సిటీ క్యాంపస్‌లోని ఠాగూర్ ఆడిటోరియంలో ఘనంగా జరిగింది. స్నాతకోత్సవాన్ని రాష్ట్ర గవర్నర్, ఛాన్స్‌లర్ అయిన తమిళ సై సౌందర రాజన్ ప్రారంభించారు. ముఖ్య అతిథిగా భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి రమణ పాల్గొన్నారు. యూనివర్సిటీ 82వ స్నాతకోత్సవంలో సీజేఐకి గౌరవ డాక్టరేట్‌ను ప్రధానం చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి 48వ గౌరవ డాక్టరేట్ పొందిన వ్యక్తి సీజేఐ జస్టిస్ ఎన్‌వి రమణ. 82వ స్నాతకోత్సవాన్ని రాష్ట్ర గవర్నర్, యూనివర్సిటీ ఛాన్స్‌లర్ అయిన తమిళ సై

≫2

# ఉపరాష్ట్రపతి ఎన్నిక నేడే

### విపక్ష కూటమి అభ్యర్థికే టిఆర్ఎస్ మద్దతు

### ఎన్డీయే అభ్యర్థిగా ధన్‌ఖడ్, విపక్షం నుంచి మార్గరెట్ ఆల్వ



మార్గరెట్ ఆల్వా



ధన్‌ఖడ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు5:** రాష్ట్రపతి ఎన్నికలో అనుసరించిన విధానాన్నే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో అనుసరించాలని టిఆర్ఎస్ అధిష్ఠానం నిర్ణయించింది. ఈ మేరకు విపక్ష కూటమి అభ్యర్థి మార్గరెట్ అల్వాకు మద్దతు ఇవ్వాలని ముఖ్యమంత్రి కెసిఆర్ నిర్ణయం తీసుకున్నారు. టిఆర్ఎస్‌కు చెందిన మొత్తం 16 మంది టిఆర్ఎస్ ఎంపీలు పార్లమెంట్ భవనంలో శనివారం జరగనున్న ఎన్నికలో మార్గరెట్ అల్వాకు మద్దతుగా ఓటు వేయనున్నారు. టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సిఎం కెసిఆర్ ఆదేశాల మేరకు టిఆర్ఎస్ పార్టీ పార్లమెంటరీ నేత కె.కేశవరావు ఇందుకు సంబంధించి ప్రకటన విడుదల చేశారు. టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సిఎం కెసిఆర్ ఆదేశాల మేరకు టిఆర్ఎస్ పార్టీ పార్లమెంటరీ పార్టీ నేత కె.కేశవరావు ఇందుకు సంబంధించి ప్రకటన విడుదల చేశారు. కాగా, ఢిల్లీలో విపక్షాల అభ్యర్థి మార్గరెట్ అల్వా కేశవరావు నివాసానికి వెళ్లి తనకు టిఆర్ఎస్ మద్దతు ఇస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుంచి కాంగ్రెస్ ఎంపీల మద్దతు మార్గరెట్ అల్వాకు లభించనుంది. శనివారంఉదయం కాంగ్రెస్ ఎంపీలు ఢిల్లీకి చేరుకోను

≫2

## 'మీరు కోట్లతో వస్తే ఓట్లతో బుద్ధి చెప్తాం'

**నల్లగొండ, ఆగస్టు 5 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ గత 66 బడుగు బలహీన వర్గాలకు అండగా ఉందని అలాంటి తల్లిలాంటి కాంగ్రెస్ పార్టీని కాపాడుకుంటామన్నారు. కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశం చండూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు శంకర్‌నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పిసిపి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి హాజరై ప్రసంగించారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీ అధికారం, ఆస్తులు ఇచ్చిందన్నారు. బిజెపి పార్టీకి పావులుగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా గెలిచి ఈ ప్రాంత ప్రజలను నట్టేటముంచాడు. మునుగోడులో బొంద పెడతాం. గతంగుర్తుంచుకో రాజగోపాల్‌రెడ్డి 1999 సంవత్సరం తరువాత నీ గతచరిత్ర ఒకసారి గుర్తుచేసుకో ఈ అవకాశం ఇచ్చింది ఎవరో ఏమిటో నీస్థాయి ప్రజలందరూ గుర్తించారు. కాంగ్రెస్ పార్టీ నిన్ను ఎంపీగా, ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చింది. తరువాత నీ భార్యకు ఎమ్మెల్సీగా టిక్కెట్ ఇప్పించుకుని ఓడిపోయావు. ఆర్థిక ప్రయోజనాల కోసం తప్ప అభివృద్ధి కోసం కాదు అని, దేశంలో ఆర్థిక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. మునుగోడు ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసిన రాజగోపాల్‌రెడ్డికి తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు. కాంగ్రెస్ కంచుకోట ఉమ్మడి నల్లగొండ జిల్లా రాజగోపాల్‌రెడ్డి పార్టీ వీడిన పైతాలు మాత్రమే పోయింది. అసలైన విత్తనం ఎక్కడపోదు. బిజెపి మతోన్మాదపార్టీ హిందూ, ముస్లింల మధ్య చిచ్చుపెట్టి రాజకీయాల లబ్ధి పొందాలని చూస్తుంది. ఉప ఎన్నికలు ఎప్పుడు వచ్చిన కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుంది. రాబోయే ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్, బిజెపిలకు తగిన బుద్ధిచెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఎల్‌పినేత భట్టి విక్రమార్క, పిసిసి ఉపాధ్యాక్షుడు మల్లురవి, వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్, ఏఐసిసి సెక్రటరీ బాసరాజు, నహీం జావీద్, ములుగు ఎమ్మెల్యే సీతక్క, మాజీ పిసిసి, నల్లగొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, మాజీ మంత్రి జి.చిన్నారెడ్డి, మాజీ సిఎల్‌పి నేత జానారెడ్డి, బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.




శుక్రవారం హైదరాబాద్‌లో 'ప్రవాస్ ఎక్స్‌లెన్స్ అవార్డ్స్' కార్యక్రమంలో ప్రసంగిస్తున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

## భద్రాద్రి డివిజన్‌లో మంకీపాక్స్ కలకలం


### హైదరాబాద్ ల్యాబ్‌కు రక్త నమూనాలు

### భయాందోళనలో మణుగూరు ప్రజలు

**భద్రాద్రికొత్తగూడెం, ఆగస్టు 5, ప్రతినిధి ప్రభాతవార్త :** గత మూడు సంవత్సరాల నుండి ప్రపంచాన్ని అతలాకుతలం చేస్తున్న కోవిడ్ మహమ్మారి నేడు వివిధ రూపాంతరాలుచెంది తన ప్రభావాన్ని ప్రజలపై చూపిస్తూనే ఉంది. గత నెల 26వ తారీఖున ఖమ్మం నగరంలో మంకీపాక్స్ కలకలం రేపగా శుక్రవారం భద్రాద్రిడివిజన్ మణుగూరు మండలం విజయనగరం గ్రామంలో ఓ విద్యార్థికి తొలి మంకీపాక్స్ సోకినట్లు సమాచారం. వివరాలలోకి వెళితే .. పినపాక నియోజకవర్గంలోని మణుగూరు మండలం విజయనగరం గ్రామానికి చెందిన బండ్ల ఉదయ్ అనే విద్యార్థి మధ్యప్రదేశ్‌లో బీఎస్సీ అగ్రికల్చర్ చదువుతున్నాడు. గత రెండు రోజుల క్రితమే మధ్యప్రదేశ్ నుండి తీవ్రజ్వరంతో అనారోగ్యానికి గురై తన స్వంత ఊరైన విజయనగరం గ్రామంలోని ఇంటికి వచ్చాడు. రెండు రోజుల నుండి ఉదయ్ జ్వరం, దగ్గు, దద్దుర్లు సమస్యతో బాధపడుతూ తీవ్ర అస్వస్థతకు గురయ్యాడని దీంతో కుటుంబసభ్యులు మణుగూరులోని వైద్యులను సంప్రదించగా వంటి నిండా మచ్చలు ఉండడంతో మంకీపాక్స్ లక్షణాలు ఉన్నట్లు గుర్తించి కొత్తగూడెం ఆసుపత్రికి తరలించారని సమాచారం. అయితే కొత్తగూడెం వైద్యులు ఆ విద్యార్థి యొక్క రక్తనమూనాలు హైద్రాబాద్‌లోకి ల్యాబ్‌కు పంపించినట్లు సమాచారం. దీంతో భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని ప్రజలు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. ఈ విషయమై జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి డా.దయానందస్వామిని ప్రభాతవార్త ప్రతినిధి వివరణ కోరగా .. ఇది పూర్తిగా అవాస్తవమని భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో మంకీపాక్స్ లక్షణాలు ఎవరికి లేవని .. సోషల్‌మీడియాలో వచ్చే అసత్యప్రచారాలు నమ్మవద్దని అన్నారు. బండ్ల ఉదయ్ అనే విద్యార్థికి సోకినది ఎలర్జీ అని, మంకీపాక్స్ లక్షణాలు కాదని తెలియజేశారు.

## 'ఉమా మహేశ్వరి ఆత్మహత్య వాస్తవమే'

6లో



### కరోనా సమాచారం

| ప్రపంచంలో |
|---|
| మొత్తం బాధితులు 58.70కోట్లు |
| మరణాలు-64.31లక్షలు |
| **దేశంలో** |
| తాజా కేసులు - 20,551 |
| మరణాలు - 70 |
| **తెలంగాణలో** |
| తాజా కేసులు- 984 |
| మృతులు -0 |



## 'ఉచితా'లపై సరైన దృక్పథం ఉండాలి

### అబద్ధాల ప్రచారంలో బిజెపి నేతలు గోబెల్స్ శిష్యులు

### బండి సంజయ్‌ది ముంగేరి లాల్‌కి హసీన్ స్వప్నే

### ట్విట్టర్ వేదికగా నెటిజన్లతో ఆస్క్ కెటిఆర్ కార్యక్రమం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు5:** టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ట్విట్టర్ వేదికగా నెటిజన్లతో ఆస్క్ కెటిఆర్ కార్యక్రమం నిర్వహించారు. రాజకీయ, అభివృద్ధి, తదితర అంశాలపై పలువురు నెటిజన్లు అడిగిన ప్రశ్నలకు ఆయన శుక్రవారం నాడు సమాధానం ఇచ్చారు. పేదలకు అందించే ఉచిత పథకాల విషయంలో సరైన దృక్పథం, ప్రాధాన్యతలు ఉంటే మంచిదని, ఈ విషయంలో ప్రధానమంత్రి పేదలకు సహాయం చేయడం మాని కార్పొరేట్ సంస్థలకు సుమారు 12 లక్షల రుణాలను మాఫీ చేశారని, ఆది ప్రధానమంత్రి స్టయిల్ అని ఎద్దేవా చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర విపక్షాలు ఉన్న ప్రభుత్వాలను కూల్చడం మానేసి, పడిపోతున్న రూపాయిపైన దృష్టి సారించాలన్నారు. సామాజిక మాధ్యమాల్లో డిస్ప్లే పిక్చర్(డిపి) మార్చడం వల్ల ఏమవుతుందని, జిడిపి మారితే దేశానికి మంచి జరుగుతుందన్నారు. ప్రధానమంత్రి హైదరాబాద్ వచ్చినసందర్భంగా ప్రోటోకాల్ పాటించలేదని ఒకరు అడిగిన ప్రశ్నకు మంత్రి కెటిఆర్ స్పందించారు. తాము ప్రధానమంత్రిని అగౌరవ పరిచామన్న మాట తలెత్తదని,ప్రోటోకాల్ ప్రకారం ప్రధాన మంత్రి అనధికారిక కార్యక్రమాల కోసం రాష్ట్రాల్లో పర్యటిస్తే,ముఖ్యమంత్రి స్వాగతం చెప్పాల్సిన అవసరం లేదన్నారు. జిఎస్టీ కౌన్సిల్‌లో బిజెపికి ఉన్న మందబలంతో

≫7

## తెలుగు రాష్ట్రాల్లో తిరిగే 22రైలు సర్వీసులు ఆగస్టు వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 5 ప్రభాతవార్త:** ఉభయ తెలుగు రాష్ట్రప్రజల, డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే వివిధ ప్రాంతాలకు నడుపుతున్న 22 వారాంతపు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఆగస్టు వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. సికింద్రాబాద్ నుంచి నర్సాపూర్ వెళ్లే నెంబర్ 07631 వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఆగస్టు 06, 13, 20 తేదీలలో ప్రతి శనివారం వారాల్లో రాత్రి 11:30 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయలుదేరి ఆదివారం ఉదయం 8:35 గంటలకు నర్సాపూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో నర్సాపూర్ నుంచి వికారాబాద్ వెళ్లే నెంబర్ 07632 వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఆగస్టు 7, 14, 21 తేదీల్లో ప్రతి ఆదివారాల్లో రాత్రి 8:00గంటలకు నర్సాపూర్‌నుంచి బయల్దేరి వికారాబాద్‌కు సోమవారం ఉదయం 10:00 చేరుకుంటుంది. హైదరాబాద్‌నుంచి తిరుపతివెళ్లే నెంబర్ 07509 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఆగస్టు 06, 13, 20 తేదీల్లో సాయంత్రం 4:35గంటలకు హైదరాబాద్‌నుంచి బయల్దేరి తిరుపతికు ఆదివారం తెల్లవారు జామున 5:30 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి హైదరాబాద్ వెళ్లే నెంబర్ 07510 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఆగస్టు 07,14,21 తేదీల్లో తిరుపతి నుంచి ఆదివారం రాత్రి 11:50 గంటలకు బయల్దేరి సోమవారం 12:30 గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది.



శుక్రవారం న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయిన తమిళనాడు మానవవనరుల మంత్రి డాక్టర్ త్యాగరాజన్

# మళ్లీ విజృంభిస్తున్న కరోనా

## 24 గంటల్లో 20 వేలు దాటిన కేసులు

## మరో 70 మంది మృతి

**న్యూఢిల్లీ,ఆగస్టు 5:** ప్రపంచదేశాలకు ధీటుగా కరోనా కేసులు భారత్‌లోను పెరుగుతున్నాయి. గత 24 గంటల్లో 20,551 మందికి కరోనాసోకి వారిలో 70 మంది చనిపోయారు. క్రియాశీల కేసుల్లోకూడా 1114 కేసులు రికవరీ కావడంతో ఇవుడు ఆసుపత్రుల్లో ఉన్న అసు మానిత కేసులు 1,35,364కి చేరాయి. అలాగే కొత్తకేసులకు సమాంతరంగా రికవరీలు నమోదవుతున్నాయి. గత 24 గంటల్లో 21, 595 మందికి కరోనా నుంచి కోలుకున్నట్లు తేలింది. మొత్తం రికవరీలు 4,34, 45,624కి పెరిగాయి. అలాగే 70 మరణాలతో కలుపు కుని 5,26,600మంది చనిపోయినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ ప్రకటించింది. ఇక రాష్ట్రాల వారీగాచూస్తే మహారాష్ట్రలో 1862 కేసులు నమోదయి ఏడుగురుచనిపోయారు. కేరళలో 1364 కేసులతో 27మందిమృతులున్నట్లు నమోదయింది. కర్నాటకలో 1992 మందికిసోకి ముగ్గురుచనిపోగా తమిళనాడులో 1211 మందికిసోకింది. ఆంధ్రప్రదేశ్‌లో 272మందికి సోకితే ఉత్తరప్రదేశ్‌లో 881 మందికిసోకి ఇద్దరుచనిపోయారు. పశ్చిమబెంగాల్‌లో 775 మందికిసోకి నలుగురు చనిపోగా దేశరాజధాని ఢిల్లీలో 2202 మందికిసోకి నలుగురుచని పోయినట్లు తేలింది. రాజధాని నగరంలో పాజిటివిటీరేటుకూడా 10శాతానిక పైబడింది. ఒడిశాలో 1790 మందికి సోకి ఇద్దరుచనిపోగా రాజ స్థాన్‌లో 413 మందికిసోకి ఇద్దరుచని పోయారు. గుజరాత్‌లో 871 మందికిసోకి ఒకరుచనిపోతే ఛత్తీస్‌ఘర్‌లో 485 మందికిసోకి ఒకరు, మధ్యప్రదేశ్‌లో 223మందికి సోకి ఒకరు, హర్యానాలో 900 మందికిసోకి ఒకరు చొప్పున చనిపోయారు. బీహార్‌లో 172 మందికిసోకితే తెలంగాణలో 1061 మందికిసోకింది. పంజాబ్‌లో 548 మందికిసోకి ముగ్గురుచనిపోయినట్లు ఆ రాష్ట్రం వెల్లడించింది. అస్సాంలో 437 మందికిసోకి ఒకరు, జమ్ము కాశ్మీర్‌లో 779 మందికిసోకి ఒకరు, ఉత్తరాఖండ్‌లో 310 మందికిసోకి ఒకరు,జార్ఖండ్‌లో 132, హిమాచల్‌ప్రదేశ్‌లో 791, గోవాలో 138, మిజోరమ్‌లో 209, పుదుచ్చేరిలో 178,త్రిపురలో 109, చండీఘర్‌లో 139,సిక్కింలో 111చొప్పున కొత్తకేసులునమోదయ్యాయి. ఇక జాతీయ స్థాయిలో కరోనా రికవరీరేటు 98.50 శాతంగా ఉంటే మరణాలరేటు 1.20శాతంగా ఉంది. రోజువారి పాజిటివిటీరేటు 5.14 శాతం కాగా వారం ప్రాతిపదికన చూస్తే 4.64శాతంగా ఉంది. ఇదిలా ఉంటే దేశవ్యాప్తంగా ఇప్పటివరకూ 205.59 కోట్లమందికి కరోనా టీకాలువేసినట్లు కేంద్రం వెల్లడించింది.

# మాతృదేశం, భాషను మరవొద్దు..

సౌందరరాజన్ ప్రారంభించారు. గత ఏడాది నుంచి ఈ ఏడాది వరకు యూనివర్సిటీలో జరిగిన అభివృద్ధి గురించి వీసీ ప్రొఫెసర్ డి రవీందర్ నివేదికను సమర్పించారు. స్నాతకోత్సవం సందర్భంగా సీజెఐ జస్టిస్ ఎన్‌వి రమణ మాట్లాడుతూ 105 సంవత్సరాల చరిత్ర కలిగిన ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పట్టాలు పొందిన విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఓయూ పురాతన విశ్వవిద్యాలయమన్నారు. చారిత్రక ఉస్మానియా విశ్వవిద్యాలయం దక్షిణ భారతదేశంలో 3వ పురాతన వర్సిటీ అని.. అలాగే హైదరాబాద్ రాష్ట్రంలో మొదటిదని అన్నారు. బ్రిటిష్ వలస పాలన, ఆంగ్లభాష ఆధిపత్యం కొనసాగుతున్న కాలంలో ప్రాంతీయ భాషల్లో బోధనను ఓయూ ప్రారంభించి ఉన్నత విద్యలో కొత్త యుగానికి నాంది పలికిందని ఎన్‌వి రమణ గుర్తు చేశారు. సాధారణ వ్యక్తిని అసాధారణ వ్యక్తిగా తీర్చిదిద్దడం ఓయూ ప్రత్యేకత అన్నారు. రవీంద్రనాథ్ ఠాగూర్, రాజగోపాలాచారి, జవహర్‌లాల్ నెహ్రూ, సర్వేపల్లి రాధాకృష్ణన్, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వంటి 42 మంది గొప్పవాళ్లు ఓయూ నుంచి గౌరవ డాక్టరేట్లు పొందారని వారి సరసన తాను నిలిచిపోతానా? అనే భయం తనను వెంటాడుతుందన్నారు. భారత ప్రధాన మంత్రిగా పనిచేసిన స్వర్గీయ పివి నరసింహారావు ఉస్మానియా యూనివర్సిటీలో చదివినవారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు కూడా ఉస్మానియా విద్యార్థే అని.. ఎంతో మంది మంత్రులు కూడా ఉన్నారని అన్నారు. తాను ఓయూ లా కాలేజీలో చేరాలని అనుకున్నాని కానీ అవకాశం దక్కలేదన్నారు. కానీ తనకు ఉస్మానియా యూనివర్సిటీతో అనుబంధం ఉందన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ రావడం ఆనందంగా ఉందన్నారు. రాజకీయ ఉద్యమాలకు కూడా నిలయంగా ఉన్నాన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ రాజకీయ ఉద్యమాలకు వేదికగా ఉందన్నారు. సమాజ అభివృద్ధికి ప్రధాన కారణం విద్యేనని అన్నారు. చరిత్రను ఎవరు మరచిపోవద్దన్నారు. మాతృభాషను, మాతృభూమిని, మాతృమూర్తిని మరచిపోవద్దన్నారు. ఈ శతాబ్దం ముగిసేవు నాటికి సుమారు 7వేల భాషలు అంతరించి పోతాయని యునెస్కో ప్రకటించిందని గుర్తు చేశారు. కాబట్టి మాతృభాషను మరచిపోవద్దని పట్టాలు పొందిన వారికి చెప్పారు. పట్టాలు పొందినంత మాత్రానా విద్యాభ్యాసం ముగిసినట్లు కాదన్నారు. చదువుకున్న చదువు సమాజానికి ఉపయోగపడాలన్నారు. తాను వచ్చిన రూట్స్‌ను మరచిపోతే జాతి క్షమించదన్నారు. తెలుగు సాహిత్యాన్ని ఎంతో గొప్పదన్నారు. తెలుగు సాహిత్యాన్ని రచించిన కవులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణపై దాశరథి, కాళోజీ రాసిన కవితలను చదివి విద్యార్థులను సభికులను ఉత్సాహపరిచారు. పొందిన పట్టాలతో జీవితంలో పైకి రావాలని.. తద్వారా సమాజానికి ఉపయోగపడాలని జస్టిస్ ఎన్‌వి రమణ ఆకాంక్షించారు. సీజేఐ ఎన్‌వి రమణ ఇంగ్లీషులో మాట్లాడినప్పటికీ తరువాత కొద్దిసేపు తెలుగులో మాట్లాడారు. చివరికి రొంబా థ్యాంక్స్ అంటూ గవర్నర్ తమిళ సైకి తమిళంలో ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర గవర్నర్, యూనివర్సిటీ ఛాన్స్‌లర్ అయిన తమిళ సై సౌందర రాజన్ మాట్లాడుతూ లక్ష్యం సాధించడానికి షార్ట్‌కట్స్(అడ్డదారులు) ఉండవన్నారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలామ్ అన్నట్టు పెద్ద లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలని.. అందుకు తగ్గట్టుగా కష్టపడాలి. జీవితంలో సమయాపాలన పాటిస్తే తప్పకుండా విజయం సాధిస్తారని తెలిపారు. సాధారణంగానే ఉంటూ.. అసాధారణ పనులు చేయాలన్నారు. సెల్ ఫోన్లకు దూరంగా ఉంటే ఎన్నో పనులు చేసుకోవచ్చన్నారు.

# ఎపిలో నేటినుంచి 'టెట్'

**విజయవాడ.ఆగస్టు5,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయుల అర్హత పరీక్ష( టీచర్ ఎలిజిబులిటిఇ టెస్ట్) ఈ నెల 6వ తేది నుంచి 21 వరకు ఆన్‌లైన్ విధానంలో జరుగుతుంది.టెట్ పేరిట నిర్వహించే ఈ పరీక్షలు రెండు సేషన్లుగా ఆన్‌లైన్ విధానంలో జరుగుతాయి.ప్రతి రోజు ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నాం 12గంటల వరకు మోటి సేషన్‌గా జరుగుతుంది. మధ్యాహ్నాం 2:30 నుంచి 5గంటల వరకు రెండో సెషన్ ఉంటుంది.ఆ మేరకు టెట్ నిర్వాహణాధికారులు ఉత్తర్వులు జారీ చేసారు.టెట్‌కు సంబంధించిన హాల్ టిక్కెట్లు అభ్యర్దులు వెబ్‌సైట్‌నుంచి డౌన్ లోడ్ చేసుకోవాలి.పరీక్షకు హాజరయ్యే అభ్యర్దులు కచ్చితంగా హాల్ టిక్కెట్టు తీసుకుని రావాల్సి ఉంటుంది.టెట్‌లో అభ్యర్దులు సాధించిన మార్కులకు 20శాతం వెయిటేజ్ విధానం గతంలో ఉండేద. ఈ పర్యాయం టెట్‌లో అర్హత సాధించే అభ్యర్దులకు జీవితాంతం చెల్లు బాటు అయ్యే విధంగా ప్రభుత్వం మార్పులు తీసుకుని వచ్చింది.టెట్ పరీక్షలు ఈ నెల 6న ఆరంభమై ఈ నెల21 ముగుస్తాయి.ఆగస్టు31 ప్రాథమిక కీ విడుదల చేస్తారు.దీనిపై సెప్టెంబరు 1 నుంచి 7వ తేది వరకు అభ్యంతరాలకు అవకాశం కల్పిస్తారు.సెప్టెంబరు 12న ఫైనల్ కీ విడుదల చేస్తారు.14న ఫలితాలు వెల్లడి అవుతాయి.టెట్ కోసం ఆంధ్రప్రదేశ్‌తో పాటు హైదరాబాద్, బెంగుళూరు. చెన్నయి,ఒడిశాలల్లోను పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసారు.ఈ పరీక్షల్లో ఓసీలకు 60శాతం,బీసీలకు 50శాతం, ఎస్సీ.ఎస్టీ.వికలాంగులకు 40శాతం మార్కులు వస్తే అర్హత సాధించినట్లు పరిగణిస్తారు.



శుక్రవారం పశ్చిమ బెంగాల్ సిఎం మమతా బెనర్జీ న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీఅయిన దృశ్యం

# బెంగాల్ బకాయిలు లక్షకోట్లు విడుదలచేయండి

## ప్రధానిమోడీని కలిసిన బెంగాల్ సిఎం మమతా బెనర్జీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** వివిధ కేంద్ర ప్రాజెక్టులకింద పశ్చిమబెంగాల్‌కు రావాల్సిన పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయాలని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రధాని నరేంద్రమోడీని కోరారు. శుక్రవారం ఆమె న్యూఢిల్లీలో ప్రధానిని కలుసుకుని పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టునిధులను వెంటనే విడుదలచేయాలని, ఎంఎన్‌రేగాతోసహా పిఎం ఆవాస్‌యోజన, పిఎం గ్రామీన్ సడక్‌యోజన వంటిప్రాజెక్టులకు సంబంధించిన నిధులు ఇప్పటికీ భారీ మొత్తం రావాల్సి ఉందని, మొత్తం 17,996 కోట్ల నిధులు బెంగాల్‌కు రావాల్సి ఉందని ఆమె ప్రధానికి ఒక లేఖను అందచేసారు. వివిధ సంక్షేమ అభివృద్ధి పథకాలకింద 1,00,968.44 కోట్ల రూపాయలు కూడా బకాయిలున్నాయని, ఇంతటి భారీ మొత్తం బకాయిలు పడటం వల్ల రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధికార్యక్రమాలకు ఆటంకం కలుగుతున్నదని చెప్పారు. ప్రజల సంక్షేమానికి మరింత కృషి చేసేందుకువీలుగా రాస్ట్రానికి రావాల్సిన బకాయిలను వెంటనే విడుదలచేయాలని కోరారు. అలాగే రాష్ట్రానికి జిఎస్‌టి బకాయిలను కూడా విడుదలచేయకపోవడంపై బెంగాల్‌లోని టిఎంసి ప్రభుత్వం తరచూ విమర్శించిన సంగతి తెలిసిందే. బెంగాల్‌కు కేంద్రం ఇప్పటికీ 27 వేల కోట్లు నిధులు విడుదలచేయలేదని మమతా బెనర్జీ కూడా ఆరోపించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మంత్రి పార్థా చటర్జీని అరెస్టుచేసిన తర్వాత మమతా బెనర్జీ ప్రధానిని కలుసుకోవడం చర్చనీయాంశంగా మారింది. బెంగాల్‌లో బిజెపి, టిఎంసిలకు పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. బెంగాల్ బిజెపి అధ్యక్షుడు దిలీప్‌గోష్‌ను వెంటనే అరెస్టుచేయాలని మమతాపైనా ఆమె కుటుంబంపైనా చేసిన వ్యాఖ్యలకు ఆయన్ను అరెస్టుచేయాలని డిమాండ్‌చేస్తోంది. పెండింగ్ నిధులతో పాటు రాజకీయ వ్యూహారచనకోసం మమతా బెనర్జీ నాలుగు రోజుల పర్యటనకు ఢిల్లీకి వచ్చారు. అలాగే కాంగ్రెస్సేతర విపక్షనేతలను కూడా కలుసుకుంటారు. ఆ తర్వాత రాత్రి ఆమె రాష్ట్రపతి ద్రౌపదిముర్మును మర్యాదపూర్వకంగా కలుసుకుంటారు. ఏడో తేదీ ముఖ్య మంత్రి నీతి ఆయోగ్ సమావేశంలో పాల్గొంటారు. ప్రధానిమోడీ ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

# ఎన్నిక నేడే

న్నారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఎవరికి ఓటు వేస్తారో ఇంకా తేలలేదు. పార్లమెంట్ భవనంలో శనివారం ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనుంది. రహస్య బ్యాలెట్ విధానంలో జరగనున్న ఈ ఎన్నికలో మొత్తం 788 మంది ఎంపీలు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. సాయంత్రం కౌంటింగ్ నిర్వహించి... ఫలితాలు వెల్లడించనున్నారు. ఈ ఎన్నికకు లోక్‌సభ సెక్రటరీ జనరల్ ఆర్వోగా బాధ్యతలు నిర్వహించనున్నారు. ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జగదీష్ దన్‌ఖడ్ పోటీ చేస్తున్న విషయం తెలిసిందే.

# రాష్ట్రంలో తాజా కేసులు - 984

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు5:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మళ్లీ భారీగా పెరుగుతున్నాయి. శుక్రవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 984 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,24,708పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనావల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 40,663మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,67,12, 984 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,14,179మంది కోలుకోగా (98.72శాతం)శుక్రవారం923మంది కోలుకున్నారు,మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 6418కు చేరింది.శుక్రవారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో 365 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

# రేవంత్! పిచ్చి నిర్ణయాలు మానుకో..

ప్రయత్నిస్తున్నారని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆరోపించారు. శుక్రవారంనాడు ఢిల్లీలో కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను కలిసిన తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. సుమారు 10 నిమిషాల పాటు అమిత్‌షాతో భేటీ అయిన వెంకట్‌రెడ్డి, ఇటీవల వర్షాలకు నియోజకవర్గంలో జరిగిన నష్టానికి పరిహారం ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. వరద నష్టాలపై అమిత్‌షాతో చర్చించానని,తెలంగాణలో భారీ వర్షాల వల్ల రూ.1400 కోట్ల మేర నష్టం జరిగిందని, ఈ భేటీకి తాను వెళ్లకపోతే రాష్ట్రానికి నష్టం జరిగేదని పేర్కొన్నారు. మునుగోడులో పార్టీ సమావేశం నిర్వహించే ముందు కనీసం స్థానిక ఎంపీ కూడా సమాచారం ఇవ్వారా? అని ఆయన ప్రశ్నించారు. 34 ఏళ్లుగా కాంగ్రెస్ కోసం కృషి చేశానని.... పార్టీ మారే ప్రసక్తే లేదన్నారు. ఒకవేళ మారితే బరాబర్ చెప్పే వెళ్తానని, తాను ఎవరికీ భయపడనని స్పష్టం చేశారు. ఎంపీగా పోటీ చేస్తే తనను ఓడించేందుకు పనిచేసిన చెరుకు సుధాకర్ పార్టీలో చేరే విషయాన్ని కూడా చెప్పకపోవటం ఎంటని ఆయన రేవంత్‌రెడ్డిని సూటి ప్రశ్నించారు. పిసిసి అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డి.... తమ లాంటి సీనియర్ నేతలను పార్టీ నుంచి పంపించి కొత్త వ్యక్తులను టిక్కెట్లు ఇచ్చేలా ఉన్నారని వ్యాఖ్యానించారు. సోషల్ మీడియాలో లీకులు ఇచ్చి తాను పార్టీ మారుతున్నానని మానసికంగా వేధిస్తున్నారని వెల్లడించారు. ఇచ్చే మునుగోడు ఉప ఎన్నికల్లో ఓటర్లు చాలా తెలివైన వారని సరైన అభ్యర్థినే ఎన్నుకుంటారని జోస్యం చెప్పారు. సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ వద్దనే వీళ్ల సంగతి తేల్చుకుంటా అని స్పష్టం చేశారు. తన నియోజకవర్గంలో తనకు తెలియకుండా కార్యక్రమాలు ఎలా ప్రకటిస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. పిసిసి అధ్యక్షుడు పిచ్చి పిచ్చి ఆలోచనలు, నిర్ణయాలు తీసుకుంటే తాను చూస్తూ ఊరుకోనని హెచ్చరించారు. కాంగ్రెస్‌లో 35 ఏళ్లుగా పని చేస్తున్నానని, తెలంగాణ కోసం మంత్రి పదవికి రాజీనామా చేశానని వెంకట్‌రెడ్డి గుర్తు చేశారు. తాను నాలుగు పార్టీలు మారి రాలేదని ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని ఇంతకు ముందే కోరానని చెప్పారు. సోనియాగాంధీ తనను పీసీసీ ప్రచార కమిటీ ఛైర్మన్‌గా నియమించారని తెలిపారు. నేను పార్టీ మారుతున్నానంటూ ప్రచారం చేసే వారికి లీగల్ నోటీసులు ఇస్తానని హెచ్చరించారు. ఇక నుంచి రేవంత్‌రెడ్డి ముఖం చూడనని,పార్లమెంట్ సమావేశాల తర్వాతే మునుగోడుకు వెళ్తానని వెంకట్‌రెడ్డి స్పష్టం చేశారు.

# 21న బిజెపిలో చేరుతున్నా

న్నారు. ఢిల్లీలో బిజెపి నేత వివేక్‌తో పాటు ఆయన శుక్రవారం అమిత్‌షాను కలిశారు. అనంతరం రాజగోపాల్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ తాను రాజీనామా చేస్తే మునుగోడు ప్రజలకు మంచి జరుగుతుందన్నారు. అమిత్‌షా తనను పార్టీలోకి ఆహ్వానించారని, రాజీనామా లేఖ ఇవ్వడానికి స్పీకర్ అపాయింట్‌మెంట్ కోసం ఎదురుచూస్తున్నానని ఆయన చెప్పారు. మునుగోడు అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వడం లేదని దుయ్యబట్టారు. బహిరంగ సభ పెట్టి బిజెపిలో చేరుతానని ఆయన స్పష్టం చేశారు. స్పీకర్ ఫార్మాట్‌లో ఇచ్చిన రాజీనామాను సభపతిని కలిసి ఆమోదింపజేసుకుంటానని పేర్కొన్నారు. స్పీకర్ లేకున్నా, అసెంబ్లీ సెక్రటరీకి రాజీనామా లేఖ ఇస్తానని తెలిపారు. అమిత్‌షా సమక్షంలో తనతో పాటు మరికొందరు బిజెపిలో చేరతారని ఆయన వెల్లడించారు. మునుగోడు ప్రజలు చరిత్రలో నిలిచిపోయే తీర్పునిస్తారని పేర్కొన్నారు. ఈ నెల 8న స్పీకర్ లేకుండా అసెంబ్లీ సెక్రటరీకి రాజీనామా లేఖ ఇస్తానని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో వెంకటరెడ్డి కూడా సరైన నిర్ణయం తీసుకుంటారని రాజగోపాల్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. వెంకటరెడ్డి మంచి నిర్ణయం తీసుకోవాలని కోరుకుంటున్నానని ఆయన వ్యాఖ్యానించారు. ఆత్మగౌరవం ఉన్నవారు కాంగ్రెస్ పార్టీలో ఉండరన్న ఆయన తప్పుడు వ్యక్తి చేతుల్లోకి పిసిసి పదవి వెళ్లిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. తనపై చేసిన ఆరోపణలను రేవంత్‌రెడ్డి రుజువు చేయలేకపోయారని,ఇప్పటికైనా రుజువు చేయాలని సవాల్ విసిరారు. మునుగోడు ఉపఎన్నిక రాజగోపాల్‌రెడ్డి కోసం కాదని, తెలంగాణ రాజకీయాల్లో పెనుమార్పు తీసుకొస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకు పనికొచ్చే విధంగా మునుగోడు ప్రజల తీర్పు ఇవ్వనున్నారని చెప్పారు.

# కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పిన దాసోజు

సిద్ధాంతాలకు విరుద్ధంగా తెలంగాణలో జరుగుతుందనీ, 3,5 కోట్ల మంది తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గౌరవించి సోనియా తెలంగాణ ఇస్తే ఆ సిద్ధాంతాలను తుంగలో తొక్కి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని విమర్శించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారనే కృతజ్ఞతతో 2013లో జరిగిన జైపూర్ చింతన్ శిబిర్‌లో రాహుల్ ప్రసంగం విని ఉత్తేజితుడై 2014లో కాంగ్రెస్ పార్టీలో చేరానని చెప్పారు. పార్టీలో అంచెలంచెలుగా ఎదిగి ఏఐసీసీ అధికార ప్రతినిధి స్థాయికి చేరాననీ, పార్టీకి క్రియాశీలకంగా అహోరాత్రులు ఎంతో కష్టపడ్డానని తెలిపారు. కానీ, రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షుడు అయిన తరువాత కాంగ్రెస్ పార్టీలో కులం, ధనం చూసి ప్రాధాన్యత ఇస్తున్నారని విమర్శించారు. రేవంత్ నాయకత్వంలో అరాచక పరిస్థితులు తనను కలచివేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ తప్పులను సరిచేయాల్సిన ఏఐసీసీ ఇన్‌చార్జి మాణికం ఠాగూర్, వ్యూహకర్త సునీల్ కూడా పార్టీని పూర్తిగా భ్రష్టు పట్టించారని ఆరోపించారు. ప్రశ్నించిన వారిపై తప్పుడు నివేదికలు ఇస్తూ ఉన్నది లేనట్లు, లేదని ఉన్నట్లు చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారనీ, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని నామరూపాలు లేకుండా చేసే కుట్ర జరుగుతోందని ధ్వజమెత్తారు. ఇది చాలా దుర్మార్గమనీ, రాజకీయాలు, కులాలు, మతాలు, ప్రాంతాలకతీతంగా ఉండాలనేది కాంగ్రెస్ సిద్ధాంతమనీ, కానీ, తెలంగాణ కాంగ్రెస్‌లో అందుకు విరుద్ధంగా జరుగుతోందని మండిపడ్డారు. రాహుల్, వేణుగోపాల్ వంటి నేతలకు రాష్ట్రంలో జరుగుతున్న తప్పిదాలను చెప్పాననీ, ఇది టికెట్ సమస్య కాదనీ, సామాజిక న్యాయానికి భిన్నంగా అగ్రవర్ణ కుల వ్యవస్థ కొనసాగుతోందన్నారు. బీజేపీతో ఇంత వరకూ చర్చలు జరపలేదనీ, ఈటల రాజేందర్ ఢిల్లీ తీసుకెళ్లిన జాబితాలో తన పేరు లేదని ఈ సందర్భంగా దాసోజు శ్రవణ్ స్పష్టం చేశారు.

## వారం - వర్జ్యం

**6-8-2022 శనివారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తి ఆశ్లేష
నవమి రా.9-23; విశాఖ మ.2-19
వర్జ్యం సా.6-06 ల 7-37
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** శ్రమకు తగిన ప్రతిఫలం లభించక పోవచ్చు. సమయస్ఫూర్తితో ప్రవర్తించండి.

**వృషభం:** కుటుంబ బాధ్యతలు పెరుగుతాయి.ఆరోగ్య సమస్యలుంటాయి.

**మిథునం:** ఉద్యోగులకు పనివత్తిడి పెరుగుతుంది. సంయమనం కోల్పోకండి.

**కర్కాటకం:** దేశాంతర ప్రయాణ సూచన. స్వగృహ ఆలోచనలు ఫలిస్తాయి.

**సింహం:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు. చర్చలు వాయిదా.

**కన్య:** వివాదాల జోలికి వెళ్లకండి. ప్రముఖులతో పరిచయం ఏర్పడుతుంది.

**తుల:** సన్నిహితుల సహకారంతో ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు. రుణాలు తీరుస్తారు.

**వృశ్చికం:** వృధా కాలక్షేపం మంచిది కాదు. అన్ని వ్యవహారాల్లో మీదే పైచేయి.

**ధనుస్సు:** ఆరోగ్య సమస్యలుంటాయి. ఉద్యోగులకు స్థాన చలనం. గృహ యోగం.

**మకరం:** వాక్చాతుర్యంతో ముఖ్యమైన పనులు చక్కబెట్టుకుంటారు.

**కుంభం:** కుటుంబంలో స్వల్ప మనస్పర్థలకు అవకాశం. ఉద్యోగం లభిస్తుంది.

**మీనం:** విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఫలిస్తాయి. కుటుంబంలో ఐక్యత ఏర్పడుతుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:05/08/22

DAY - SINGAM SERIES Dr No:146
1st Prize Rs.100000/- 869246
2nd Prize Rs.7000/- 75530
3rd Prize Rs.3500/-
04718 26353 36258 48206 61153
69293 86524 90043 91936 97768
4th Prize Rs.200/-
0712 1261 2092 4384 4752 4854 5622
5781 8364 9974
5th Prize Rs.100/-
0703 2378 2616 3160 5146 5586 5763
6760 7121 8170
6th Prize Rs.50/-
0097 1844 2856 4336 6623 7604 8927
0132 1897 2901 4392 6697 7623 8934
0238 1941 2975 4522 6772 7648 9031
0356 2077 3045 4684 6791 7733 9172
0365 2143 3153 4905 6816 7767 9205
0460 2242 3207 5126 6821 7976 9236
0954 2297 3350 5207 6922 7996 9334
0967 2317 3454 5367 7227 8005 9397
1128 2402 3482 5543 7286 8340 9433
1168 2597 3528 5740 7345 8344 9904
1299 2656 3736 6118 7355 8484
1350 2675 3764 6129 7479 8648
1451 2683 3984 6427 7482 8668
1550 2692 4051 6540 7538 8784
1720 2855 4077 6542 7573 8815

DAY - KUIL SERIES Dr No:146
1st Prize Rs.100000/- 531692
2nd Prize Rs.7000/- 60441
3rd Prize Rs.3500/-
05742 08099 09390 17173 40813
41938 54148 57009 81070 85409
4th Prize Rs.200/-
0439 3184 3594 4344 4923 5568 6147
7075 9741 9756
5th Prize Rs.100/-
0052 0491 0701 2240 3686 5099 5144
7991 9476 9881
6th Prize Rs.50/-
0031 1575 2845 3964 6028 7063 8767
0197 1764 2873 3971 6062 7266 8878
0202 2024 2922 4412 6130 7371 8925
0214 2135 2940 4551 6196 7484 9206
0377 2165 2953 4571 6234 7512 9407
0427 2309 2961 4588 6309 7580 9421
0600 2371 3281 4942 6367 7588 9452
0618 2381 3474 4976 6443 7631 9659
0669 2466 3509 5051 6493 7671 9847
0729 2475 3577 5167 6548 7827 9964
0826 2549 3579 5553 6649 8119
1098 2608 3628 5732 6717 8153
1111 2736 3793 5811 6733 8235
1281 2772 3865 5889 6754 8599
1541 2835 3907 5944 6898 8761

### ROSA DEER GOLD FRIDAY
DrawDate on:05/08/22

DAY - ROSA SERIES Dr No:146
1st Prize Rs.100000/- 784239
2nd Prize Rs.7000/- 44364
3rd Prize Rs.3500/-
07101 09919 10042 24952 29410
40820 57809 74038 74836 83366
4th Prize Rs.200/-
0302 2570 3329 4177 4208 5889 6634
7623 9080 9587
5th Prize Rs.100/-
0122 2442 3601 4192 4418 5113 6941
7240 7810 9289
6th Prize Rs.50/-
0079 1856 3019 5061 6662 8050 9233
0146 1949 3041 5111 6696 8053 9244
0188 2093 3136 5216 6724 8123 9261
0508 2119 3156 5335 6921 8133 9415
0512 2183 3168 5364 6985 8212 9569
0709 2304 3203 5434 6988 8398 9628
0754 2528 3623 5468 7070 8435 9681
0860 2590 3763 5652 7085 8468 9728
0863 2627 3954 5665 7156 8479 9794
0909 2642 3985 5762 7344 8502 9842
1184 2659 4112 5830 7365 8551
1188 2735 4200 5878 7653 8747
1342 2780 4308 6173 7693 9112
1430 2980 4605 6273 7746 9157
1525 2995 4959 6473 7768 9231

DAY - DEER SERIES Dr No:146
1st Prize Rs.100000/- 827475
2nd Prize Rs.7000/- 54745
3rd Prize Rs.3500/-
01665 22766 23031 38634 46627
56684 57132 68605 72960 96379
4th Prize Rs.200/-
1039 4034 4531 4698 4791 5320 6519
6821 7162 7744
5th Prize Rs.100/-
0186 2453 3249 3753 3944 6650 7503
8265 9811 9973
6th Prize Rs.50/-
0106 1121 3026 4761 6128 7724 8895
0250 1166 3077 4853 6211 7956 9109
0256 1226 3281 4887 6219 7978 9219
0259 1341 3330 4972 6544 7988 9236
0287 1510 3429 5217 6600 8019 9447
0325 1737 3679 5261 6679 8139 9527
0353 1835 3681 5392 6791 8155 9550
0480 1892 3709 5488 6930 8266 9607
0759 2186 3735 5584 6936 8357 9969
0784 2256 4335 5620 6983 8485 9970
0801 2397 4337 5844 7212 8567
0805 2421 4353 5882 7260 8628
0864 2478 4649 6033 7560 8666
0878 2812 4663 6053 7608 8741
1004 2934 4707 6062 7652 8783

### THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:05/08/22

DAY - THANGAM SERIES Dr No:146
1st Prize Rs.100000/- 669384
2nd Prize Rs.7000/- 43784
3rd Prize Rs.3500/-
13400 17407 18732 20994 21047
33938 38189 45161 45496 46014
4th Prize Rs.200/-
1006 1284 1595 2156 2988 3170 3705
4648 8063 8987
5th Prize Rs.100/-
0555 0578 4011 4481 4695 5005 6260
6978 7237 8730
6th Prize Rs.50/-
0007 1769 3190 4621 6121 7640 9120
0139 1808 3252 4677 6419 7653 9190
0269 1821 3378 4858 6471 7666 9201
0439 2040 3401 4879 6578 7872 9349
0567 2042 3576 5030 6725 8045 9351
0594 2057 3584 5216 6755 8391 9497
0625 2139 3622 5245 6762 8457 9546
0700 2450 3778 5368 6773 8464 9551
0789 2657 3926 5462 6868 8545 9584
1010 2771 3928 5594 7105 8635 9933
1223 2826 4119 5635 7154 8802
1264 2839 4165 5690 7357 8866
1435 2858 4228 5764 7460 8958
1456 3060 4235 5770 7588 9069
1743 3165 4502 5861 7603 9103

DAY - VAIRAM SERIES Dr No:5
1st Prize Rs.50000/- 196427
2nd Prize Rs.7000/- 77777
3rd Prize Rs.3500/-
02757 08990 32983 39985 49560
69966 72439 84131 96773 97501
4th Prize Rs.200/-
0771 1722 2671 3513 3517 4000 4049
7082 7101 7701
5th Prize Rs.100/-
0419 1550 2201 3143 5093 5467 6473
7585 8144 8173
6th Prize Rs.50/-
0205 2035 3575 4719 6286 7692 8872
0208 2057 3581 4804 6380 7729 8907
0415 2153 3699 4975 6429 7780 8963
0704 2218 3769 5032 6490 7840 9099
0781 2236 3939 5086 6574 8094 9126
0938 2344 3988 5185 6635 8152 9477
1048 2531 4098 5198 6815 8155 9523
1069 2552 4161 5259 6910 8212 9605
1090 2660 4250 5523 6913 8283 9861
1202 2673 4282 5561 6976 8301 9869
1310 2832 4299 5759 6986 8397
1622 3239 4337 5762 6995 8556
1681 3301 4401 5914 7237 8637
1730 3401 4460 5928 7261 8680
1856 3515 4654 6119 7442 8793

### NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:05/08/22

DAY - NALLANERAM SERIES Dr No:146
1st Prize Rs.50000/- 761444
2nd Prize Rs.7000/- 47286
3rd Prize Rs.3500/-
18347 24288 27614 28898 29725
58725 75797 76738 80583 98410
4th Prize Rs.200/-
0237 0765 4812 5633 5779 6084 6154
7290 8125 9430
5th Prize Rs.100/-
0187 1781 1893 6256 6312 7625 7704
8228 8598 8681
6th Prize Rs.50/-
0005 1178 2504 3682 6196 7584 9239
0056 1196 2696 3817 6245 7722 9242
0171 1498 2793 3825 6299 7747 9295
0182 1673 2900 3890 6332 7802 9386
0275 1809 2936 4057 6335 7834 9612
0357 1838 2995 4224 6352 7999 9628
0426 1873 3147 4519 6588 8054 9746
0433 1942 3245 4592 6644 8232 9774
0456 1956 3367 4624 6696 8428 9793
0465 2030 3375 4732 6812 8528 9885
0663 2255 3455 5039 6898 8679
0884 2347 3524 5073 7086 8722
0889 2416 3535 5625 7144 8796
0951 2445 3605 5736 7361 9048
1119 2467 3672 5856 7459 9201

DAY - MANI SERIES Dr No:5
1st Prize Rs.50000/- 259535
2nd Prize Rs.7000/- 87465
3rd Prize Rs.3500/-
02626 06864 14358 34295 39366
57151 71768 72842 86498 91018
4th Prize Rs.200/-
0993 2974 5197 5432 6601 6995 7991
8026 9268 9825
5th Prize Rs.100/-
0601 0738 2958 3272 4162 4289 4956
7554 8147 8768
6th Prize Rs.50/-
0193 1174 2190 4618 6146 7497 9159
0267 1201 2303 4662 6184 7564 9334
0300 1205 2425 4762 6261 7621 9390
0365 1246 2680 4797 6309 7665 9421
0375 1266 2851 4808 6320 7805 9427
0488 1267 3129 4863 6401 7833 9592
0531 1617 3151 4941 6546 7906 9772
0616 1631 3201 5125 7016 7919 9782
0619 1671 3376 5211 7028 7922 9794
0677 1759 3527 5296 7090 8314 9931
0759 1776 3538 5472 7158 8599
0848 1844 3652 5571 7245 8790
0952 1910 3681 5577 7328 8842
1020 2106 3686 5777 7429 8879
1090 2188 4472 6046 7483 9038

### KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:05/08/22

DAY - KUMARAN SERIES Dr No:146
1st Prize Rs.50000/- 529497
2nd Prize Rs.7000/- 35835
3rd Prize Rs.3500/-
02509 08371 14140 15673 30522
35398 46512 49312 53010 87864
4th Prize Rs.200/-
0380 1737 2218 2768 3165 4130 4493
6186 7917 8996
5th Prize Rs.100/-
0481 1510 2809 4305 6559 8162 8861
9084 9324 9482
6th Prize Rs.50/-
0035 1963 3693 4725 5931 6852 8570
0093 1993 3737 4774 5948 6931 8578
0147 2298 3797 4796 5951 7027 8589
0350 2320 3811 5120 5999 7166 8637
0734 2385 4003 5198 6042 7194 8920
0774 2538 4075 5517 6055 7203 8937
0782 2682 4162 5525 6165 7340 9274
1015 2802 4239 5555 6239 7466 9731
1274 2824 4268 5584 6299 7499 9931
1311 2902 4357 5696 6449 7512 9971
1351 2942 4370 5711 6461 7528
1507 3062 4589 5725 6542 7567
1759 3214 4594 5810 6653 7717
1851 3508 4625 5845 6670 7775
1953 3668 4655 5923 6780 8267

DAY - VISHNU SERIES Dr No:146
1st Prize Rs.50000/- 752743
2nd Prize Rs.7000/- 45122
3rd Prize Rs.3500/-
25510 31841 35407 36103 47304
51043 56903 68014 71402 72532
4th Prize Rs.200/-
0213 1718 2055 4516 5544 6548 7660
8029 8759 9837
5th Prize Rs.100/-
0065 1358 2293 4822 5526 6765 7986
8164 8827 9600
6th Prize Rs.50/-
0033 1542 4154 5536 6668 7923 9010
0059 1738 4158 5570 6795 8093 9061
0146 1889 4311 5661 6817 8120 9120
0214 1900 4326 5677 6834 8303 9133
0283 1938 4446 5711 6891 8322 9332
0450 2045 4495 5796 6893 8490 9335
0544 2356 4543 5965 7246 8535 9429
0765 2391 4695 6097 7385 8669 9460
0768 3062 4715 6113 7410 8670 9503
0883 3098 4816 6118 7581 8730 9591
0986 3200 5086 6134 7592 8772
1160 3259 5309 6349 7616 8778
1397 3722 5349 6494 7788 8877
1464 3882 5421 6570 7833 8890
1478 4030 5436 6658 7884 8936

### SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:05/08/22

SWARNALAXMI SERIES Dr No:146
1st Prize Rs.50000/- 347132
2nd Prize Rs.7000/- 69859
3rd Prize Rs.3500/-
14288 25106 25778 36931 47533
58600 69392 71287 82706 93521
4th Prize Rs.200/-
0274 0325 0388 1383 4199 4367 6029
7500 8510 9465
5th Prize Rs.100/-
0876 1770 2292 2422 4357 5216 8604
8631 8886 9201
6th Prize Rs.50/-
0216 1789 3851 5352 6874 7854 9609
0239 2152 3856 5450 6908 7856 9649
0410 2474 3950 5494 6911 7860 9650
0494 2724 4309 5527 6932 7989 9656
0611 2797 4310 5610 6936 8045 9701
0916 2949 4408 5630 7076 8337 9709
1030 2993 4700 5673 7118 8395 9758
1131 3195 4726 6053 7221 8402 9768
1213 3264 4841 6367 7282 8575 9857
1215 3329 4847 6435 7283 8753 9930
1508 3340 4944 6553 7468 8772
1567 3485 5121 6739 7515 9085
1687 3574 5166 6745 7576 9283
1712 3598 5228 6792 7594 9556
1715 3783 5339 6824 7618 9560

DAY - LION SERIES Dr No:5
1st Prize Rs.50000/- 946720
2nd Prize Rs.7000/- 57679
3rd Prize Rs.3500/-
13584 24686 35593 46249 57330
68308 79335 79762 81985 92965
4th Prize Rs.200/-
0229 0868 1057 1389 5413 5629 7465
8082 9725 9866
5th Prize Rs.100/-
1494 2749 3417 3477 3781 5009 6172
6328 6555 7021
6th Prize Rs.50/-
0078 1392 3171 5199 6450 8275 9250
0138 1561 3546 5267 6465 8277 9467
0169 1572 3762 5560 6628 8321 9495
0215 1665 3771 5586 6849 8403 9507
0265 1737 3832 5643 6896 8486 9567
0280 1825 3864 5647 7069 8573 9574
0380 1859 4152 5707 7097 8667 9757
0467 1885 4326 5759 7192 8815 9818
0519 2268 4412 5766 7257 8833 9891
0655 2355 4534 5773 7538 8865 9894
0744 2540 4614 5882 7888 8880
0818 2569 5047 5998 7915 8987
1050 2830 5096 6141 8051 9010
1180 2848 5103 6159 8117 9181
1207 2875 5176 6210 8167 9195

## మరోసారి బ్యాంకుల విలీనం!

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** ప్రభుత్వ రంగ బ్యాంకుల విలీన ప్రక్రియను మరో దఫా చేపట్టేందుకు కేంద్రం సన్నద్ధమవుతోంది. గత మూడేళ్లలో పలు ప్రభుత్వ రంగ బ్యాంకులు విలీనం చేయడం జరిగింది. తాజాగా మరిన్ని బ్యాంకుల విలీన ప్రక్రియను త్వరలో కేంద్రం చేపట్టనుంది. దీనికి సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖకు చెందిన సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ప్రస్తుతం దేశంలో ప్రభుత్వ రంగంలో ఏడు భారీ బ్యాంకులు, ఐదు చిన్న బ్యాంకులు ఉన్నాయి. తదుపరి విలీన ప్రక్రియ ద్వారా ప్రభుత్వ రంగంలో నాలుగైదు భారీ బ్యాంకులకు పరిమితం చేసే దిశగా భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. విలీనం కానున్న బ్యాంకులు ఈ నెలాఖరుకల్లా ఫీడ్ బ్యాక్ సమర్పించాలని కోరినట్లు తెలిపారు. ఈ విలీనం విషయంలో తుది నిర్ణయం తీసుకునే ముందు ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్‌తో విస్తృత సంప్రదింపులు జరపనున్నట్లు వెల్లడించారు. కాగా 2017 నాటికి దేశంలో 27 ప్రభుత్వ రంగ బ్యాంకులు ఉండేవి. దేశంలోని 10 జాతీయ బ్యాంకులను నాలుగు భారీ బ్యాంకుల్లో విలీనం చేయనున్నట్లు 2019లో కేంద్రం ప్రకటించింది. తద్వారా దేశంలోని ప్రభుత్వ రంగ బ్యాంకుల సంఖ్యను 12కు తీసుకురానున్నట్లు తెలిపింది. ఆ మేరకు 2020 ఏప్రిల్‌లో ఈ బ్యాంకుల విలీన ప్రక్రియను పూర్తి చేసింది. 2017లో భారతీయ మహిళ బ్యాంకు, మరో ఐదు అనుబంధ బ్యాంకులను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో విలీనం చేయగా, 2019లో బ్యాంక్ ఆఫ్ బరోడా, విజయ బ్యాంక్, దేనా బ్యాంకులను విలీనం చేసింది. 2020లో యునైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్‌లను పంజాబ్ నేషనల్ బ్యాంకులో విలీనం చేశారు. అలాగే సిండికేట్ బ్యాంక్‌ను కెనరా బ్యాంకులో, ఆంధ్రా బ్యాంక్, కార్పొరేషన్ బ్యాంకులను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో విలీనం చేయగా, అలహాబాద్ బ్యాంక్‌ను ఇండియన్ బ్యాంక్‌లో విలీనం చేశారు.

# క్యాసినో వ్యవహారం..

## ముగిసిన ప్రవీణ్ మొదటి విడత ఇడి విచారణ

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన క్యాసినో వ్యవహారంలో హైదరాబాద్‌కు చెందిన వ్యాపారులు చీకోటి ప్రవీణ్, దాసరి మాధవ రెడ్డి, ట్రావెల్ ఏజెంట్ సంపత్‌ల ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) మొదటి దఫా విచారణ శుక్రవారంతో ముగిసింది. గత సోమవారం నుంచి బుధవారం వరకు మూడు రోజుల పాటు ఈ ముగ్గురుని విచారించిన ఇడి అధికారులు గురువారం నాడు విరామం ఇచ్చి శుక్రవారం నాడు తిరిగి విచారించారు. శుక్రవారం నాలుగవ రోజు విచా రణకు ప్రవీణ్ సహా మిగతా ఇద్దరు ఉదయం 11 గంటలకు రాగా మధ్యాహ్నం రెండు గంటల వరకు వీరిని విచారించిన ఈడీ అధికారులు భిన్నమైన అంశాలలో ప్రశ్న లు సంధించారు. నాలుగు రోజుల పాటు సాగిన విచారణలో గోవాతో పాటు ఇతర దేశాలలో వున్న క్యాసినోల గురించి, వీటి నిర్వాహకుల గురించి, ఇందులో పాల్గొన్న తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు ఎంత మంది వున్నారు,,.? అనే అంశాలపై ఈడీ విచారించినట్లు తెలిసింది. ఈ సందర్భంగా ఈడీ అధికారులు ప్రవీణ్ సహా ఇద్దరి నుంచి కీలకమైన సమాచారాన్ని రాబట్టినట్లు తెలిసింది. ఈ ముగ్గురితో పాటు అంతకు ముందు మరో ఐదుగురిని ఈడీ రెండు రోజుల పాటు విచారించి తమకు కావా ల్సి న సమాచారాన్ని రాబట్టారు. అంతకు ముందు ప్రవీణ్, మాధవరెడ్డి, సంపత్‌ల ఇళ్లపై ఈడీ అధికారులు దాడులు చేసి పత్రాలతో సహా కీలక డాక్యుమెంట్లను జప్తు చేయడం తెలిసిందే.

### క్యాసినో నిర్వహణలో పాల్గొనడం తప్పు కాదు: చీకోటీ

ఇదిలావుండగా శుక్రవారం నాడు ఈడీ కార్యాలయం వద్ద చీకోటి ప్రవీణ్ మీడియాతో మాట్లాడుతూ క్యాసినో అనేది చట్టబద్ధంగా కొనసాగుతున్న జూద క్రీడగా తెలిపా రు. ఇందులో తాను ఏజెంట్‌గా వుండడం ఎంతమాత్రం తప్పుకాదని ఆయన తెలిపారు. క్యాసినోకు రావాలని తాను ఎవరినీ బలవంతం చేయలేదని, ఇష్టం వున్న వారు తనతో వచ్చారని, వారి ఇష్టానుసారం బెట్టింగ్‌కు పాల్పడ్డారని ఆయన తెలిపారు. అయితే తానేదో తప్పుచేసినట్లు, మోసం చేసినట్లు, గోల్‌మాల్‌కు పాల్పడినట్లు కొందరు తనపై దుష్ప్రచారం చేస్తున్నారని ప్రవీణ్ చెప్పారు. ఇదంతా అభూత కల్పనగా ఆయన అభివర్ణించారు. ఇదే సమయంలో తన పేరుతో నకిలీ ఖాతాలు సృష్టించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. దీనిపై తాను ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని, తనకు ప్రాణహాని వుందని, రక్షణ కల్పించాలని కోర్టులో పిటిషన్ దాఖలు చేశానని ఆయన తెలిపారు. తన ఫాం హౌస్‌లో వున్న పెంపుడు జంతువులు ని బంధనల మేరకే వున్నాయని, ఎక్కడా నిబంధనలను అతిక్రమించలేదని ఆయన తెలిపారు. తనకు సిని, రాజకీయ నాయకులతో పరిచయాలు వున్నాయని, ఈడీ అధికారుల ప్రశ్నలకు సమాధానాలు చెప్పానని, మొత్తం విచారణ పూర్తయ్యా క మీడియాకు అన్ని వివరాలు వెల్లడిస్తానని ఆయన తెలిపారు.

# ఎస్‌ఐ అర్హత పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

**ఉదయం తొమ్మిది గంటలకు పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థుల అనుమతి**

**ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించం : అధికారుల ప్రకటన**

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** తెలంగాణ పోలీసు శాఖలో ఎస్‌ఐ పోస్టుల భర్తీకి సంబంధించిన అర్హత పరీక్షకు అన్ని ఏర్పాట్లు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో ఈ పరీక్షలు ఆదివారంనాడు జరుగుతుండడం తెలిసిందే. ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంటవరకు ఈ పరీక్ష కోసం ఉదయం తొమ్మిది గంటలకే అభ్యర్థులను పరీక్షా కేంద్రాలకు అనుమతించనున్నారు. పది గంటల తరువాత ఒక్క నిమిషం ఆలస్యమైనా అభ్యర్థులను అనుమతించబోమని పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు అధికారులు తెలిపారు. పరీక్షా కేంద్రాలలో బ్యాగులు, సెల్‌ఫోన్లు, స్కానర్లు, వాచ్‌లు, క్యాలి క్యులేటర్లు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించమని వారు తెలిపారు. అభ్యర్థులు తమ వెంట కేవలం హాల్ టికెట్‌తో పాటు పెన్ మాత్రమే తీసుకురావాలని అధికారులు కోరారు. హాల్ టికెట్‌పై అభ్యర్థులు తమ పాస్‌పోర్టు సైజ్ ఫోటోను అంటించాలని, లేకుంటే పరీక్షా కేంద్రాలలో అనుమతించేది లేదని అధికారులు వెల్లడించారు. హాల్ టికెట్లపై అభ్యర్థులు తమకు సంబంధించిన అన్ని వి వరాలు వుండేలా చూసుకోవాలని, దీంతో పాటు ఎటువంటి గుర్తింపు కార్డు తేనవసరం లేదని వారు తెలిపారు. పరీక్షా కేంద్రాలలో బయో మెట్రిక్ వేలిముద్రలు తీసు కుంటారని అధికారులు తెలిపారు. అభ్యర్థులు ఎలాంటి టాటూలు వేసుకోరాదని వారు కోరారు. 200 మార్కుల ప్రశ్నలకు ఎబిసిడిలు వుంటాయని, నెగెటివ్ మార్కు లు వున్నందున సమాధానం తెలియని వాటి ని వదిలివేయాలని అధికారులు కోరారు. అభ్యర్థులు తమ పరీక్షా కేంద్రాలకు చేరుకుని, పరీక్ష కోడ్‌ను ముందుగానే ఎంపిక చేసుకోవాలని, పరీక్షా కేంద్రాలలో తాగేందుకు నీరు అందుబాటులో వుంటుందని, పరీక్ష ముగిసే వరకు అభ్యర్థులు అక్కడే వుండాలని, పరీక్ష ముగిసిన తరువాత అభ్య ర్థులు తమ ఓ ఎంఆర్ షీట్లు ఇచ్చిన తరువాత అందరు ఒకేసారి బయటకు రావాల్సి వుంటుందని, కోవిడ్ నిబంధనల మేరకు అంద రు తప్పనిసరిగా మాస్కులు ధరిం చాలని అధికారులు కోరారు. కాగా ఈ పరీక్షలకు సంబంధించిన ఏర్పాట్లపై హైదరాబాద్ సహా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని చోట్ల అధికారులు సమీక్షలు నిర్వహించారు. పరీక్ష కు హాజరవుతున్న అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని వారు ఆదేశించారు. ఇదే సమయంలో ఎక్కడ ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని వారు కోరారు.

## కోమిపల్లి అత్యాచార ఘటనపై మహిళా కమిషన్ ఆగ్రహం



**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** కోమటిపల్లి ఘటనపై మహిళా కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. నిందితునిపై కఠినచర్యలు తీసుకోవాలని తెలిపింది. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటనలో కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం కోమటిపల్లి సర్పంచ్ భూక్యా కుమారిపై అత్యాచారం ఘనటపై తెలంగాణ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ సునీతలక్ష్మారెడ్డి స్పందిస్తూ ఇది చాలా బాధాకరమన్నారు. ఈ దారుణానికి పాల్పడిన వారిని తక్షణమే పట్టుకుని కఠినంగా శిక్షించాలని జిల్లా కలెక్టరు, ఎస్పీలకు సూచించారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని అన్నారు.

## ఎంపి మాధవ్‌పై విచారణ జరుగుతోంది

**వాస్తవమైతే చర్యలు తప్పవు**

**ఎపి ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి**



**తిరుమల,ఆగస్టు 5ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్ఆర్ కాం గ్రెస్ పార్టీ ఎంపి మాధవ్ వీడి యోపై విచారణ జరుగు తోందని, వాస్తవమైతే పార్టీ అధిష్టానం కఠిన చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కె.నారాయణ స్వామి అన్నారు. నిజానిజాలు త్వరలోనే వెలుగుచూస్తా యని పేర్కొన్నారు. మహిళలు సంతోషంగా ఉండాలనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ దిశ చట్టం తీసుకువచ్చారని ఆయన అన్నారు. వీడియోపై పార్టీ విచారణలో ఏదేని వాస్తవాలు ఉంటే పార్టీ కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. శుక్రవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో ఆయన తిరుమలకు చేరుకుని వెంకన్నను దర్శించుకున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## నేడు దోస్త్ మొదటి విడత సీట్ల కేటాయింపు

**రేపటి నుంచి రూ. 400తో**

**రెండో విడత దరఖాస్తుల స్వీకరణ**

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2022 మొదటి విడత సీట్ల కేటాయింపును నేడు(శనివారం) ప్రకటించనున్నారు. మొదటి విడత సీట్ల కేటాయింపును శనివారం సాయంత్రం 4 గంటలకు తెలంగాణ ఉన్నత విద్యామండలి కార్యాలయంలో ఉన్నత విద్యా మండలి ఛైర్మన్, దోస్త్-2022 కన్వీనర్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి ప్రకటించనున్నారు. జులై 30తో దరఖాస్తు ప్రక్రియ ముగిసే నాటికి 1,44,300 మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిలో 1,24,495 మంది తమ దరఖాస్తులను అప్‌లోడ్ చేశారు. దరఖాస్తులను అప్‌లోడ్ చేసిన వారిలో 1,15,845 మంది తమకు ఏ కాలేజీలో సీటు కావాలో తెలుపుతూ వెబ్ ఆప్షన్లు ఇచ్చారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి నేడు సీట్లన కేటాయింపు చేయనున్నారు. రేపటి(ఆదివారం) నుంచి రెండో విడత రిజిస్ట్రేషన్లను రూ. 400తో కొనసాగించనున్నారు. మొదటి విడతలో సీటు పొందిన విద్యార్థులు ఆగస్టు 7నుంచి 18 వరకు ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది.

## 11న మలివిడత గరుడసేవ !



**తిరుమల,ఆగస్టు 5ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలపై మరోసారి శ్రీనివాసుడి గరుడసేవ జరగనుంది. ఈనెల 11వతేదీ శ్రావణపౌర్ణమి పురస్కరించుకుని ఆ రోజు రాత్రి 7గంటలకు గరుడుని వాహనంగా చేసుకుని శ్రీమల యప్పస్వామి తిరుమల మాఢవీధుల్లో ఊరేగనున్నారు. ఇప్పటికే ఈనెల 2వతేదీ మంగళవారం శ్రావణమాసంలో గరుడపంచమిరోజు శ్రీవేంకటేశ్వరస్వామి ఉత్సమూర్తి మలయప్పస్వామి గరుడునిపై విహరించారు. మళ్లీ ఈ నెలలో రెండవసారి పౌర్ణమి రోజు గరుడసేవ జరగనుంది.

## తిరుపతిలో అమెరికా అబ్బాయి.. తిరుపతి అమ్మాయి వివాహం



**తిరుపతి,ఆగస్టు 5ప్రభాతవార్తప్రతినిధి:** ఎక్కడోపుట్టి ఎక్కడో పెరిగి ఉద్యోగం చేస్తు న్న ప్రాంతంలో ఇద్దరుమనసులు కలవడంతో అమెరికా అబ్బాయి, తిరుపతి అమ్మా యి వివాహం చేసుకున్నారు. గురూవారంరాత్రి తిరుపతిలోని ఓ హోటల్‌లో జరిగిన ఈ వివాహవేడుకలు హిందూ సంప్రదాయం ప్రకారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. తిరుపతినగరానికి చెందిన జయచంద్రారెడ్డి,రాజేశ్వరి కుమార్తె టి.హర్షవి బిటెక్ పూర్తి చేసి అమెరికాలో ఉద్యోగంచేస్తోంది. అక్కడ అదే సంస్థలో జిఎంగా పనిచేస్తున్న అమె రికా అబ్బాయి డామియన్ ఫ్రాంక్‌తో పరిచయమైంది. వీరివురు పరిచయం వివాహం వరకు రావడంతో ఇరు కుటుంబాల్లో తల్లిదండ్రులకు విషయంచెప్పారు. తల్లిదండ్రుల అంగీకారంతో ఇద్దరి వివాహం తిరుపతిలో ఘనంగా జరిపించుకున్నారు. ఇద్దరూ ఎల్లలు దాటి తిరుపతిలో ముహూర్తంతో దంపతులుగా మారి ఒక్కటయ్యారు.

## తిరుమలలో జోరువర్షం

**తిరుమల,ఆగస్టు 5ప్రభాతవార్తప్రతినిధి:** వాతావరణంలో ఏర్పడిన మార్పులతో శుక్రవారం మధ్యాహ్నం నుంచి తిరుమలలో జోరువర్షం కురుస్తోంది. గత రెండురో జులుగా అడపాదడపా వానపడుతోంది. శుక్రవారం ఉదయం నుంచి చల్లటిగాలులు వీస్తూ జోరువర్షం కురవడంతో మరింత చలివాతావరణం నెలకొంది. భక్తులు ఆలయం నుంచి వెలుపలకు తడుస్తూ రావడం జరిగింది. గదుల నుంచి బయటకు రావాలంటే వణుకుతున్నారు. సాయంత్రం కూడా చిరుజల్లులు కురుస్తూనే ఉన్నాయి. ఆదివారంవరకు ఈ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ పేర్కొంది. ఘాట్‌రోడ్లపై వాహనాలునిదానంగా ప్రయాణించాలని భద్రత సిబ్బంది సూచించారు.

## బుల్లి రాకెట్ ప్రయోగం షార్‌లో కౌంట్‌డౌన్

**ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు**

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 5 ప్రభాతవార్త:** శ్రీహరికోట నుంచి ఆదివారం జరగనున్న స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ రాకెట్ ప్రయోగానికి శనివారం సాయంత్రం కౌం ట్‌డౌన్ ప్రారంభించనున్నారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఆధ్వర్యంలో ఈ రాకెట్ ప్రయోగ ఏర్పాట్లు చేస్తున్నారు. షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్, ఇతర శాస్త్రవే త్తలు ఏర్పాట్లలో పాలుపంచుకుంటున్నారు. రాకెట్ ప్రయోగానికి సంబంధించి రిహా ర్సల్స్ విజయవంతంగా పూర్తి చేసిన శాస్త్రవేత్తలు చివరిగా సంసిద్ధతా సమావేశం ఏర్పాట్లుచేసి రాకెట్‌ను ప్రయోగానికి సిద్ధం చేస్తారు. ఎస్ఎస్ఎల్‌వీ రాకెట్ నిర్మాణం లో మొదటి మూడు దశలు ఘన ఇంధనంతో నింపిన కారణంగా అవి ఇప్పటికే అమ ర్చి ఉన్నారు. చివరిదైన నాల్గవదశ మాత్రం ద్రవ ఇంధనం నింపాల్సి ఉంది. ఈ కార ణంగా కౌంట్‌డౌన్ సమయం తక్కువగా ఉండే అవకాశం ఉంది. అయితే కౌంట్‌డౌన్ లో ద్రవ ఇంధనం నింపడంతోపాటు అన్ని వ్యవస్థలను సరిచూసుకొని ఆదివారం ఉదయం 9.18గంటలకు అంతరిక్షకక్ష్యలోకి రెండుఉపగ్రహాలను ప్రవేశపెట్టనున్నారు.

## ఎమ్మెల్యే నిమ్మలను తోసేసిన వైఎస్సార్సీ శ్రేణులు

**పాలకొల్లు (నరసాపురం) - ప్రభాతవార్త:** పాలకొల్లులో గత మూడేళ్లుగా వివాదాస్పదంగావున్న టిడ్కో గృహాల అంశం చివరకు ప్రారంభోత్సవం రోజున కూడా సంచలనం కలిగించింది. ఎమ్మెల్యే రామానాయుడు, ఎమ్మెల్సీ అంగర రామ్మోహనరావులను వేదికపైకి పిలవకుండా అడ్డుకోవడానికి వైసిపి నాయకులు విఫల యత్నం చేసారు. కార్యక్రమం ప్రారంభం కాగానే వేదికపైకి తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో ఓ గుంపుగా బయలు దేరి వెళ్లారు. ఈ సందర్భంలో నినాదాలు చేసారు. వేదిక దగ్గరకు వచ్చేసరికి వైసిపి కార్యకర్తలు, పోలీసులు వారిని అడ్డుకున్నారు. పరస్పర తోపులాటలో పోలీసు అధికా రులతో సహా పలువురు నాయకులు కార్యకర్తలు మహిళలు సైతం కింద పడిపో యారు.పుష్పగుచ్చాలు సైతం కాళ్లకింద తొక్కిసలాటలో నలిగిపోయాయి. పెద్ద ఎత్తున రామానాయుడు ప్రతిఘటిస్తూ వేదికపైకి ఎక్కబోతుండగా వైసిపి కార్యక్ర మాన్ని వివరిస్తున్న ఎనౌన్సర్ చొక్కా పట్టుకుని వెనక్కి తోసివేసారు. ఎమ్మెల్యే కూడా ఆయనను కిందకు లాగివేసారు. ఇరువురు వెనుకనున్న కార్యకర్తలు ఇరు గుంపుల వారు కూడా కిందపడిపోయారు. ఓ దశలో వేదిక విరిగి కూలిపోతుందేమోనని భయపడ్డారు.ఈ సంఘటనపై తెలుగుదేశంపార్టీ జిల్లా అధ్యక్షురాలు తోట సీతారా మలక్ష్మి తీవ్రంగా ఖండించారు. రాజకీయాల్లో ఇది సరైన సంస్కృతి కాదన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ప్రారంభోత్సవాలకు విచ్చేసిన మంత్రులతో రామానాయుడు పాల్గొన్నారు. వేదికపై వైసిపి నాయకులు, అయితే తనకు మాట్లాడే అవకాశంఇవ్వాలని రామానాయుడు గట్టిగా డిమాండ్ చేసారు.ఎమ్మెల్యే రామానా యుడును ప్రొటోకాల్ ప్రకారం ఆహ్వానించకతప్పలేదు. ఆయన కూడా ప్రారంభో త్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. తొలుత మాత్రం తీవ్రగలాట జరిగింది.

## శ్రీవారి ఆశీస్సులతో ప్రజలకు మంచి జరగాలి

**జాతీయ ఎస్సీ కమిషన్ ఛైర్మన్ విజయ్‌సింప్లా**



**తిరుమల,ఆగస్టు 5ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటే మనసు ఎంతో ఉల్లాసంగా ఉంటుందని, స్వామివారి దర్శనంతో నూతన ఉత్సాహం వస్తుందని జాతీయ ఎస్సీ కమిషన్ ఛైర్మన్ విజయసింప్లా అన్నారు. దేశప్రజలకు అంతా మంచిజరగాలని ఆకాంక్షించారు. శుక్రవారం తెల్లవారు జామున ఆయన తన అనుచరులతో కలసి వెంకన్న ఆలయంలోనికి చేరుకున్నారు. స్వామివారి అభిషేకసేవలో పాల్గొని ఇష్టదైవాన్ని దర్శించుకున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## లాయర్ మల్లారెడ్డి హత్యకు మైనింగ్ వివాదాలే కారణం

**నర్సంపేట వ్యాపారే సూత్రధారి**

**సుపారీ గ్యాంగ్‌కు 30 లక్షలు చెల్లింపు**

**వీడిన మిస్టరీ**



**ములుగు, ఆగస్టు 5, ప్రభాతవార్త :** ప్రముఖ న్యాయవాది మూలగుండ్ల మల్లారెడ్డి హత్య మిస్టరీని ములుగు పోలీసులు చేధించారు. ములుగు జిల్లా కేంద్రానికి కేవలం 11 కిలో మీటర్ల దూరంలో 163 జాతీయ రహదారిపై ఈ నెల 1న రాత్రి 7.30 గంటల సమయంలో నాటకీయ ఫక్కీలో కత్తులతో అతి కిరాతకంగా నరికి చంపి కారులో పరారయ్యారు. విషయం తెలుసుకున్న ములుగు ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ నేతృత్వంలో ములుగు ఏఎస్పీ సుధీర్ ఆర్ కేకాన్, ములుగు సిఐ గుంటి శ్రీధర్ సంఘటన స్థలానికి చేరుకొని క్లూస్ సేకరించి, నిందితుల కోసం నాలుగు పోలీసు బృందాలను వేసి గాలింపు చర్యలు చేపట్టారు.

మల్లంపల్లి, నర్సంపేట, నారక్కపేట గ్రామానికి చెందిన ఓ విలేకరితో పాటు సుమారు 50 మంది వ్యక్తులను విచారించారు. ప్రధానంగా నర్సంపేట గ్రామానికి చెందిన ఓ మైనింగ్, రైస్ మిల్లు వ్యాపారి ఈ హత్యకు ప్రధాన సూత్రదారిగా పోలీసులు నిర్ధారించారు. సదరు వ్యాపారి రాయలసీమకు చెందిన కిరాయి హంతకులకు సుమారు 30 లక్షల రూపాయలు ఇచ్చి మల్లారెడ్డిని పథకం ప్రకారం హత్య చేయించినట్లుగా సమాచారం. హత్య అనంతరం అదే కారులో పరారై మల్లంపల్లి నుండి నర్సంపేట వెళ్లే ప్రధాన రహదారి ప్రక్కన కారును వదిలి వెళ్లి ఓ విలేకరి ఇంట్లో తల దాచుకొని వెళ్లిపోయారు. నిందితులు హత్య చేయడానికి వినియోగించిన కారును రహదారి ప్రక్కన వదిలి పోగా పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. ఈ క్రమంలో మల్లారెడ్డి హత్యలో అదుపులోకి తీసుకున్న నిందితులను నేడో రేపో మీడియా ముందు ప్రవేశపెట్టనున్నారు.


తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

నిట్ నం.06/2022-23 తేది: 04.08.2022

1. ఖమ్మం (R&B) డివిజన్‌లో "మన ఊరు-మన బడి/మన బస్తీ- మన బడి కార్యక్రమం" క్రింద బుద్ధారం MPUPS 1 నం. పనుల కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ క్రింద ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. 2. టెండరుదారులు టెండరు షెడ్యూలు ఇ-మార్కెట్ ప్లేస్ https://tender.telangana.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. టెండర్ల స్వీకరణకు చివరి తేదీ 12.08.2022న మ.3.00 గం. లేదా ముందుగా. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ వద్ద చూడవచ్చును. సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పేరు, చిరునామా: EE (R&B) డివిజన్: ఖమ్మం, ఫోన్ నం.9440818085.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, (R&B) డివిజన్, ఖమ్మం.

DIPR.No.15-05-DP/CL/Advt/1/2022-23, తేది: 05.08.2022

గౌ॥ కర్నాటక హైకోర్టులో బెంగళూరు వద్ద
(ఒరిజినల్ జూరిస్‌డిక్షన్)
1956 కంపెనీల చట్టం, విషయంలో
మరియు
M/S ఇండియానా డైరీ స్పెషాలిటీస్ లిమిటెడ్ విషయంలో (లిక్విడేషన్‌లో ఉన్నది)
కంపెనీ పిటిషన్ నం.4/1998లో

విక్రయ ప్రకటన

గౌరవనీయ కర్నాటక హైకోర్టు, బెంగళూరు ఉత్తర్వు తేది: 14.07.2022 OLR నం. 123/2021 నందు ఇవ్వబడిన ఆదేశానుసారము పైన పేర్కొన్న లిక్విడేషన్‌లో వున్న కంపెనీ యొక్క స్థిరాస్తుల విక్రయానికి ఆ కంపెనీకి చెందిన క్రింద పేర్కొన్న ఆస్తులు ఏది ఎక్కడ ఎలా ఉన్నవి, ఏవి ఎలా ఉన్నవి, అక్కడ అలా పద్ధతిపై ఇ-వేలం ప్లాట్ ఫారంపై (https://olauction.enivida.com) M/s రైల్‌టెల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ 30-08-2022 న షెడ్యూల్డ్ అయి 14.00గం. నుండి 17.00గం. వరకు ఆన్‌లైన్ పోటీ తరహా బిడ్స్ ఇందుమూలముగా నిర్వహించడానికి ఆహ్వానిస్తున్నారు.

ఆస్తి వివరణ :

| లాట్ నం | ఆస్తి వివరణ | అప్‌సెట్ వెల (రూ.లలో) |
|---|---|---|
| 1 | కమర్షియల్ షాప్ నం. 17 (సూపర్ ప్లింత్ ఏరియా యొక్క 362 చ.అ) గ్రౌండ్ ఫ్లోర్ | 9,50,000/- |
| 2 | కమర్షియల్ షాప్ నం. 18 (సూపర్ ప్లింత్ ఏరియా యొక్క 297.57 చ.అ) గ్రౌండ్ ఫ్లోర్ | 7,81,000/- |

విక్రయానికి సంబంధించిన నియమాలు మరియు నిబంధనలు, ఇ-వేలం యొక్క ఈవెంట్స్ పూర్తి వివరాలు ఇచ్చే షెడ్యూల్స్, ఆన్‌లైన్ నమోదుకు మార్గదర్శకాలు, మరియు స్థిరాస్థుల పూర్తి వివరాలు/విక్రయ విషయ సంబంధిత వివరములు కలిగివున్న మొత్తం ఇ-వేలం కేటలాగ్ కలిగినదంతా M/s రైల్‌టెల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వెబ్‌సైట్ : https://olauction.enivida.com/పై అందుబాటులో ఉన్నాయి. మరియు ఈ క్రింది URL యొక్క : https://olauction.enivida.com/ మరియు అధికారయుత లిక్విడేటర్ యొక్క వెబ్‌సైటు : www.olkarnataka.kar.nic.in మంత్రిత్వ వెబ్‌సైటు www.mca.gov.in నందు చూడవచ్చును.
ఆసక్తి వున్న బిడ్డర్‌లు శ్రీ విజయ్‌కుమార్. ఎస్, సీనియర్ మేనేజర్ M/s రైల్‌టెల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా బెంగళూర్‌ను మొబైల్ నం. 8448288989/ శ్రీగగన్- మొబైల్ నం. 8448288987పై సంప్రదించవచ్చును. ఇ-వేలం పద్ధతిపై మరింత స్పష్టీకరణకు, శ్రీ ఎన్. కృష్ణారెడ్డి అధికారయుత లిక్విడేటర్ వారి కార్యాలయంలోని అసిస్టెంట్ యొక్క మొబైల్ నం. 8618598576 పై ఆస్తి యొక్క వివరాలకు సంప్రదించవచ్చును.

సం/- ( ఎం.జయకుమార్)
అఫీషియల్ లిక్విడేటర్
గౌ॥ కర్నాటక యొక్క హైకోర్టు
"కార్పొరేట్ భవన్" నం. 26-27, 12వ అంతస్తు,
రహేజాటవర్స్ M.G. రోడ్, బెంగూళూరు-01.
టెలి : నం: 080-25598672/3/4

ప్రదేశం : బెంగళూరు
తేది: 04.08.2022


# మల్టీప్లెక్స్‌లో తగ్గనున్న తినుబండాల ధరలు

**● ఫిల్మ్ ఛాంబర్ ప్రతిపాదనకు మల్టీప్లెక్స్ థియేటర్ల సుముఖత**

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** మల్టీప్లెక్స్ థియేటర్లలో స్నాక్స్ తదితర వాటికి సంబంధించి ప్రేక్షకులను దోపిడీ చేస్తున్నారని, ఇందువల్లే భారం పెరిగి సినిమాలు చూసేందుకు పెద్దగా ఆసక్తి చూపడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఈ అంశం ప్రాధాన్యత సంతరించుకుంది. మల్టీప్లెక్స్‌లో తినుబండారాల ధరలను తగ్గించేందుకు మల్టీప్లెక్స్ థియేటర్ల ప్రతినిధులు సానుకూలత వ్యక్తం చేశారు.

ఫిల్మ్ ఛాంబర్ మల్టీ ప్లెక్స్ థియేటర్ల ప్రతినిధుల మధ్య జరిగిన భేటీలో ప్రధానంగా తినుబండారాల ధరల తగ్గింపు విషయంపై చర్చ జరిగింది. మల్టీప్లెక్స్ థియేటర్లలో దోపిడీకి గురవుతున్నామనే అభిప్రాయాన్ని ప్రేక్షకుల నుండి దూరం చేసేందుకు గాను తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఈ మేరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఉన్న పీవీఆర్, ఐనాక్స్, సినీపోలీస్, ఏషియన్ లాంటి మల్టీప్లెక్స్ సంస్థల జాతీయ ప్రతినిధులతో ఫిల్మ్ ఛాంబర్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించింది. కరోనా తర్వాత చిత్ర పరిశ్రమలో వచ్చిన మార్పులు, థియేటర్ వ్యవస్థపై సుదీర్ఘంగా ఈ సమావేశంలో చర్చించారు. అలాగే మల్టీప్లెక్స్‌లో విక్రయించే టికెట్ ధరలతోపాటు, తతినుబండారాల ధరల తగ్గింపుపై సమాలోచనలు జరిపారు. తినుబండారాల విషయంలో ప్రేక్షకులు భారంగా భావిస్తున్నారని, ఆ ధరలు సాధ్యమైనంత వరకూ తగ్గిం చాలని ఫిల్మ్ ఛాంబర్ నేతలు మల్టీప్లెక్స్ ప్రతినిధులకు సూచించింది. అలాగే తిను బండారాల క్వాంటిటీ కూడా తగ్గిస్తే ప్రేక్షకుడు ఖర్చును భారంగా భావించరనే విషయాన్ని వారి దృష్టికి తీసుకువచ్చింది. ఫిల్మ్ ఛాంబర్ సూచనలపై స్పందించిన ఆయా మల్టీప్లెక్స్ థియేటర్ల ప్రతినిధులు తినుబండాల ధరల తగ్గింపు విషయంపై సానుకూలంగా స్పందించారు.

తమ యాజమాన్యాలతో చర్చించి ప్రేక్షకులకు మరింత సౌకర్యంగా ఉండేలా ఏర్పాట్లు చేస్తామని వెల్లడించారు. అలాగే నిర్మాతలు నిర్ణయించిన టికెట్ ధరలనే సాధ్యమైనంత వరకూ అమలు చేసేలా చూస్తామన్నట్లు హామీ కూడా ఇచ్చినట్లు సమాచారం. అదేవిధంగా విదేశాల తరహాలో ఆన్‌లైన్ సినిమా టికెటింగ్ విధానాన్ని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో అమలుచేసేందుకు సాధ్యాసాధ్యాలపై కూడా ఫిల్మ్ ఛాంబర్‌తో చర్చించడం జరిగింది. ఈ నేపథ్యంలో ఈ నెల 10వ తేదీన మరోసారి ఫిల్మ్ ఛాంబర్, మల్టీప్లెక్స్ ప్రతినిధులు సమావేశమై మల్టీప్లెక్స్ థియేటర్లలో తినుబండారాల ధరల తగ్గింపు విషయంపై తుది నిర్ణయం తీసుకోనున్నారు.

వార్త

సంక్షోభ పరిస్థితుల్లోనే మనిషి శక్తియుక్తులు బయటపడతాయి.

-గోథె

# అప్రమత్తతే అసలైన చికిత్స!


జనారోగ్యమే జాతి మహాభాగ్యం. దేశ ప్రజలను పరిపూర్ణ ఆరోగ్యవంతులను చేసేందుకు స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి లక్షలాది కోట్ల రూపాయలు ఖర్చు చేశారు, చేస్తూనే ఉన్నారు. అటు కేంద్రప్రభుత్వం కానీ, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు కానీ లెక్కలేనన్ని పథకాలు ప్రవేశపెట్టాయి. కానీ నేటికీ అందరికి కనీస ఆరోగ్యవసతులు కల్పించడంలో కేంద్ర,రాష్ట్ర పాలకులు విఫలమవుతున్నారని చెప్పొచ్చు. ప్రజారోగ్యంపై రోగాల దాడుల పరంపర కొనసాగుతూనే ఉన్నది. మందులు, చికిత్స సంగతి దేవుడెరుగు. కనీసం మౌలిక వసతులు కల్పించడంలో కూడా విఫలమవుతున్నారు. మొన్న కరోనా విజృంభణ సమయంలో మౌలిక వసతుల విషయంలో ఎంత వెనుకబడి ఉన్నామో బయటపడింది. సకాలంలో ప్రాణవాయువు అందించలేకపోవడంతో ప్రాణాలు కోల్పోయారంటే పరిస్థితి ఎలా వుందో చెప్పకనే చెబుతున్నది. పరిశుభ్రత గూర్చి ఎంతగా చెప్తున్నా కార్యక్రమాలు చేస్తున్నా, రోగాలు రాకుండా నిలువరించడంలో సఫలీకృతం కాలేకపోతున్నారు. ముఖ్యంగా సీజన్ మారినప్పుడల్లా రోగాల పరంపర యేడాదియేడాదికి ఉధృతరూరం దాలుస్తున్నది. కొన్ని వ్యాధులను కొందరు వ్యక్తులు తమకుతాముగా తెచ్చుకొని సమాజంపైకి వదులుతుంటే మరికొన్ని ప్రకృతి విసురుతున్నవిగా చెప్పొచ్చు. ఇవన్నీ కలిసి ప్రజారోగ్యంపై దాడుల పరంపర కొనసాగిస్తున్నాయి. ఇందులో కొన్ని వ్యాధులను నియంత్రించడం డాక్టర్లకు కూడా సాధ్యంకావడం లేదు. ఎంతో ఆధునిక విజ్ఞానం సముపార్జించుకున్నామని విర్రవీగే మానవజాతిపై ప్రకృతి విసురుతున్న సవాల్‌కు వారూవీరు అనితేడాలేకుండా అందరూ బలైపోతున్నారు. ఆ శక్తిముందు మానవుడు ఎప్పుడూ తలదించుకోవాలనే వాస్తవాన్ని చాటుతూ వ్యాధులు ప్రబలిపోతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా కొత్తకొత్త వ్యాధులు వస్తూనే ఉన్నాయి. కోట్లాది మంది రోగపీడితులు అవుతున్నారు. లక్షల సంఖ్యలో ప్రాణాలు వదులుతున్నారు. ఒక్కొక్కవ్యాధి ఒక్కొక్క చరిత్రతో ప్రజారోగ్యంపై రకరకాల మార్గాల్లో దాడికి ఒడిగడుతున్నది. కరోనా సృష్టించిన బీభత్సం నుంచి ఇంకా కోలుకోకముందే ఆ రక్కసి పూర్తిగా వదిలి పెట్టకముందే ఇప్పుడు కొత్తగా మంకీపాక్స్ అనే వ్యాధి ప్రపంచవ్యాప్తంగా భయభ్రాంతులు చేస్తున్నది. అమెరికాలో ఈవ్యాధి ఆరువేల మందికిపైగా సోకిందని వైద్య వర్గాలే వెల్లడిస్తున్నాయి. ఇక మనదేశానికి సంబంధించి ఇప్పుడిప్పుడే ఈ వ్యాధి విస్తరిస్తున్నట్లు సమాచారం. విదేశాల నుంచి కేరళకు వచ్చిన ఒక వ్యక్తికి ఈ వ్యాధి సోకి చికిత్స పొందుతూ మరణించడంతో దేశంలో వైద్య వర్గాలు అప్రమత్తం అయ్యాయి.అయితే ఈ వ్యాధి సోకిన కొందరు వ్యక్తులు చికిత్స పొంది ఆస్పత్రుల నుంచి ఆరోగ్యంతో డిశ్చార్జి అయినట్లు చెబుతున్నారు. హైదరాబాద్‌లో కూడా మంకీపాక్స్‌కు ఫీవర్ ఆస్పత్రిలో ఒక వార్డును ఏర్పాటు చేసి అనుమానం ఉన్నవారికి చికిత్స అందిస్తున్నారు. ఇక విషజ్వరాలకు అంతేలేకుండాపోతున్నది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు చెత్తాచెదారంతో మురికికాలువలు పొంగిపొర్లుతూ దోమల స్థావరాలుగా మారిపోయాయి. వీటిద్వారా ప్రాణాంతక వ్యాధులు వస్తున్నాయి. ముఖ్యంగా ప్రభుత్వ వసతి గృహాల్లో ఉన్న బాలబాలికలో ఎక్కువగా ఈ అతిసార వ్యాధిబారిన పడుతున్నారు. చిన్న,పెద్ద అని తేడాలేకుండా ఈ వ్యాధి ప్రభావం చూపుతున్నది. జోగులాంబ గద్వాల జిల్లాలో ఈ అతిసార వల్ల నలుగురు మరణించగా, మరెందరో ఆస్పత్రిపాలయ్యారు. మలేరియా,డెంగూ లాంటి జ్వరాలు కూడా విజృంభిస్తున్నాయి. పారిశుధ్యం సక్రమంగా లేకపోవడం వల్లనే ఈ వ్యాధులు ప్రబలిపోతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో కూడా పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు. దోమల నివారణకు పాలకులు తీసుకుంటున్న చర్యలు ఆశించిన ఫలితాలు ఇవ్వలేకపోతున్నాయి. ఒక్క హైదరాబాద్‌లోనే యేటా ప్రస్తుతం వంద కోట్ల రూపాయలకుపైగా వెచ్చిస్తున్నట్లు అధికార వర్గాలే చెబుతున్నాయి. అయితే రోగనిరోధకశక్తి ఉన్నవారు ఈ వ్యాధుల నుంచి కొంతవరకైనా బయటపడే అవకాశాలున్నట్లు వైద్యవర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఒక్క అలోపతి డాక్టర్లేకాదు ఆయుర్వేదిక్, హోమియో అన్ని విభాగాల డాక్టర్లు వైద్యరంగ నిపుణులు అందరూ శరీరంలోని ఇమ్యూనిటీని పెంచుకోవాలని సూచిస్తున్నారు. ఇప్పుడు ఈ విషయం కొత్తగా చెప్పడం లేదు. ఏనాటి నుంచో చెప్తున్నారు. అయితే ప్రజలకు ఈవాస్తవాలు తెలిసినా కూడా రోగనిరోధకశక్తిని ఎందుకు పెంచుకోలేకపోతున్నారు?రోగాలకు కారణాలు ఏమిటి? కారకులు ఎవరు? తదితర అంశాలను పరిశీలించాల్సిన తరుణమిది. రోగనిరోధక శక్తి ఒక్కరోజులోనో, వారంలోనో పెరిగేది కాదు. బాల్యం నుండి సమతుల్యమైన మంచి పోషక విలువలు కలిగిన ఆహారం అందివ్వాలి. ఏమేరకు అందిస్తున్నామో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. పౌష్టికాహార లోపంతో దేశంలో కోట్లాది మంది ప్రధానంగా నిరుపేదలు అల్లాడిపోతున్నారు. పౌష్టికాహారం సంగతి దేవుడెరుగు. అర్ధాకలితో అలమటిస్తున్నవారు కోట్ల సంఖ్యలో ఉన్నారు. వారిలో రోగనిరోధక శక్తి ఎలా వస్తుంది? ఎక్కడి నుంచి వస్తుంది? కల్తీ, కాలుష్యాలు కూడా ప్రజారోగ్యాన్ని కాటు వేస్తున్నాయి. ఇలాంటి కారణాలు ఎన్నో ఉన్నా ప్రజలకు అనారోగ్యానికి కారణమవుతున్నాయి. ఇప్పటికైనా పాలకులు కళ్లుతెరవాలి.ఇందుకు కారణాలవుతున్న ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం ఏర్పరచాలి. అలాగే ప్రజారోగ్యసంరక్షణ బాధ్యత ప్రభుత్వం మీదనే వదలకుండా ప్రజలు, స్వచ్ఛందసంస్థలు ఈ యజ్ఞనంలో పాలు పంచుకుంటూ అప్రమత్తంగా ఉండాలి.

సమస్య చిన్నదైనా, పెద్దదైనా సకాలంలో చర్య తీసుకుంటే ఎందులోనూ అపజయం అనేది ఉండదు.



సిసి.కాల్టన్

అదృష్టాన్ని నమ్ముకోవడం కంటే ధైర్యాన్ని నమ్ముకోవడం మంచిది.



సెనెకా

# ఏలినవారి నిర్వాకంతో వెక్కిరిస్తున్న ధరలు

**చివరిగా ఒక్కమాట వ్యాపారులు లాభాలకోసమే వ్యాపారాలు చేస్తున్నారనేది వాస్తవం. కమిషన్ల కోసమే కొందరు దళారులు ఉన్నారనేది కూడా నిజం. అలా వ్యవహరిస్తే వారిని పెద్దగా తప్పుపట్టలేం. కానీ ప్రజాసంక్షేమమే ధ్యేయమని చెప్పి ప్రజల ఓట్లతో పదవులకెక్కి ప్రజలు కట్టే పన్నులతో సర్వసౌఖ్యాలను అనుభవిస్తూ ప్రజానాయకులమని చెప్పుకుంటున్న నేతలు ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకుంటే వారికే అర్థమవుతుంది. అలాగే ప్రజల సొమ్మును నెలనెలా జీతభత్యాల రూపంలో తీసుకుంటున్న అధికారగణం కూడా ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఇదేదో విమర్శల కోసం రాయడం లేదు. ధరలు అదుపు తప్పడానికి ఎవరి పాత్ర ఎంతో అద్దం పెట్టే ప్రయత్నమే ఇది.**

దామెర్ల సాయిబాబ

ఎవరి గోల వారికి ఆనందం అంటారు. రాబోయే సాధారణ ఎన్నికల గూర్చి రాజకీయ పార్టీలు వ్యూహ, ప్రతివ్యూహాలతో మునిగితేలుతుంటే మరోకపక్క పెరిగిన ధరలతో సామాన్యుడు అతలాకుతలం అవుతున్నాడు. పెరుగుతున్న ధరలపై శుక్రవారం కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ధర్నాలు, నిరసన ప్రదర్శనలు జరిగాయి. రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీతోపాటు పలువురు అగ్రనేతలు పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బిజెపి కూడా ఈ ధరలపై ధర్నాలు చేసిన సందర్భాలుఎన్నో ఉన్నాయి. అధికారంలోకి రాగానే మాత్రం ఏ పార్టీకి అయినా స్వరం మారిపోతున్నది. అధికారంలో ఉన్నప్పుడు ధరల నియంత్రణలో పాలకులు చెప్తున్న మాటలకు, ఆచరణకు పొంతనలేదేమోననిపిస్తున్నది.ధరల నియంత్రణకు కొత్త చట్టాలు చేయమని అడగడం లేదు. ఉన్న చట్టాలను అమలు చేసే సత్తా పాలకులకు లేకపోవడం, అమలుచేయాలనే చిత్తశుద్ధి అధికారగణానికి లోపించడంతో పరిస్థితి అంతకంతకు దిగజారిపోతున్నది. పెరుగుతున్న ధరలపై ఉక్కుపాదం మోపుతాం,నల్లబజారు వ్యాపారులపై ఎస్మాచట్టాన్ని కూడా ప్రయోగించడానికి వెనుకాడం అని పాలకులు చేస్తున్న ప్రగల్బాలు చూసి సామాన్యులు సైతం ముక్కునవేలు వేసుకుంటున్నారు. ఇప్పుడేకాదు అటు కేంద్రంలోనూ, ఇటు రాష్ట్రాల్లోనూ ఏ పార్టీ అధికారంలో ఉన్నా అక్రమ నిల్వలు చేసేవారిపై చర్యలు తీసుకొని జైళ్లకు పంపుతామని, ధరలను నియంత్రిస్తామని చెప్పడం రివాజుగా మారిపోయింది. కానీ రానురాను నల్లబజారు వ్యాపారులకు, ఇటు ఇష్టానుసారంగా ధరలను పెంచుతున్న మరికొందరి వ్యాపారులకు భయభక్తులు సన్నగిల్లుతున్నాయి.గతంలో ప్రభుత్వమన్నా, అందులో పనిచేసే అధికారులన్నా గజగజలాడిన సందర్భాలు కోకొల్లలు.కానీ ఇప్పుడు నల్లబజారు వ్యాపారుల అక్రమాలపై కనీస చట్టప్రకారం చర్యలు తీసుకునేందుకు కూడా అధికారులు సాహసం చేయలేకపోతున్నారు. అందుకే పాలకుల అరుపులు, హెచ్చరికలే తప్పచర్యలు నామమాత్రంగా మిగిలిపోతున్నాయి. ఇందుకు ప్రధాన కారణం రాజకీయాల్లో కీలకపాత్ర వహిస్తున్న కొందరు పెద్దలు ఈ అక్రమ వ్యాపారులతో మమేకం కావడం, కొన్ని ప్రాంతాల్లో నాయకులే వారి బంధుమిత్రుల పేరుతో వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. పెట్రోలు బంక్‌లనే తీసుకుందాం. ఏ నాయకుడికి చెందినవో ఆయా ప్రాంతాల ప్రజలు బహిరం గంగానే చెప్తారు. లాభసాటిగా ఉండే దాదాపు అన్ని వ్యాపారాల్లో ఇదే పరిస్థితి ఉంది. ఇదేమీ కొత్త కాకపోయినా ఇప్పటికిప్పుడు పుట్టకపోయినా ఈ సంప్రదాయం రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగిస్తున్నది. వాస్తవంగా చూస్తే రాజకీయమే వ్యాపకంగా జీవనం సాగించేవారి సంఖ్యక్రమేపీ తగ్గిపోతున్నది. మరొక మాటలోచెప్పాలంటే దుర్భిణి పెట్టి వెతికినా అలాంటి వారు దొరక కపోవచ్చునేమో. డబ్బు సంపాదనే ధ్యేయంగా మారిపోతున్నది. ఎన్నికలు కూడా అలాగే రూపాంతరం చెందుతున్నాయి. ఏ ఎన్నికలైనా తీసుకోండి నిబంధనల ప్రకారం ఎంత వెచ్చించాలి? వాస్త వంగా ఎంత వెచ్చిస్తున్నారో చూస్తే విస్తుపోవాల్సిందే. ఎన్నికల్లో చందాలరూపంలో కొందరు దళారులు నాయకులకు అందించడం, ఆ తర్వాత అవి రాబట్టుకోవడం కోసం ఇష్టానుసారంగా ధరలను పెంచుకోవడం పరిపాటి అయింది. చివరకు ఈ భారమంతా ప్రజలపై పడుతుందనేది కాదనలేని వాస్తవం. రెండేళ్లలోగా సాధారణ ఎన్నికలు రాబోతున్నాయి. ఇప్పటినుంచే కొందరు నేతలు నిధులు సమకూర్చుకునే వేటలో ఉన్నారు.అందుకే ఎన్నికేకలు పెట్టినా, మరెన్ని హెచ్చరికలు చేసినా తమను ఏమీ చేయలేవని, కావడి ఎన్ని వంకర్లు తిరిగినా చివరకు ఇంటికి చేరకతప్పదన్నట్లు ఎన్నికల నాటికి నిధులకోసం తమవద్దకు రాకతప్పదని కొందరు వ్యాపారుల ధీమా. ఇక ద్రవ్యోల్బణంతోపాటు మార్కెట్ మాయాజాలం, జిఎస్టీ విధానం,అన్నీకలిపి నిత్యావసర వస్తువుల ధరలు సైతం సామాన్యుడు అందుకోలేనంతగాపెరిగిపోతున్నాయి.ఇలాంటి పరిస్థితుల్లో ప్రజాపంపిణీ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేస్తే, చేయించగలిగితే కొంతవరకైనా వినియోగదారులకు కష్టాలు తగ్గే అవకాశం ఉండేది. కానీ ఆ వ్యవస్థ విఫలంకావడంతోనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. తాజాగా బియ్యంరేట్లు గతవారం రోజులుగా విపరీతంగా పెరిగిపోయాయి.వాస్తవంగా చూస్తే తెలుగురాష్ట్రాల్లో గత రెండు, మూడు సీజన్లుగా వరి ధాన్యం దిగుబడులు ఇబ్బడిముబ్బడిగా


## ఒక్క మాట

వచ్చాయి. నిల్వచేసుకోలేని పరిస్థి తుల్లో ప్రభుత్వాలే ఉన్నాయి. నిజంగా వాటిని దృష్టిలో ఉంచు కుంటే బియ్యం ధరలు తగ్గాలి. కానీ పెరిగిపోతున్నాయి.అయితే రైతులవద్ద ఉత్పత్తులు ఉన్నప్పుడు మాత్రం ధరలు పాతాళలోకానికి దిగజారుతున్నాయి. కానీ అవి వినియోగదారులకు అందుబాటులోకి రావడం లేదు. ఆర్థిక వెసులుబాటు ఉన్న కొందరురైతులు తప్ప రెక్కాడితేకానీ డొక్కాడని చిన్నరైతులు పొలాల్లో ఏర్పాటు చేసిన కళ్లాల నుంచే నేరుగా అమ్ముకుంటున్నారు. అసలు ప్రజాపంపిణీ వ్యవస్థను మరింత పటిష్టం చేయాల్సిన పాలకులు దాన్ని ఒక వ్యూహం ప్రకారం నీరుగారుస్తున్నారేమో ననిపిస్తున్నది. ఆ వ్యవస్థ ఆవిర్భావానికి సుదీర్ఘచరిత్ర ఉంది. పేద, బడుగువర్గాలకు నిత్యావసర వస్తువులకు సబ్సిడీ అందిస్తూనే మరోకపక్క రైతులకు గిట్టుబాటు ధర అందించే లక్ష్యంతో దాదాపుశతాబ్దం క్రితమే ఒకవ్యవస్థనుఏర్పాటు చేశారు. కాలక్రమేణా అదే ప్రజాపంపిణీ వ్యవస్థగా రూపాంతరం చెందింది. 1880లో మనదేశంలో తీవ్రక్షామం ఏర్పడి, ఆకలి తీర్చుకోవడానికి సరకులు లభించక, లభించినా కొనే ఆర్థికస్తోమత లేక ఆకలితో ప్రాణాలు వదలడం వల్ల ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం అధికారికంగా ఒక కమిటీని ఏర్పాటు చేశారు. ఆదిలో ఆ కమిటీ ఇచ్చిన నివేదికను అంతగా పట్టించుకోకపోవడం, 1943లో వచ్చిన భయంకర కరవు దేశాన్ని అతలాకుతలం చేయడంతో ఆనాటి పాలకులు అప్రమత్తమయ్యారు. ఆ క్షామంలో భారతదేశంలో అంతకుముందు ఎన్నడూలేనివిధంగా లక్షలాది మంది అసువులు బాసారు. ఒక్క బెంగాల్‌లోనే ముప్పైలక్షల మందికిపైగా ఆకలి చావులకు గురయ్యారు.దీంతో ఆందోళన చెందిన బ్రిటిష్‌పాలకులు గతంలో కమిటీచేసిన ప్రతిపాదనను బయటకుతీసి అప్పటి నుంచి ఒక నిర్దిష్ట ప్రణాళిక ప్రకారంవాటిని అమలు చేశారు. స్వాతంత్య్రం వచ్చిన తర్వాత కూడా వాటిని కొనసాగించారు. ధరలను నియంత్రించేందుకు దళారుల వ్యవస్థకు అడ్డుకట్ట వేసేందుకు, అలాగే రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసే సమయంలో తగ్గించకుండా రైతులకు ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతుధర ఇప్పించేందుకు భారత ఆహార సంస్థను ఏర్పాటు చేశారు. ఇదంతా ఒక చరిత్ర. అయినా ధరలను నియంత్రించలేకపోతున్నా రు. చట్టాల్లో కొన్ని లొసుగులు ఉండవచ్చు. వాటికంటే మించి రాజకీయ జోక్యం, అవినీతి, అధికారుల అసమర్థత వ్యవస్థనే నిర్వీర్యం చేస్తున్నది. వీటితోపాటు కేంద్ర,రాష్ట్రప్రభుత్వాల మధ్యకొరవడిన సమన్వయం కూడా ఈ వ్యవస్థను నీరుగారుస్తుందని చెప్పొచ్చు.ప్రజాపంపిణీ వ్యవస్థ కొందరికి కల్పతరువుగా మారిపోయింది. మధ్యవర్తులు లేకుండా రైతులే తమఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు అమ్ముకునే రైతుబజారు అనే సరికొత్త వ్యవస్థను ప్రవేశ పెట్టారు. శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు దళారులే రైతుల అవతారంఎత్తారు. ఇప్పుడు ఏ మార్కెట్‌కువెళ్లి పరిశీలించినా రైతులు పదిశాతం కూడా ఉండరు. ఇదంతా అధికారులకు తెలియందికాదు. తమచిన్న పొట్టకుశ్రీరామరక్ష అనుకునే అధికారుల వల్లే ఇదంతా జరుగుతున్న దనేది కాదనలేని విషయం.ఇక ధరలను ఎందుకు పెంచుతున్నారు?ఎవరు పెంచుతున్నారు? వీరిని అదుపుచేయాల్సిన అధికారులు ఎవరు? ఎక్కడ ఉంటారు? సామాన్యులకు తెలియదు. అసలు ఫిర్యాదులు ఎవరికిచేయాలో తెలియని విచిత్ర పరిస్థితులు నెలకొన్నాయి.ధరలు అదుపు తప్పడానికి ఇలాంటి కారణాలు ఇంకెన్నో ఉన్నాయి. దీనికితోడు కేంద్ర ప్రభుత్వం ఇష్టా నుసారంగా పెంచిన పెట్రోలు,డీజిల్ ధరలు కూడా గోరుచుట్టుపై రోకలిపోటుగా తయారవుతున్నది.వ్యవసాయ రంగంతోసహా అన్నిరంగాలపై ఈ పెంపు తీవ్రప్రభావాన్ని చూపుతున్నది. ఇక కల్తీ గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదేమో. మొత్తం మీద అన్నిరకాల నిత్యా వసర వస్తువులు, కూరగాయలతోపాటు నిర్మాణరంగంపై కూడా ఈ ప్రభావం కన్పడుతున్నది. చివరిగా ఒక్కమాట వ్యాపారులు లాభాలకోసమే వ్యాపారాలు చేస్తున్నారనేది వాస్తవం. కమిషన్‌ల కోసమే కొందరు దళారులు ఉన్నారనేదికూడా నిజం. అలా వ్యవ హరిస్తేవారిని పెద్దగా తప్పుపట్టలేం. కానీ ప్రజాసంక్షేమమే ధ్యేయ మని చెప్పి ప్రజల ఓట్లతో పదవుల కెక్కి ప్రజలు కట్టే పన్నులతో సర్వ సౌఖ్యాలను అనుభవిస్తూ ప్రజా నాయకులమని చెప్పుకుం టున్న నేతలు ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకుంటే వారికే అర్థమవుతుంది.అలాగే ప్రజలసొమ్మును నెలనెలా జీతభత్యాల రూపంలో తీసుకుంటున్న అధికారగణం కూడా ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఇదేదో విమర్శల కోసం రాయడంలేదు. ధరలు అదుపు తప్పడానికి ఎవరి పాత్ర ఎంతో అద్దం పెట్టే ప్రయత్నమే ఇది. ●

# ప్రత్యేక హోదాకు మంగళం!

కనుమ ఎల్లారెడ్డి

ఆంధ్రప్రదేశ్ విడిపోయినప్పుడు రాష్ట్రాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని ఎన్నో కాకమ్మకబుర్లు చెప్పింది కేంద్రప్రభుత్వం. చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో హోదా కోసం తీవ్రంగా శ్రమించారు. అయితే తర్వాత సింహావలోకనం చేసుకుని ప్రత్యేక ప్యాకేజికి ఇష్టం లేకున్నా,రాష్ట్ర ప్రయోజనం కోసం అయిష్టంగానే ఒప్పుకున్నాడు. ఏనాటికైనా ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా తీసుకురావాలి అనే విషయం తెలుగుదేశం పార్టీ వర్గీయులలో ఉన్నా అది కార్యరూపం దాల్చడం లేదు. ఈ దిశలో అప్పటి ప్రతిపక్ష పార్టీ మేము అధికారంలోకి వస్తే కేంద్రం మెడలు వంచి రాష్ట్రానికి ప్రత్యేక హోదా తీసుకువస్తామని బీరాలు పలికింది. అదే విధంగా ఎన్నికల్లో వై.యస్.ఆర్.సిపి ఘన విజయం సాధించింది. 151 ఎమ్మెల్యేలు, 22 పార్లమెంట్ స్థానాలు గెలిచినా అది ప్రత్యేకహోదా విషయం మరచినట్లు ఉంది. ప్రత్యేక హోదా విషయంలో ముఖ్యమంత్రి మాటతప్పాడు. మడమతప్పారు. ఆయన చెప్పిన దానికి ఏమాత్రం పొంతన లేదు. ఉట్టినే శాలువలు కప్పుకోవడం, ఏవైనా అందమైన ప్రతిమలు, బొకేలు ఇవ్వడం సంప్రదాయంగా మారింది. ముఖ్యమంత్రి వెళ్లిన ప్రతిసారి ఇదే జరుగుతోంది. కేంద్ర నాయకులు కాని,కేంద్ర మంత్రులు కాని రాష్ట్ర పర్యటనకు వచ్చినప్పుడు కూడా ఇదే తంతు జరుగుతోంది. ఈ విషయంలో ముఖ్యమంత్రి ఆయన అనుచరులు ఏమి చేస్తున్నారో అర్థంకావడం లేదు. రాష్ట్రం ప్రస్తుతం తీవ్ర




అప్పుల ఊబిలో కూరుకుపోయింది. ముఖ్యమంత్రి అసెంబ్లీలో మాట్లాడే మాటలకు ఆయన అనుచరులు బల్లలు చరచడం తప్పా మరేమీ లేదు. హోదా విషయంలో పూర్తిగా మాట, మడమతిప్పారు. మంత్రులు ఎవ్వరూ ముఖ్యమంత్రిపై ఒత్తిడి చేయడం లేదు. ఒక్క ప్రతిపక్షం తప్పితే హోదా విషయం ఎవ్వరూ ప్రశ్నించడం లేదు. అప్పటి ఆయన మాట ఏమైంది? ప్రతిపక్షం హోదాలో ఉన్నప్పుడు ఒకమాట, తీరా గెలిచిన తర్వాత అసలు కేంద్రాన్ని ఏమి అనలేని నిస్సహాయస్థితి. ఈ దిశలో రాష్ట్రపతి ఎన్నికలు వచ్చినప్పుడు వైఎస్సార్సీపీ హోదావిషయం ప్రస్తావించక మద్దతు ఎందుకు ప్రకటించింది? హోదా ఎందుకు అడగలేదు? ఇదే మంచి సమయం అని అందరూ ఊహించారు. కానీ ముఖ్యమంత్రి అవేమీ పట్టించుకోక కేసుల విషయం ప్రస్తావించాడేమో అనే అనుమానాలు రేకెత్తుతున్నాయి. లేకపోతే అందివచ్చిన అవకాశం చేజేతులా పాడు కేసుకున్నారు.ఎన్ని ఇబ్బందులు ఎదురైనా కేంద్రంపై ఒత్తిడి తెచ్చిహోదా తీసుకువస్తాం అని ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి ఇప్పుడు గమ్మున ఉంటున్నారు. ఇదే ముఖ్యమంత్రికి అపప్రద తీసుకువచ్చింది. ఇక ఒకటి, రెండు సంవత్సరాలలో ఎన్నికలు వచ్చే సమయం. ఈ ఐదేళ్లలో ప్రత్యేక హోదా విషయం ఏమి చేశారు అని రాష్ట్ర ప్రజలు అడిగితే సరైన సమాధానం చెప్పలేని స్థితిలో నాయకులు ఉన్నారు. ప్రత్యేక హోదా ఎప్పటికీరాదు. ఈ విషయం ముఖ్యమంత్రికి, మంత్రులకు, ఆ పార్టీ నాయకులకు తెలుసు. కేవలం ప్రజల మనస్సు దోచుకోవడానికి ఆ పార్టీ ఇంతకాలం నాటకం ఆడింది. కనుక వైఎస్సారసీపీ తన తప్పులను తెలుసుకొని ప్రత్యేకహోదా విషయంపై దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించాలి. ●

# ఉచితాలతో ఖజానాలు ఖాళీ!

రావుశ్రీ

పంతొమ్మిది వందల అరవై సంవత్సరంలో మనదేశంలో మొట్టమొదటిసారిగా ఉచిత పథకాలకు తెరదీసిన రాష్ట్రం తమిళనాడు. ఒక రూపాయికి కిలో బియ్యం పథకాన్ని అన్నాదొరై ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అప్పటి నుంచి ప్రారంభమైన ఈ ఉచితాలు నేడు మరింతగా వరద ఉధృతిలా మారి, అటు కేంద్రప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు మరల అధికారం నిలబెట్టుకోవడం కోసం ముఖ్య ఆయువుపట్టులా మారి, బడ్జెట్లో కేటాయింపులు మరచి, ఆదాయానికి మించి అప్పులు చేసి అమలు చేసే పరిస్థితి నెలకొంది. ఎంతటి బలమైన రాష్ట్ర ఖజానాలైనా పైసలు లేని గల్లాపెట్టెలుగా మారుతున్నాయి. దిన దినం అప్పులకైఆర్థిక మంత్రులు వివిధ బ్యాంకులు, కేంద్ర ప్రభుత్వం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. బాండ్లు వేలం వేయడం ద్వారా నిధులు సమీకరణ చేసుకుంటూ కాలాన్ని గడుపుతున్నారు. అవసరతలో ఉన్న బడుగు బలహీన వర్గాలకు, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి, దివ్యాంగులకు సంక్షేమ పథకాలు, రాయితీలు ప్రోత్సాహకాలు ఇవ్వడం సమంజసం. సమాజంలో ఆర్థిక అవసమానతలను రూపుమాపడానికి ఒక సాధనం ఈ ఉచిత పథకాలు. కానీ 90వ దశకం నుంచి ఉచిత పథకాలు అమలు గీత దాటి, ఓటు రాబట్టకునే మార్గంగా, ఓటర్లను ప్రభావితం చేసే ప్రలోభాలుగా మారి ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక అరాచకత్వానికి ప్రతీకగా మారుతుంది. అధిక వడ్డీలు భారంతో,రాబడికి మించి అనుత్పాదక వ్యయంతో దాదాపు అన్ని రాష్ట్రాలు, ఆమాటకొస్తే కేంద్ర ప్రభుత్వం కూడా సతమతం అవుతున్నాయి. దీనితో ఇటీవల సాక్షాత్తూ సుప్రీంకోర్టు ఈఉచిత పథకాలపై ఈ పథకాల లాభనష్టాలు తేల్చడానికి ఒక కమిటీని కూడా ఏర్పాటు చేసింది. ఎన్నికల సంఘం కేవలం ఎన్నికలు నిర్వహించి, ఫలితాలు ప్రకటనలతో తన పాత్ర ముగించుకొని ఉండటంతో దేశ సుప్రీంకోర్టు ఈ వ్యవహారంలో తల దూర్చే పరిస్థితి ఏర్పడింది. ఇటీవల ప్రధానమంత్రి నరేంద్రమోడీ కూడా ఉచిత పథకాల పట్ల అప్రమత్తంగా ఉండాలి అని పలు రాష్ట్ర ప్రభుత్వాలకు సూచన చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇటీవల పంజాబ్‌లో అధికారంలోకి వచ్చిన 'ఆప్' ప్రభుత్వం విజయ రహస్యం కేవలం ఉచిత పథకాలు ప్రకటనలే అని గ్రహించాలి. వీరు ఇచ్చిన ఉచిత పథకాలు అమలు చేయాలంటే ప్రతీ నెలా 12 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయాలి. ఈ ప్రభుత్వానికి వచ్చే ఆదాయానికి, ఖర్చులకు పొంతన లేదు. సరికదా. రాబోయే గుజరాత్ ఎన్నికలలో గెలిచేందుకు 'ఆప్' ఉచిత పథకాలతో గాలం వేస్తోంది. ఉచిత కరెంటు పథకం




ముందుగానే ప్రకటన చేయడం గమనార్హం. పశ్చిమబెంగాల్, తమిళనాడు, మన ఉభయ తెలుగు రాష్ట్రాలు ఈ ఉచిత పథకాలు అమలు కోసం అప్పుల ఊబిలో కూరుకుపోయి ఉన్నాయి.ఒకటవ తేదీన ఉద్యోగులకు జీతాలు, పెన్షన్లు, ఇతర ఆర్థిక చెల్లింపులు ఇవ్వడానికి పైసలు లేని పరిస్థితి. సంవత్సరాల తరబడి పదవీ విరమణ చేసిన వారికి చెల్లించవలసిన సొమ్ములు ఇవ్వలేని పరిస్థితి నెలకొంది. ఉచిత పథకాలు అమలుపై సీరియస్‌గా దృష్టి కేంద్రీకరించాలి అని 'తుషార్ మెహతా' పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీఆర్ 1993లో రెండు రూపాయలకు కిలో బియ్యం, తదుపరి ఉచిత విద్యుత్ పథకం ద్వారా రాజశేఖర్‌రెడ్డి, ప్రస్తుత ప్రభుత్వం ఉచిత పథకాలు ద్వారా గద్దెనెక్కి పాలన సాగిస్తున్నారు. అఖిలేష్ యాదవ్ ఉత్తరప్రదేశ్‌లో గతంలో సైకిళ్లు, ల్యాప్‌టాప్ పథకాల ద్వారా, తమిళనాడులో గతంలో జయలలిత వైఫై, స్కూటర్ పంపిణీ, అన్నా క్యాంటైన్ ద్వారా, 1997లో పంజాబ్‌లో ఉచితవిద్యుత్ పథకం ద్వారా అధికారం చేపట్టిన ఘటనలు మనం చూడవచ్చు. నిరుద్యోగులకు భృతి, పెన్షన్, మొబైల్స్ సరఫరా, ఉచిత డేటా, తీర్థయాత్ర సౌకర్యాలు అలా అనేక పథకాలు ఒకరికి మించి ఒకరు, వివిధ రాష్ట్రాల్లో ప్రకటిస్తూ అధికారంలోకి వచ్చి, వాటిని అమలు చేయడానికి అభివృద్ధి పనులు పక్కనపెట్టి, వచ్చే రాబడి అంతా ఉచిత పథకాలు అమలుకే ఖర్చు చేయడం జరుగుతుంది. దీంతో పరిశ్రమలు నిర్మాణాలు మూలనపడ్డాయి. కనీసం రోడ్లు వేయలేకపోతున్నారు. విద్యాలయాల్లో ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయలేకపోతున్నారు. గ్రంథాలయాలు, లేబరేటరీలకు తగిన నిధులు లేక, చదువులు పూర్తి అయినా నైపుణ్యాలు లేని విద్యార్థులుగా బయటకు వస్తున్నారు. అందుచేతనే సరైన ఉపాధి అవకాశాలు లేని నిరుద్యోగం పెరుగుతుంది. ఇంకా విచిత్రం ఏమిటంటే కొన్ని రాష్ట్రాలు కేవలం మద్యం మీదవచ్చే రాబడిమీదనే ఆధారపడి ఉండుట గమనార్హం. అనగా ప్రజలను మత్తులకు బానిసలు చేస్తున్నారు. ఇక భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎలా నిలబడతారు అనేది ప్రశ్న. అధిక రాబడి కోసం పన్నులు, సెస్‌భారాలు ప్రజలపై మోపుతూ నడ్డి విరిచే కార్యక్రమం చేపట్టారు. కనీసం ప్రభుత్వ ఆస్పత్రిలో సరైన మందులు, పరీక్ష యంత్రాంగం లేకపోవడం శోచనీయం. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగాఅనేక పోస్టులు, వైద్యులు కొరత వెంటాడుతూనే ఉంది. అభివృద్ధిపై సరైన దృష్టిపెట్టలేక, గద్దెనెక్కిన ఐదు సంవత్సరాలు ఎన్నికల వాగ్దానాలు, ఉచిత పథకాలు అమలు చేస్తున్నారు. మరలా అధికారం నిలబెట్టుకోవడం కోసమే ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో అసలు సుస్థిర అభివృద్ధి అటకెక్కింది. ఇకనైనా ప్రజలు, యువత వాస్తవాలు గ్రహించాలి. భవిష్యత్తులో విద్య, వైద్యం అందుబాటులో ఉండటానికి, చదువుకున్న యువతకు శాశ్వత ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే పార్టీలను అధికారంలోకి వచ్చే విధంగా తమ ఓటు ద్వారా మంచి సంకేతం ఇవ్వడం ద్వారానే అనుచిత ఉచితాలకు స్వస్తి పలికే వారిగా చరిత్రలో సుస్థిర స్థానంపొందాలి. అదే నిజమైన శాశ్వత సుస్థిర అభివృద్ధిఅని అందరూ గ్రహించాలి. ●

# ప్రజావాక్కు



## ఆజ్యం పోస్తున్న అగ్రరాజ్యం

**అమెరికా** ప్రతినిధుల సభ స్పీకర్‌నాన్సీపెలోసీ తైవాన్ పర్యటన ఆసియాలో ఉద్రిక్తత పెంచే చర్య. ఉద్దేశ్యపూర్వకంగా చేపట్టిన విహారయాత్ర లాంటి వివాద యాత్ర. చైనాని రెచ్చగొట్టడమే ఈ యాత్ర ఉద్దేశ్యం తప్పించి తైవాన్‌కి ఏదో మేలుచేద్దామన్న తలంపుకాదు. ఎందుకంటే తైవాన్‌ని ఒక స్వతంత్ర దేశంగా అమెరికాకానీ,ఐక్యరాజ్యసమితి కానీగుర్తించడంలేదు. భారత్‌తో సహా ప్రపంచదేశాలన్నీ పదమూడు చిన్నదేశాలుమినహా దాన్ని చైనాలో అంతర్భాగంగానే గుర్తిస్తున్నాయి. ఈ మధ్యకాలంలో తైవాన్‌కి చైనాకి నడుమ ఉద్రిక్త వాతావరణ ఏర్పడింది. తైవాన్ పట్ల అమెరికా అత్యుత్సాహం చూపడం చైనాకి సహజంగానే ఇష్టంలేదు. ఇప్పుడెంత వారిస్తున్నా పెలోసీ అక్కడ పర్యటించడం చైనాని కవ్వించడమే అయింది. ప్రపంచదేశాలు ఇప్పటికే ఆర్థికమాంద్యంతో ఇబ్బందిపడుతుండగా అగ్రరాజ్యాలు బాధ్యతారహితంగా ప్రవర్తించి చలి కాచుకోవడమే నేటి విషాదం.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## తూకాల్లో ఆగని మోసాలు

**మార్కెట్లో** ఏ వస్తువు కొనుగోలు చేసినా నిర్ణీత బరువు, ధర ఉండాలి.కానీ తక్కువ తూకాలు,అధికధరల తంతు అన్నిచోట్లా సాగుతుంది. నిత్యావసర వస్తువులు కొనుగోలు సమయంలో తూకాల్లో మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయి. చిల్లర దుకాణాలు, కూరగాయల షాపులు, మాంసం విక్రయ దుకాణాలు, పండ, బండ్ల దగ్గర ఈ రకమైన మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయి.కిలో బరువుకు 100నుంచి 150 గ్రాములు తక్కువగా ఉంటున్నాయి. ప్రజల్లో చైతన్యం, కొరవడడం, సంబంధితఅధికారుల తనిఖీలుమొక్కుబడిగా సాగుతుండడం కారణంగావినియోగదారులు నిట్టనిలువునా దోపిడీకి గురవుతున్నారు.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## కరవుభత్యం ప్రకటించాలి

**రాష్ట్ర** ప్రభుత్వ ఉద్యోగులకు కరవు భత్యం ప్రకటించాలి. రాష్ట్రంలో పెరుగుతూ ఉన్న ధరలకనుగుణంగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు కరవుభత్యం మంజూరుచేయాలి. నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని అంటాయి. పెరిగిన ధరలతో యేది కొనాలన్న ఇబ్బందిగా మారింది. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే డి.ఏలు కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు మంజూరు చేసినది. జూన్ 2021 నుండి రాష్ట్ర ప్రభుత్వఉద్యోగులకి మూడు డి.యేలు రావాలి. ప్రభుత్వం డి.ఏ పెంపు మీద తక్షణం నిర్ణయం తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## అప్పులు తీర్చే మార్గమేది?

**రాష్ట్ర** ప్రభుత్వం కేంద్ర రిజర్వుబ్యాంకు నిబంధనలకు విరుద్ధంగా భారీగా అప్పులు చేస్తూ వితండ వాదనలతో సమర్థించుకోవడం విడ్డూరంగా ఉంది. కేంద్రం అప్పులు చేయడం లేదా, పక్కరాష్ట్రాలకంటే తక్కువే చేస్తున్నామంటూ సమర్థించుకోవడం సరికాదు. పక్కరాష్ట్రాలు అభివృద్ధి కోసం అప్పులు చేస్తున్నారు. అప్పు తీర్చడానికి ఆదాయ వనరులను పెంచుకుంటున్నాయి. ఇక్కడ తీసుకువచ్చిన అప్పులను కొంతమేర సంక్షేమ కార్యక్రమాలకు ఖర్చుపెడుతూ మిగిలిన డబ్బులు అనుత్పాదక కార్యక్రమాలకుఖర్చుపెడుతున్నారు.మరోవైపు ప్రజలసగటు ఆదాయం తగ్గిపోతున్నది. పన్నులు పెంచినా కట్టే పరిస్థితిలేదు. ఇప్పటికే ఇప్పుడుచేసిన అప్పుతీర్చడానికి మరల అప్పుచేయవలసి వస్తున్నది. రాష్ట్రప్రభుత్వ ఆర్థిక నిర్వహణ గాడి తప్పిందని చెప్పాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## అస్తవ్యస్తమైన రెవెన్యూ వ్యవస్థ

**కెసిఆర్** రెండవసారి ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రంలోని రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తమైంది. ధరణి వెబ్‌సైట్ ప్రారంభం తర్వాత రైతుల సమస్యలు పెనంలోంచి పొయ్యిలో పడ్డటయ్యాయి. తహశీల్దార్‌లను జాయింట్ సబ్ రిజిస్ట్రార్‌లుగా ఎందుకు మార్చారో, వీఆర్వోలను ఎందుకు రద్దు చేశారో కెసిఆర్‌కేతెలియాలి. ప్రభుత్వ ఆదాయంకోసం ముఖ్యమంత్రి భూముల మార్కెట్ వ్యాల్యూ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు ఇష్టారాజ్యంగా పెంచి భూముల క్రయవిక్రయాల్ని డమాల్ అనిపించారు. గత ఐదేళ్లుగా పహానీరికార్డులు కూడా రాయకపోవడంవల్ల భూహక్కులకోసం రైతులుకోర్టులచుట్టూ తిరుగుతున్నారు. రెవెన్యూ కోర్టులు రద్దుచేయడంవల్ల జిల్లా కలెక్టర్లకు పనిభారం పెరిగింది. కేవలం ఓట్ల కోసం రైతుబంధు పథకం అమలు చేస్తున్న కెసిఆర్ ఈ పథకం వల్ల చిన్న,సన్నకారు రైతులు ఏవిధంగా నష్టపోతారో ఆలోచించడం లేదు.

-పసునూరి శ్రీనివాస్, మెట్‌పల్లి, జగిత్యాలజిల్లా

## ముందుగా చెబితే ఇబ్బంది లేదు!

**ముఖ్యమంత్రి** గారి పర్యటనల సందర్భంగా ఆయా పట్టణాల్లో దుకాణాలు మూయించడం, విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించడం,రహదారులను మూసివేయడం భద్రతా చర్యల్లోభాగంగా మారింది. ముఖ్యమంత్రి గారికి భద్రత కావల్సిందే.అయితే పోలీసుశాఖ వారు కనీసం రెండు రోజుల ముందుగా ఈ మేరకు ప్రజలకు తెలియపరిస్తే ప్రజలు కూడా తగిన ఏర్పాట్లు చేసుకుంటారు. తీర్థయాత్రలకో, విహార యాత్రలకో లేదంటే బంధువుల ఊళ్లకో పోతారు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఆర్థిక సంక్షోభం అంచున పాకిస్థాన్

**మూడునెలలపాటు దిగుమతులపై నిషేధం**

**అడుగంటిన విదేశీ కరెన్సీ ఖజానా**



**ఇస్లామాబాద్, ఆగస్టు 5:** దేశంలో పిటిఐ ఆధ్వర్యంలోని ఇమ్రాన్‌ఖాన్‌ప్రభుత్వం అనుసరించిన విధానాలవల్లనే ఇపుడు పాకిస్తాన్ ఆర్థికపరిస్థితి తీవ్ర అస్థిరతకు లోనవుతున్నదని దేశంలో విదేశీ కరెన్సీ కొరత కారణంగా వచ్చే మూడునెలలపాటు దిగుమతులపై ఆంక్షలు విధించక తప్పడంలేదని దేశ ఆర్థిక మంత్రి మిఫ్తా ఇస్మాయిల్ అన్నారు. ప్రస్తుతం దేశంలో నగదు కొరత తీవ్రంగా ఉన్నట్లు వెల్లడించారు. పాకిస్థాన్ స్టాక్ ఎక్ఛేంజి నిర్వహించిన కరాచి సదస్సులో మంత్రి ప్రసంగిస్తూ గత ప్రభుత్వం అనుసరించిన ఆర్థిక విధానాలవల్లనే ప్రస్తుత షెబాజ్‌షరీఫ్‌ప్రభుత్వం ఇబ్బందులు ఎదుర్కొంటున్నదని అన్నారు. పాకిస్థాన్‌ముస్లింలీగ్ నవాజ్ పార్టీ ప్రభుత్వంలో దేశ ఆర్థికలోటు 1600 బిలియన్ డాలర్లుగా ఉందని, గత నాలుగేళ్లలో పిటిఐ ప్రభుత్వం ఇమ్రాన్‌ఖాన్ ఆధ్వర్యంలో అదికాస్తా 3500 మిలియన్‌డాలర్లకు పెరిగిందని ఆయన అన్నారు. ఇలాంటి కరెంటుఖాతా లోటుతో ప్రపంచంలోని ఏదేశం కూడా ప్రగతిపథంలోకి వెళ్లలేదని ఆయన అన్నారు. బడ్జెట్‌లోటు పెరుగుతూ, రుణాలు కూడా 80శాతంపెరిగితే ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభా వం చూపిస్తుం దన్నారు. ఈ పరి స్థితుల్లోనే దిగుమతులను మూడు నెలల పాటు నిల తిపివేసినట్లు తెలి పారు. ఈలోపు ఒక స్పష్టమైన విధానంతో ముందుకు రాగలమని ఆర్థిక మంత్రి చెప్పారు. పాకి స్తాన్ దిగుమతుల బిల్లు గత ఏడాది 80 బిలియన్ డాలర్లుగా ఉంది. ఎగుమతులు 31 బిలియన్ డాలర్లు మాత్రమే ఉన్నాయి. దీర్ఘకాలంలో ఇది ఎంతమాత్రం వివేకమైన చర్యకాదని అన్నారు. ట్రాక్‌లోకి రాకుంటే భవిష్యత్తు మరింతగా దెబ్బతింటుందన్నారు. ప్రస్తుతం విదేశీ ఖజానాలో డాలర్లు వెనక్కిపోతున్నాయని, దీనివల్ల పాకిస్థానీ రూపీ గణనీయంగా తగ్గుతున్నట్లు తెలిపారు. అమెరికా డాలర్‌తోపోలిస్తే పాకిస్తాన్ రూపాయి 2.15శాతంగా తగ్గింది. ఇమ్రాన్ ఖాన్ ఉద్వాసనకు గురయిన తర్వాత గత ఏప్రిల్‌లో పాకిస్తాన్‌కరెన్సీ ఆల్‌టైమ్ గరిష్ఠానికి అంటే 240కి చేరింది. ఐఎంఎఫ్‌నుంచి ఆర్థికసాయం కూడా అంచనాలకు అందకుండా ఉంది. ఐఎంఎఫ్‌నుంచి ఆరుబిలియన్ డాలర్ల బెయిలౌట్ ప్యాకేజి కూడా ఇప్పటికీ స్తంభించిపోయి ఉంది. ఇందుకు సంబంధించి గత ప్రభుత్వం ఐఎంఎఫ్ నిబంధనలను ఉల్లంఘించడంవల్లనే బెయిలౌట్ ప్యాకేజి స్తంభించిందని ప్రస్తుత ప్రధాని షెహబాజ్‌షరీఫ్ ఆరోపించారు.

# నాన్సీపెలోసీ కుటుంబసభ్యులపై చైనా ఆంక్షలు



**బీజింగ్,ఆగస్టు 5:** తైవాన్‌లో అమెరికా చట్టసభల స్పీకర్ నాన్సీ పెలోసీ పర్యటించడంపై చైనా అగ్రహావేశాలు వ్యక్తంచేస్తోంది. ఇప్పటికే తైవాన్ సరిహద్దులు దాటుకుని యుద్ధవిమానాలు విన్యాసాలు చేస్తుంటే తైవాన్ జలసంధిలోకి చైనా యుద్ధనౌకలు ప్రవేశించి ఉద్రిక్తతలను రెచ్చగొడుతున్నాయి. ఈలోపు చైనా అమెరికా స్పీకర్ నాన్సీ పెలోసీపై ఆంక్షలుప్రకటించింది. అలాగే అమెరికాతో నిర్వహించదలిచిన ఎనిమిది కీలక అంశాలపై చర్చలను కూడా రద్దుచేసుకుంది. తైవాన్ చుట్టూ ఉన్న ఆరుప్రాంతాల్లో యుద్ధవిమానాలు మిలిటరీ విన్యాసాలు, యుద్ధ విమానాలు తిరిగాయి. జలసంధిగుండా కూడా ఈ ఆరు ప్రాంతాల్లో తైవాన్‌కుఇబ్బదులు కలిగించింది. ఇతర విమానసర్వీసులను భారీగా అంతరాయం కలిగించాయి. చైనా అభ్యంతరాలను పక్కనపెట్టి నాన్సీ పెలోసీ తైవాన్‌లోపర్యటించారని, ఇది కేవలం రెచ్చగొట్టే చర్యల్లో భాగమేనని బీజింగ్ యంత్రాంగం ప్రకటించింది. దీనిపై చైనా పెలోసీపైనా ఆమె కుటుంబసభ్యులపైనా చైనా చట్టాలను అనుసరించి ఆంక్షలు విధించనున్నట్లు ప్రకటించింది. అయితే ఏవిధమైన ఆంక్షలు విధిస్తున్నది మాత్రం ప్రకటించలేదు. ఈ పర్యటన చైనా అమెరికా సంబంధాలను దెబ్బతీసేదిగా ఉందని చైనా ఆరోపించింది. అయితే అమెరికా కూడా వాషింగ్టన్‌లోని చైనా రాయబారి క్విన్‌గాంగ్‌ను పిలిపించి చైనా మిలిటరీ విన్యాసాలపై తీవ్ర నిరసన అభ్యంతరాలను తెలియజేసింది. తైవాన్ తీరానికి 12 నాటికల్‌మైళ్లదూరంలో విన్యాసాలుచేయడం తీవ్ర అభ్యంతరకరమని వెల్లడించింది. ఇందుకు ప్రతిగా చైనా కూడా మూడు కీలక ద్వైపాక్షిక మిలిటరీ చర్చలు, మరో ఐదు కీలక అంశాలపై చర్చలను రద్దుచేస్తున్నట్లుప్రకటించింది. వాతావరణ మార్పులపై ద్వైపాక్షిక చర్చలను కూడా సస్పెండ్‌చేసినట్లు వెల్లడించింది. అలాగే అక్రమ వలసలను అరికట్టి అక్రమంగా ప్రవేశించినవారిని తిరిగి అప్పగించేప్రక్రియపై జరిగే చర్చలను కూడా నిలిపివేసింది. నేరాలకు సంబంధించిన అంశాలు, సరిహద్దు నేరాలు, మత్తుపదార్థాల రవాణాకు సంబంధించిన అంశాలపై నిర్వహించే చర్చలనుకూడా నిలిపివేస్తున్నట్లుప్రకటించింది. తైవాన్‌లో గడచిన 25 ఏళ్లలో మొట్టమొదటిసారి తమ అభ్యంతరాలను పక్కనపెట్టి అమెరికా అత్యున్నత ప్రతినిధి పర్యటించారని, చైనా భూభాగం కిందకు వచ్చే తైవాన్‌లో తమ ఆమోదం లేకుండాపర్యటించడం అంతర్జాతీయ ఒప్పందాలను ఉల్లంఘించడమేనని చైనా వాదిస్తోంది. అందుకుప్రతిగానే తైవాన్‌పై ఇపుడు మాస్‌డ్రిల్స్ నిర్వహిస్తోంది. యుద్ధనౌకలు జలసంధిని దాటుకుని వచ్చాయి. భవిష్యత్తులోకూడా ఈ జలసంధిలో విదేశీ యుద్ధనౌకలు స్తంభింపచేసే అవకాశం లేకపోలేదని భవిష్యత్తులో వివాదాలు మరింత జటిలం అవుతాయని అంతర్జాతీయ నిపుణులు అంచనాలువేస్తున్నారు.

# ట్రాక్టరెక్కి సాగుచేస్తే ఊరికి అరిష్టమన్న పెద్దలు

**పంచాయతీపెట్టి జరిమానా, క్షమాపణలు కోరిన గ్రామస్తులు**

**ససేమిరా వీల్లేదన్న యువతి**

**కొత్తపద్ధతుల్లో సాగుతో లాభాల దిగుబడి**



**రాంచి,ఆగస్టు 5:** కుటుంబాని పోషించేందుకు ట్రాక్టర్‌నడుపుతూ పొలం పనులుచేస్తున్న యువతిపై గ్రామస్తులు కక్ష కట్టారు. మగరాయుడిలా ఆమెట్రాక్టర్ నడుపుతుండటాన్ని చూసి జీర్ణించుకోలేకపోయారు. పంచాయితీపెట్టి మరీ బాలికకు జరిమానా విధించారు. అది చెల్లించకుంటే గ్రామంనుంచి బహిష్కరిస్తామని హెచ్చరించారు. అయితే పంచాయతీ ఆదేశాలకు యువతి బెదిరిపోలేదు. జార్ఖండ్‌లోని గుమ్లాజిల్లా సిసాయి బ్లాక్‌లోని దహుటోలి గ్రామంలో ఈసంఘటన జరిగింది. పంచాయతీ ఆదేశాలను తోసిపుచ్చిన యువతిపేరు మంజు ఒరాన్, గుమ్లాలోని కార్తీక్ ఒరాన్ కాలేజీలో బిఎ పార్ట్‌వన్ చదువుతోంది. ఆమె తల్లితండ్రులు రైతులు. వారి కుటుంబానికి ఆరెకరాల సాగుభూమి ఉంది. కొన్నేళ్లుగా సాంప్రదాయ పద్ధతిలో సాగుచేస్తున్న వీరికి నీటిపారుదల సౌకర్యాలు, సరికొత్త వ్యవసాయ పద్ధతులపై అవగాహనలేదు. దీనితో మంజూ సాంకేతిక సాయంతో వ్యవసాయం చేయాలనినిర్ణయించుకుంది. ఈ క్రమంలో రెండేళ్లక్రితం గ్రామంలో మరో పదెకరాలబూమిని ఆకుటుంబం కౌలుకు తీసుకుంది. వరి, మొక్కజొన్న, టమోటా, బంగాళాదుంప తదితర పంటలసాగులో మంచి ఫలితాలురావడంతో మంజు ఈ ఏడాది వ్యవసాయంకోసం పాతట్రాక్టర్‌కొనుగోలుచేసింది. మంజు స్వయంగా ఆట్రాక్టర్ దునున్నతూ వ్యవసాయం చేస్తోంది. ఇప్పటివరకూ గ్రామంలో మరే ఇతర మహిళా ఇలా చేయలేదు. ఇది చూసి గ్రామస్థులు విస్తుపోయారు. సరికొత్తపద్ధతుల్లో సాగుప్రారంభించిన మంజూనుచూసిన గ్రామస్థులు జీర్ణించుకోలేక పంచాయతీ పెట్టారు. ఇప్పటివరకూ ఎవరూ చేయనిపనిని మంజూచేసిందని ఇది గ్రామానికి విపత్తును తెచ్చిపెడుతుందని, కరవు, అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందని గ్రామస్థులు ఏకరువుపెట్టారు. కట్టుబాట్లు ఉల్లంఘించి ట్రాక్టరెక్కి పొలం దున్నినందుకు జరిమానా విధించిన పంచాయతీ క్షమాపణలు చెప్పాలని ఆదేశించింది. అలాచేయకపోతే సాంఘిక బహిష్కరణ తప్పదని హెచ్చరించింది. మంజూ ఎంతమాత్రం బెదిరిపోలేదు. ప్రగతిశీలరైతుగానే ఉంటానని చెప్పింది. భూమిని సాగుచేయడం నేరం ఎందుకవుతుందని ప్రశ్నించింది. తనకు వ్యతిరేకంగా తీర్పు ఇచ్చినవారి గురించి ఆలోచించాల్సిన అవసరం లేదని, తన పనితాను చేసుకుంటూనే ఉంటానని తేల్చిచెప్పింది. మంజు నిర్ణయాన్ని అందరూ స్వాగతించారు.

# ఉధంపూర్‌లో డ్రగ్స్ రాకెట్

## రూ.1.91 కోట్ల నగదు స్వాధీనం

**శ్రీనగర్, ఆగస్టు 5:** ఉధంపూర్‌లో డ్రగ్స్ రాకెట్‌ను జమ్ముకశ్మీర్ పోలీసులు ఛేదించారు. భారీ మొత్తంగా నగదుతో పాటు డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు నార్కోటిక్స్ అధికారులు శుక్రవారం తెలిపారు. వివరాల ప్రకారం, ఉధంపూంలోని పెట్రోల్ బంక్ వద్ద ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతున్నారు. పెట్రోలింగ్‌లో ఉన్న ఉధంపూర్ పోలీసులు వారి దగ్గరికి వెళ్లేందుకు ప్రయత్నించగా, అందులో ప్రధాన నిందితుడు రోడ్డుపై పారిపోవడానికి యత్నించాడు. దీంతో అతడిని గుర్తు తెలియని ఓ వాహనం ఢీకొట్టింది. క్షతగాత్రుడిని ఆస్పత్రికి తరలించగా, మార్గమధ్యలోనే మరణించినట్లు వైద్యులు తెలిపారు. ఈ క్రమంలో మరో వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారు ప్రయాణిస్తున్న వాహనాన్ని తనిఖీ చేయగా భారీ మొత్తంలో నగదు బయటపడింది. 250 గ్రాముల హెరాయిన్, రూ.1.91 కోట్ల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మృతుడు ఉత్తర కశ్మీర్‌లోని కుప్వారా జిల్లాకు చెందిన ముఖ్తియార్ అహ్మద్, మరో వ్యక్తి పంజాబ్‌లోని తరుణ్ పఖోపూర్‌కు చెందిన జగ్తార్ సింగ్‌గా పోలీసులు గుర్తించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 20,551, మృతులు 70

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,41,07,588

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్‌ఆగస్టు5:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 20,551 కేసులు నమోదయ్యాయి. 70 మంది మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,41,07,588కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,34,45,624మంది కోలుకోగా 1,35,363మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,26,600కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.50 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 80,53,965కి చేరగా,78,93,764మంది వరకు కోలుకున్నారు.1,48,124మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 67,26,281కి చేరింది.అందులో 66,43,401మంది కోలుకున్నారు.70,536మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,14,514కి చేరింది.అందులో 39,63,294మంది కోలుకున్నారు.40,153మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,49,406కి చేరింది.అందులో 35,00,386మంది కోలుకున్నారు.38,033మంది మరణించారు.

# తైవాన్‌కు వెళ్లకుండా మమ్మల్ని ఆపడం చైనా తరం కాదు: పెలోసీ

**టోక్యో, ఆగస్టు 5:** చైనా హెచ్చరికలు బేఖాతరు చేస్తూ తైవాన్ పర్యటనను విజయవంతంగా ముగించిన అమెరికా ప్రతినిధుల సభ స్పీకర్ నాన్సీ పెలోసీ మరోసారి చైనాకు గట్టి కౌంటర్ ఇచ్చారు. అమెరికా అధికారులను తైవాన్‌కు వెళ్లకుండా చైనా అడ్డుకోలేదన్నారు. ఆ దేశాన్ని ఏకాకి చేస్తానంటే తాము చూస్తూ ఊరు కోబోమన్నారు. ప్రస్తుతం జపాన్ పర్యటనలో ఉన్న నాన్సీ పెలోసీ, టోక్యోలో విలేకరులతో మాట్లాడుతూ, తైవాన్‌ను ఒంటరి చేయాలని చైనా తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఇటీవల ఆ ద్వీప దేశాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థలో చేరకుండా అడ్డుకుంది. తైవాన్ దేశస్థులు ఎక్కడికీ వెళ్లకుండా, ఎందులోనూ పాల్గొనకుండా వారు అడ్డుకోగలరేమో, కానీ మమ్మల్ని అక్కడకు వెళ్లకుండా అడ్డుకోలేరు. నా పర్యటనతో ద్వీప దేశంలో యథాతథ స్థితిని మార్చాలన్న ఉద్దేశం నాకు లేదు. కానీ అక్కడ శాంతియుత పరిస్థితులు నెలకొనాలన్నదే మా ప్రయత్నం అని పెలోసీ చెప్పుకొచ్చారు. చైనా హెచ్చరికలను పట్టించుకోకుండా పెలోసీ తైవాన్‌లో పర్యటించడంతో చైనా ప్రతీకార చర్యలకు పాల్పడింది. తైవాన్‌పై ఆర్థికపరమైన ఆంక్షలు విధించడంతోపాటు గురువారం నుంచి ఆ ద్వీపదేశం చుట్టూ భారీ సైనిక విన్యాసాలు ప్రారంభించారు. చైనా డ్రిల్స్ కారణంగా అనేక విమానాలు దారిమళ్లించుకోవాల్సి వచ్చింది. కాగా ఈ పరిణామాలపై అమెరికా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. చైనాది పూర్తిగా రెచ్చగొట్టే చర్యేనని అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ అన్నారు. ఆసియా పర్యటనలో భాగంగా నాన్సీ పెలోసీ గత మంగళవారం తన బృందంతో కలిసి తైవాన్ రాజధాని తైపేలో పర్యటించిన విషయం విదితమే. అయితే తైవాన్ తమ భూభగమే అని చెబుతూ వస్తోన్న చైనా, ఈ పర్యటనపై ముందు నుంచీ ఆగ్రహం వ్యక్తం చేస్తూనేఉంది.

# రష్యా అబ్బాయి.. ఉక్రెయిన్ అమ్మాయి


## హిమాచల్‌ప్రదేశ్‌లో సంప్రదాయ వివాహం



**సిమ్లా,ఆగస్టు 5:** రష్యా ఉక్రెయిన్‌లమధ్య కొన్నేళ్లుగా పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేపరిస్థితి. ఆరునెలలక్రితం రష్యాదాడులు ఉక్రెయిన్‌ప్రతి దాడులతోమొదలైన యుద్ధం ప్రపంచ వ్యాప్తంగా కలకలం రేపుతోంది. రష్యా ఉక్రెయిన్ ఇలా వార్‌లో ఉండగానే ఆదేశాలకు చెందిన యువకుడు, యువతి మాత్రం ప్రేమలో పడ్డారు. విద్వేషాలకు ప్రేమ అతీతమంటూ రష్యాకు చెందిన అబ్బాయి, ఉక్రెయిన్‌కు చెందిన అమ్మాయి పెళ్లితో ఒకటయ్యారు. అదికూడా మనదేశంలో హిందూ సాంప్రదాయపద్ధతిలో వారు పెళ్లిచేసుకోవడం ఆసక్తికలిగించే అంశం. ఈ పెళ్లికి సంబంధించిన విడియోలు, ఫోటోలు సోషల్‌మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. రష్యాకు చెందిన సెర్జెయ్ నొవికోవ్, ఉక్రెయిన్‌కు చెందిన ఎలోనా బ్రమోకా ఇద్దరూ ఉద్యోగాల నిమిత్తం కొన్నాళ్లు ఇజ్రాయిల్‌లో ఉన్నారు. ఆ సమయంలోనే వారిమధ్య ప్రేమ చిగురించింది. ఇటీవలే వారు హిమాచల్‌ప్రదేశ్‌లోని ధర్మశాలకు వచ్చారు. కొంతకాలంనుంచి అక్కడే ఉంటున్నారు. ఈ క్రమంలోనే పెళ్లిచేసుకోవాలనినిర్ణయించుకున్నారు. స్థానికులు ధర్మశాలకు సమీపంలోని ఖరోటా దివ్య ఆశ్రమంలో హిందూసాంప్రదాయ పద్ధతిలో వారి వివాహంజరిపించారు. ఈ సందర్భంగా హిమాచల్‌ప్రదేశ్ సాంప్రదాయ నృత్యాలతో సందడిచేసారు. ఈ వివాహానికి వధూవరుల విదేశీ స్నేహితులు కూడా హాజరయి వారిని ఆశీర్వదించారు.

# కామన్‌వెల్త్‌లో భారత్‌కు మరో రెండు పసిడి పతకాలు

## రెజ్లింగ్‌లో భజరంగ్‌పూనియా, సాక్షిమాలిక్‌లకు మెడల్స్



**బర్మింగ్‌హామ్,ఆగస్టు 5:** కామన్వెల్త్ క్రీడల్లో భారత్‌కు మరో రెండు స్వర్ణపతకాలు లభించాయి. మల్లవిద్యాపోటీల్లో భజరంగ్‌పూనియా 65 కిలోల విభాగంలో స్వర్ణపతకం సాధించాడు. కెనాకు చెందిన లాచ్‌నల్ మెక్‌నీల్‌ను ఓడించి రెజ్లింగ్‌లో గోల్డ్‌మెడల్ సాధించాడు. అలాగే రియోడిజెనీరో ఒలింపిక్స్‌లో రజతపతక విజేత సాక్షిమాలిక్ కెనడాకు చెందిన అనా గోంజాలెజ్‌ను 62 కిలోల మహిళా విబాగంలో ఓడించి రెండో బంగారుపతకాన్ని సాధించింది. టోక్యోలో జరిగిన 2020 ఒలింపిక్స్‌లో భజరంగ్‌పూనియా రజతపతకం విజేతగా నిలిచాడు. కామన్వెల్త్ గేమ్స్‌లో ఇపుడు మరో సిల్వర్, గోల్డ్ మెడల్స్ ఆతనిపేరిట వచ్చాయి. ప్రపంచఛాపియన్‌షిప్స్‌పరంగా పూనియా ఒక వెండి, రెండు రజతపతకాలుకూడా గెలుపొందాడు. 2014లో గ్లాస్కోలో జరిగిన కామన్వెల్త్‌గేమ్స్‌నుంచి 61 కిలోల విభాగంలో కెరీర్ ప్రారంభించాడు. 2021లో ఒలింపిక్‌మెడల్‌సాధించడంతో ఆతని కెరీర్ మలుపుతిరిగింది. ఇక సాక్షిమాలిక్ పరంగాచూస్తే కామన్‌వెల్త్‌లో మొట్టమొదటి గోల్డ్ మెడల్ విజేతగా నిలిచింది.

**విపక్షాలపై ప్రభుత్వం దర్యాప్తు సంస్థను ప్రయోగిస్తున్న తీరు**

# నియంతృత్వ పాలనను సూచిస్తోంది

**కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ**



**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** పెట్రోల్, నిత్యావసరాల ధరలు పెరుగుదలపై కాంగ్రెస్ దేశవ్యాప్తంగా నిరసనలకు దిగింది. నేటి నుంచి పదకొండు రోజులపాటు వివిధ రూపాల్లో ఈ నిరసనలు కొనసాగించనున్నట్లు వెల్లడించింది. ఈ క్రమంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, పలువురు సీనియర్ నేతలు మీడియా సమావేశం నిర్వహించి, కేంద్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా నిరసించారు. విపక్షాలపై ప్రభుత్వం దర్యాప్తు సంస్థలను ప్రయోగిస్తోన్న తీరు నియంతృత్వ పాలన ప్రారంభాన్ని సూచిస్తోందని రాహుల్ మండిపడ్డారు. ధరల పెరుగుదల, నిరుద్యోగం, సమాజంలో చోటుచేసుకుంటున్న హింస వంటి ప్రజా సమస్యలు లేవనెత్తకూడదు. వాటిని ప్రశ్నిస్తే అణచివేస్తున్నారు. ప్రభుత్వాన్ని ఎవరు ప్రశ్నించినా దర్యాప్తు సంస్థలతో దాడులు చేస్తున్నారు. దేశంలో ప్రజాస్వామ్యం లేదు. దశాబ్దాల క్రితం ఒక్కో ఇటుక పేర్చి ఏర్పాటు చేసిన ప్రజాస్వామ్యాన్ని మనముందే కూల్చివేస్తున్నారు. ఈ వ్యవహారశైలి, నియంతృత్వ పాలన ప్రారంభానికి సూచన. నలుగురైదుగురు ప్రయోజనాల పరిరక్షణ కోసం ఈ ప్రభుత్వం నడుస్తోంది. ఇద్దరు ముగ్గురు వ్యాపారుల కోసం ఇద్దరు వ్యక్తులు నియంతృత్వ పాలనకు పాల్పడుతున్నారు. నేను ఇలా ఎంత ఎక్కువగా ప్రశ్నిస్తే నాపై అంత ఎక్కువ దాడి జరుగుతుంది అంటూ రాహుల్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఒక మౌత్‌పీస్. దేశ ఆర్థిక వ్యవస్థలో ఏం జరుగుతుందో ఆమెకు అవగాహన ఉందనుకోవడం లేదు అని రాహుల్ అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ ఐడియాలజీని నేను వ్యతిరేకిస్తాను. నా కుటుంబం ప్రాణత్యాగాలు చేసింది. సిద్ధాంతం కోసం పోరాడినప్పుడు ఇది మా బాధ్యత. ఇది ఒక కుటుంబం కాదు. ఇది ఒక ఐడియాలజీ. హిట్లర్ కూడా ఎన్నికల్లో గెలిచేవాడు. ప్రతిసారి ఆయన ఎన్నికల్లో విజయం సాధించేవాడు. జర్మనీ వ్యవస్థలన్నింటిని తన నియంత్రణలోకి తెచ్చుకున్నాడు. మొత్తం వ్యవస్థను నాకు అప్పగించండి. ఎన్నికల్లో ఎలా గెలుస్తున్నారో చూపిస్తాను అని రాహుల్ అన్నారు. రాహుల్ వ్యాఖ్యలపై బిజెపి నేతలు మండిపడ్డారు. మిమ్మల్ని మీరు రక్షించుకోవడం కోసం ఇదిని కించపరచడం మానండి. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ అత్యయిక పరిస్థితిని విధించినట్లే రాహుల్ మీడియా, ఇదిని బెదిరిస్తున్నారు అని కాంగ్రెస్ విమర్శలను బిజెపి తిప్పికొట్టింది.

# ఒక్కరోజులోనే 6.43 లక్షల మందికి వైరస్

## ప్రపంచ దేశాల్లో 58.70 కోట్ల మందికి కరోనా

## 64.31 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా,ఆగస్టు 5:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఒక్కరోజులోనే 6.43 లక్షలకేసులు నమోదయ్యాయి. ప్రతి పదిలక్షల జనాభాలో 43,848 మందికి కరోనాసోకుతుంటే వారిలో 825 మంది చనిపోతున్నారు. ప్రపంచదేశాల్లో ఇప్పటివరకూ 58.70కోట్లమందికి కరోనాసోకి 64.31 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 55.71కోట్లవరకూ ఉంటే మరో 2.35 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోఫ్ దేశాల్లో మొత్తం 21.68 కోట్లమందికి కరోనాసోకి 18.82 లక్షలమంది చనిపోయారు. మరో 9231 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.75 కోట్లవరకూ ఉంటే 74.39 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.12కోట్లమందికి కరోనాసోకి వారిలో 150.07 లక్షలమంది చనిపోయారు. మరో 10,029 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 10.39 కోట్లవరకూ ఉంటే మరో 58.37 లక్షలమంది ఇప్పటికీ కోలుకునే దశలోనే ఉన్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 17.22 కోట్లమందికి కరోనాసోకితే వారిలో 14.50 లక్షలమంది చనిపోయారు. మరో 12,857 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 16.30 కోట్లవరకూ ఉంటే మరో 77.76 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.25 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.17 లక్షలమంది చనిపోయారు. మరో 10,564 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 5.98 కోట్లవరకూ ఉన్నాయి.

# తైవాన్ జలసంధిలోకి చైనా యుద్ధనౌకలు

## గగనతలంలో చైనా యుద్ధవిమానాల విన్యాసాలు



**తైపీ,ఆగస్టు 5:** తైవాన్ సరిహద్దుల్లోకి చైనాకు చెందిన 68 యుద్ధవిమానాలు ప్రవేశించాయని, 13 యుద్ధనౌకలు కూడా సరిహద్దు రేఖను దాటుకుని వచ్చాయని తైవాన్ జలసంధిలోకి ఇవి ప్రవేశించడం అంతర్జాతీయ నిబంధనలను ఉల్లంఘించడమేనని తైవాన్‌ప్రకటించింది. ఏకపక్షంగా దౌర్జన్యంగా చైనా సరిహద్దును దాటి వచ్చిందని, తైవాన్‌కు చుట్టూ ఉన్న సరిహద్దుల్లోను, జలసంధివద్ద కూడా వేధింపులకు గురిచేస్తోందని రక్షణ మంత్రిత్వశాఖప్రకటించింది. శుక్రవారం ఉదయం 11 గంటలకు చైనా యుద్ధవిమానాలు లెక్కకు మించిన సంఖ్యలో వచ్చాయని, అలాగే యుద్ధనౌకలు కూడా సరిహద్దును దాటివచ్చి విన్యాసాలుచేసినట్లు రక్షణశాఖ ఆరోపించింది. చైనా ఖండాంతర క్షిపణులు ప్రయోగించేందుకు సన్నద్ధం కావడం, జలసంది సరిహద్దును దాటుకునిరావడం రెచ్చగొట్టే చర్యలేనని తైవాన్‌ప్రకటించింది. తైవాన్‌చైనాను వేరుచేస్తున్న తైవాన్ జలసంధి సరిహద్దు అనధికారికమే అయినప్పటికీ ఇరుదేశాలు ఒప్పందాలను గౌరవించాలని తైవాన వెల్లడించింది. అమెరికా చట్టసభల స్పీకర్ నాన్సీ పెలోసీ తైవాన్ పర్యటన తర్వాత చైనా దూకుడు పెంచిన సంగతి తెలిసిందే. తొలిసారిగా మిలిటరీ యుద్ధవిమానాలు, యుద్ధనౌకలు జలసంధిని దాటుకుని వచ్చాయని, చైనా 2020లోనే అనధికారిక సరిహద్దు ఎంతమాత్రం అమలు కాదని ప్రకటించి తరచూ చొరబాట్లకు ప్రయత్నిస్తున్నదని తైవాన్ ఆరోపిస్తోంది. తైవాన్ జలసంధి అత్యంతిరుకైనదిగా ఉంటుంది. 130 కిలోమీటర్లు మాత్రమే ఉంది. తైపేయీపై ఇటీవలికాలంలో బీజింగ్ ఆక్రమణలకు విఫలయత్నంచేస్తూ వస్తోంది. తైవాన్ వైమానిక రక్షణ గుర్తింపుజోన్‌వైపే చైనా యుద్ధవిమానాలు ఎక్కువ విన్యాసాలుచేసాయి. ఈ ప్రాంతం తైవాన్‌లోని వాయవ్యమూలగా ఉంది. బుధ,గురువారాల్లో చైనా 49సార్లు చొరబాట్లకు యత్నించిందని, 44 చైనా యుద్ధవిమానాలు సరిహద్దును దాటుకుని వచ్చాయని తైవాన్ రక్షణ మంత్రిత్వశాఖ ఆరోపించింది.

# వైద్య, ఆరోగ్య రంగాలకు అధిక ప్రాధాన్యత



పెట్లాబుర్జు ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలోని వార్డులను మంత్రి హరీశ్‌రావు సందర్శిస్తున్న దృశ్యం

## పెట్లాబుర్జు ప్రభుత్వ ఆస్పత్రిలో పడకల సంఖ్యను పెంచుతాం

### రోగులను శానిటేషన్ సిబ్బంది డబ్బులు అడిగితే తొలగిస్తాం : మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్ (చార్మినార్), ఆగస్టు 5, ప్రభాతవార్త:** తల్లి పాలు అమృతంతో సమానమని, తొలి గంటలోపు శిశువులకు అందే తల్లిపాలు టీకాతో సమానమని, తల్లి పాలు ఎంతో శ్రేష్టమైనవని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి టి. హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వం వైద్య, ఆరోగ్య రంగాలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నదని, వైద్య, ఆరోగ్యం సేవల్లో దేశంలో తెలంగాణ రాష్ట్రం మూడవ స్థానంలో ఉందని ఆయన తెలిపారు. పాతబస్తీ పెట్లాబుర్జు ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో శుక్రవారం జరిగిన తల్లి పాల వారోత్సవాలలో మంత్రి పాల్గొన్నారు. అంతకు ముందు ఆయన పెట్లాబుర్జు ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో మిల్క్ బ్యాంక్‌ను ప్రారంభించారు. ఆసుపత్రిలోని పలు వార్డులను ఆయన సందర్శించి వైద్య సేవలు గురించి గర్భిణీలు మహిళలు, బాలింతలను అడిగి తెలిసుకున్నారు. వైద్య సేవలు బాగా అందుతున్నప్పటికి ఆసుపత్రి శానిటేషన్ సిబ్బంది కాన్పులు సమయంలో డబ్బులు డిమాండ్ చేస్తున్నారని పాతబస్తీకి చెందిన ఓ మహిళ మంత్రి దృష్టికి తీసుకువచ్చింది, ఆసుపత్రిలో ఉన్న పడకల సంఖ్య సరిపోవటంతో లేదని, ఒకే పడకపై ఇద్దరు గర్భిణీ మహిళలు ఉండటం వల్ల ఇబ్బందులకు గురివుతు న్నామని, ఆసుపత్రిలో పడకల సంఖ్యను పెంచాలని మరో గర్భిణీ మహిళ మంత్రి హరీశ్‌రావుకు విజ్ఞప్తి చేసింది. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ ఎన్ఐసియులో రోజుల తరబడి ఉండే శిశువులకు తల్లి పాలు అందాలనే ఉద్దేశంతో పెట్లా బుర్జు ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో మిల్క్‌బ్యాంక్‌ను నెలకొల్పటం జరిగిందని తెలియజేశారు.

ఆరునెలలు పాటు తల్లిపాలు శిశువులకు లభిస్తే చాలావరకు శిశు మరణాలు తగ్గుతాయని, తల్లి పాలు పిల్లలకు ఎంతో శ్రేష్టమైనవని ఆయన తెలిపారు. తెలంగాణ ఏర్పడకముందు తెలంగాణలో 30 శాతం నార్మల్ కాన్పులు జరుగుతుండేవని, అయితే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత వైద్య, ఆరోగ్య రంగాలకు ఎంతో ప్రాధాన్యత ఇవ్వటంతో ప్రస్తుతం తెలంగాణలోని ప్రభుత్వ ఆసుప త్రులలో 61 శాతం నార్మల్ కాన్పులు జరుగుతున్నాయని ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు వెల్లడించారు. పెట్లాబుర్జు ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో అవసారాన్ని బట్టి పడకల సంఖ్యను పెంచుతామని, అదే విధంగా అన్ని వైద్య, పారా మెడికల్ సిబ్బంది పోస్టులను భర్తీ చేస్తామని ఆయన తెలిపారు. గతంలో పెట్లాబుర్జు ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో విధులు నిర్వహించిన సూపరిండెంట్‌పై ఆరోపణలు రావటంతో బదిలీ చేయటం జరిగిందని ఆయన తెలియజేశారు.

ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే పేషంట్లు నుంచి డబ్బులు అడిగితే శానిటేషన్ సిబ్బందిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవటంతో పోలీస్ కంప్లేట్ చేయాలని ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు ఆదేశాలు ఇస్తున్నామని, శానిటేషన్ సిబ్బందికి ఈ నెల నుంచి జీతాలు కూడ పెంచటం జరిగిందని మంత్రి హరీశ్‌రావు తెలిపారు. అవసరమైన పరీక్ష లన్నీ ఆసుపత్రిలోనే చేయాలని, ఒక్క రోగిని కూడ బయటకు పంపిచం వద్దు, ప్రభుత్వం నుంచి ఏది కావాలన్న అది అందుబాటులో ఉంచుతాం, అయితే తప్పులు చేస్తే ప్రభుత్వం కఠినంగా వ్యవహ రిస్తుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ శ్వేతామహంతి, డిఎంఇ డాక్టర్. కె. రమేష్‌రెడ్డి, ఎమ్మెల్యే క్రాంతి కుమార్, పెట్లాబుర్జు ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ పొన్నారు మాలతి, ఆర్ఎంఓ వన్ డాక్టర్ సి.పి. జైన్‌తో పాటు ఆసుపత్రికి చెందిన వైద్యులు పాల్గొన్నారు. కాగా ఈ కార్యక్రమానికి ఎంఐఎంకు చెందిన ఒక్క నాయకుడుసైతం హాజరు కాలేదు.

## తెలంగాణలో దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు

### బెజవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న మంత్రి ఇంద్రకరణ్

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** తెలంగాణలోని దేవాలయాలను ప్రత్యేక నిధులతో అభివృద్ధి చేయనున్నట్లు దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న కనకదుర్గ అమ్మవారిని దర్శిం చుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ ఇఒ భ్రమరాంబ అర్చకులు సాదరంగా స్వాగతం పలికారు. దుర్గమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి అల్లోలకు వేద పండితులు వేద ఆశీర్వచనం అందజేశారు. అనంతరం అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసకుంటున్నామనీ, ఇందులో భాగంగా ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తున్నట్లు చెప్పారు. దుర్గమ్మను దర్శనం చేసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. అందరినీ చల్లగా చూడాలని దుర్గమ్మను కోరుకున్నట్లు మంత్రి తెలిపారు.



జెండా ఊపి ప్రారంభిస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్

## బిసి హక్కుల కోసం ఢిల్లీని ముట్టడిస్తాం

### బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** దేశంలో అరవైకోట్ల మంది బిసిలు హక్కుల సాధనకోసం రాజీలేని పోరాటాన్ని కొనసాగించి ఢిల్లిని ముట్టడించడానికి బిసి సిద్దంగా ఉన్నారని బిసిసంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఆగస్టు 7వ తేదీన ఢిల్లీలోని తలకోటోర్ స్టేడియంలో జరగనున్న ఓబిసి జాతీయ మహాసభకు తెలంగాణ నుంచి వందలాదిమంది బిసి ప్రతినిధులు శుక్రవారం కాచిగూడ రైల్వేస్టేషన్ నుంచి బయలుదేరారు. ఈసందర్భంగా ఢిల్లీవెళ్తున్న ప్రతినిధులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ జెండాఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు అతీతంగా బిసిలను ఏకం చేయడానికి దేశవ్యాప్తంగా బిసిడిమాండ్లపై జాతీయ మహాసభలో చర్చించి, తీర్మానించి దేశవ్యాప్తంగా బిసి ఉద్యమ కార్యాచరణను ప్రకటించనున్నట్లు తెలిపారు. 7న జాతీయ మహాసభ, 8న జాతీయ కార్యవర్గ సమావేశం, 9నపార్లమెంట్ ముట్టడి కార్యక్రమం చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఢిల్లీకి వెళ్ళినవారిఆలో కుల్కచర్ల శ్రీనివాస్, విక్రంగౌడ్, సదానందం, మణిమంజరి, నరేష్ ప్రజాపతి, జాజుల లింగం, నగేష్, మహేష్‌యాదవ్, పాలకూరి కిరణ్, స్వర్ణ తదితరులు ఉన్నారు.

## ఆలస్యంగా వచ్చిన బస్సు

### టిఎస్ఆర్టీసికి వినియోగదారుల ఫోరం జరిమానా

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** బస్సు ఆలస్యంగా రావడంతో పాటు గమ్యస్థానానికి కూడా ఆలస్యంగా చేరుకున్న కారణంగా టీఎస్ ఆర్టీసికి వినియోగదారుల ఫోరం జరిమానా విధించింది. హైదరాబాద్‌కు చెందిన న్యాయవాది ఫహీమా బేగం 2019 ఆగస్టు 9న దిల్‌సుఖ్‌నగర్ నుంచి మణుగూరు వెళ్లేందుకు టికెట్ బుక్ చేసుకున్నారు. అయితే, సాయంత్రం 7.15కు రావాల్సిన బస్సు నాలుగు గంటలు ఆలస్యంగా 11.15కు వచ్చింది. అలాగే, ఉదయం 5.45 గంటలకు గమ్యస్థానానికి చేరుకోవాల్సిన బస్సు 9.45 గంటలకు చేరుకుంది. బస్టాండులో నాలుగు గంటల పాటు బస్సు కోసం వేచి చూడటంతో ఫహీమా బేగం అస్వస్థతకు గురయ్యారు. బస్సు ఎందుకు ఆలస్యమైందని ప్రశ్నించినందుకు డ్రైవర్ ఆమెతో దురుసుగా ప్రవర్తించారు. దీంతో ఆమె రంగారెడ్డి జిల్లా వినియోగదారుల ఫోరాన్ని ఆశ్రయించారు. దీనిపై స్పందించిన ఆర్టీసీ ఫహీమా ఆరోపణలు నిరాధారమని ఆరోపించింది. తమ సేవల్లో లోపం లేదని వాదించింది. అయితే, సాక్ష్యాలను పరిశీలించిన వినియోగదారుల ఫోరం సేవల్లో లోపం ఉన్నట్లు గుర్తించింది. మణుగూరుకు బస్సు 2.20 గంటల ఆలస్యంగా చేరుకున్నదనీ, దీంతో న్యాయవాది అస్వస్థతకు గురైన మందుల చీటీ కూడా ఉండటంతో ఆమె అస్వస్థతకు గురైందని నిర్ధారించింది. టికెట్ డబ్బు రూ.631తో పాటు పరిహారంగా రూ.1000, కేసు ఖర్చుల కింద మరో రూ.500ను 45 రోజుల్లో చెల్లించాలని ఆదేశించింది.

## ప్రాసిక్యూటింగ్ అధికారుల ఖాళీలను భర్తీ చేయాలి

### సర్కారుకు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రాసిక్యూషన్ విభాగంలో ఖాళీగా వున్న ప్రాసిక్యూటింగ్ అధికారుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ డిమాండ్ చేసింది. ఈ మేరకు సంస్థ కార్యదర్శి పద్మనాభ రెడ్డి చీఫ్ సెక్రటరీ సోమేష్ కుమార్‌కు శుక్రవారం లేఖ రాశారు. రాష్ట్రంలో క్రిమినల్ కేసుల్లో నింది తులుగా వున్న వారికి పది శాతంలోపే శిక్షలు పడుతున్నాయని, ఇది చాలా నిరాశజనకమైన ఫలితమని, ఆందోళన కలిగించే అంశమని, సర్కారు వైఫల్యం కొట్టొచ్చినట్లు గా వుందని ఆయన తెలిపారు. ఇలా జరగడం వెనుక అనేక కారణాలు వున్నాయని, ఇందులో ముఖ్యమైనది ప్రాసిక్యూటింగ్ అధికారుల ఖాళీలు భర్తీ చేయక పోవడం ప్రధాన కారణమని ఆయన తెలిపారు. రాష్ట్రంలో 400 ప్రాసిక్యూటింగ్ అధికారులు వుండవలసిన చోట 219 మంది వున్నారని అంటే 45 శాతం పోస్టులు ఖాళీగా వు న్నాయని ఆయన వెల్లడించారు. ఖాళీగా వున్న పోస్టుల్లో అనుభవజ్ఞులైన వారిని నిబంధనల మేరకు భర్తీ చేయకుండా రాజకీయ నాయకుల సిఫార్సులతో కొందరు న్యాయవాదులను అవుట్ సోర్సింగ్ పద్దతిన మూడేళ్ల కాలపరిమితి కోసం నియమిస్తున్నారని, ఇది సరైన విధానం కాదని పద్మనాభ రెడ్డి తెలిపారు. ఇలా వస్తున్న వారిలో న్యాయవాద వృత్తిలో రాణించలేని వారు అనేక మంది వున్నారని, వీరంతా అనుభవలేమి చేత కేసులపై దృష్టి పెట్టడం లేదని, దీంతో మెజారిటీ కేసులు వీగి పోతున్నాయని ఆయన పేర్కొన్నారు. కొన్ని సందర్భాలలో సర్కారు తరవున వాదిస్తున్న న్యాయవాదుల ప్రత్యర్థుల చేత కుమ్మక్కై కేసులను నీరుగారుస్తున్నట్లు అభియోగాలు వు న్నాయని, దీనిపైనా విచారణ జరగాల్సిన అవసరం వుందని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రాసిక్యూటింగ్ విభాగంలో ఖాళీలను నిబంధనల మేరకు భర్తీ చేసి, క్రి మినల్ కేసుల విచారణను వేగవంతం చేయడంతో పాటు దోషులకు త్వరితగతిన శిక్షలు పడేలా చేయాల్సిన అవసరం వుందని ఆయన కోరారు. ఇలా చేయకుంటే న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లుతుందని ఆయన ఆవేదన చెందారు.

## ప్రజల దుస్థితి తెలిపేందుకే సిఎంకు మూసీ నీళ్ల బాటిల్

### పోచంపల్లిలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్



**భువనగిరి, ఆగస్టు 5, ప్రభాతవార్త :** ప్రజలు పడుతున్న దుస్థితి తెలిపేందుకు సిఎంకు మూసి నీళ్ల బాటిల్స్ పంపిస్తానని దీంతో స్నానం చేస్తావో, తాగుతావో నీ ఇష్టం అని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పేర్కొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలంలో శుక్రవారం ప్రజా సంగ్రామ యాత్రలో భాగంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతీయ భావాలు ఉన్న వ్యక్తి దాసోజు శ్రవణ్‌ను బిజెపిలోకి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. దాసోజు శ్రవణ్ ఎబివిపి తరపున అనేక ఉద్యమాలు చేశారని తెలంగాణ ఆకాంక్ష ఉద్యమంలో అనేక మందికి సూచనలు, సలహాలు చేశారని అన్నారు. అలాగే మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఈ నెల 21న అమిత్‌షా సమక్షంలో బిజెపిలో చేరనున్నట్లు తెలిపారు. 4వ రోజు కొనసాగిస్తున్న బండి సంజయ్ ముక్తాపూర్ వద్ద విజయదుర్గ రైస్ మిల్ వద్ద పాదయాత్ర ప్రముఖ్ గంగిడి మనోహర్‌రెడ్డి, సహ ప్రముఖ్ జిట్ట బాలకృష్ణరెడ్డిలతో కలిసి సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి కెసిఆర్ గతంలో మూసి నధిలో స్నానం చేస్తానని బోట్లు వేసుకుని తిరిగే పరిస్థితి తీసుకువస్తానని కొబ్బరి నీళ్లలా మారుస్తానని ఇచ్చిన హామిలు అమలు కాలేదన్నారు. ఈ ప్రాంత ప్రజలు బ్రతకలేని స్థితిలో ఉన్నారని, వారు ఎంతటి పరిస్థితి అనుభవిస్తున్నారో తెలిపేందుకే మూసీ నీళ్లను పంపిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా వారి బాధలను దృష్టిలో ఉంచుని ఇచ్చిన హామి మేరకు మూసి ప్రక్షాలన కోసం 4 వేల కోట్లు విడుదల చేసి యుద్ధ ప్రాతిపధికన మూసి ప్రక్షాలన చేయాలన్నారు. రాజగోపాల్‌రెడ్డి కాంగ్రెస్‌లో ఉన్నంత వరకు మంచివాడే అని రాజినామ చేసి బిజెపిలోకి వస్తాననగానే కాంట్రాక్టులు ఇచ్చారని ఆరోపణలు చేయడం హాస్యాస్పదం అన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబ పాలన, అవినీతి రాజ్యమేలుతుందని అన్నారు. రాబోయే మునుగోడు ఎన్నికల్లో బిజెపి ఎట్టి పరిస్థితిలో గెలిచి తీరుతుందని, కేసిఆర్ ప్రజల దృష్టి మళ్లించేందుకు ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని డబ్బులు వెదజల్లినా జనం నమ్మరన్నారు. మునుగోడు ఉప ఎన్నిక తెలంగాణ భవిష్యత్‌ను నిర్దేశించే ఎన్నిక అన్నారు. ఈ సమావేశంలో గూడూరు నారాయణరెడ్డి, పక్కీరు రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ కుమార్తె ఉమామహేశ్వరిది ఆత్మహత్యే: ఫోరెన్సిక్ వైద్యులు వెల్లడి

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ తనయ ఉమా మహేశ్వరి ఆత్మహత్య చేసుకున్నట్లు ఆమె మృతదేహానికి వైద్యపరీక్షలు నిర్వహించిన ఉస్మానియా ఫోరెన్సిక్ వైద్యులు తేల్చారు. ఈ మేరకు నగర పోలీసులకు వారు ఒక నివే దిక అందజేశారు. బంజారాహిల్స్‌లోని తన ఇంట్లో ఐదు రోజుల క్రితం ఉమామహేశ్వరి ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడడం తెలిసిందే. అయితే ఆమె మృతిపై పలువురు అనుమానాలు వ్యక్తం చేయడం విదితమే. దీనిపై ఉమామహేశ్వరి చిన్న కుమార్తె దీక్షిత బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేస్తూ తన తల్లి ఉరివేసుకోవడంతో మరణించిందని ఫిర్యాదు చేశారు. అయితే ఆమె మృతిపై అనుమానాలు వ్యక్తం చేసిన వారు ఎలాంటి ఫిర్యాదులు చేయకున్నా బంజారాహిల్స్ పోలీసులు భౌతికకాయాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించి వైద్యపరీక్షలు నిర్వహించారు. ఉమామహేశ్వరి మృతదేహానికి పరీక్షలు నిర్వహించిన వైద్యులు ఆమె మెడ భాగంలో స్వరపేటిక విరగడం వల్ల మరణం సంభవించిందని తమ శుక్రవారం పోలీసులకు సమర్పించిన నివేదికలో వెల్లడించారు.

## పచ్చదనంతో శోభిల్లుతున్న పట్టణాలు

- 142 పట్టణ, స్థానిక సంస్థల్లో హరితహారం
- సిఎం కెసిఆర్ మక్కువకు అనుగుణంగా హరితక్షేత్రాలుగా అభివృద్ధి
- పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ నేతృత్వంలో పటిష్టంగా అమలు

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని పట్టణాలు పచ్చదనంతో శోభిల్లుతున్నాయి. తెలంగాణకు హరితహారంలో భాగంగా 142 పట్టణ స్థానిక సంస్థలలో అటవీ శాఖ భాగస్వామ్యంతో పట్టణ హరితహారం కార్యక్రమాన్ని రాష్ట్ర పురపాలక శాఖ పటిష్టంగా అమలు చేస్తున్నది. తెలంగాణ రాష్ట్రాన్ని హరిత వనం చేయాలన్న సీఎం కేసీఆర్ లక్ష్యం, చెట్లు, ప్రకృతి, పర్యావరణం పట్ల ఉన్న మక్కువకు అనుగుణంగా పట్టణ స్థానిక సంస్థలలోని ప్రాంతాలను హరితక్షేత్రాలుగా అభివృద్ధి చేస్తున్నారు. పట్టణ హరితహారం అమలును రాష్ట్ర పురపాలన శాఖ మంత్రి కెటి రామారావు, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులు నిరంతరం మానిటరింగ్ చేస్తున్నారు. అందువల్లనే లక్ష్యాలను అధిగమించి మొక్కలు నాటారు. అదేవిధంగా మొక్కల మనుగడ కూడా 91 శాతం ఉన్నది. పట్టణ స్థానిక సంస్థలలో హరితహారం వివరాలు ఇలా ఉన్నాయి. 142 యుఎల్‌బిలలో నర్సరీలు ఉండగా, వీటిలోని మొత్తం వార్డుల సంఖ్య 3618. 142 యుఎల్‌బిలలో ప్రస్తుతం నర్సరీలు 1602 కాగా, వీటిలో గ్రీన్ యాక్షన్ ప్లాన్ ప్రకారం 2021 22 సంవత్సరంలో 141 యుఎల్‌బిలకు ప్లాంటేషన్ లక్ష్యంగా 262.73 లక్షలను నిర్ధారించారు. లక్ష్యాలను మించి 264.81 లక్షల మొక్కలు నాటడం జరిగింది. అంటే లక్ష్యాలను మించి 100.80 శాతం సాధించడం జరిగింది. వాటిలో 91 శాతం మొక్కలు బతికాయి. అలాగే, 2022 23 సంవత్సరంలో జిహెచ్ఎంసి మినహా 141 యుఎల్‌బి లకు ప్లాంటేషన్ లక్ష్యంగా 251.60 లక్షల మొక్కలుగా నిర్దేశించారు. 2022 23 సంవత్సరం కోసం నర్సరీల లక్ష్యం 280.06 లక్షలు కాగా, 235.20 లక్షల మొక్కలు పెంచబడ్డాయి. హెచ్ఎండిఎ, అటవీ శాఖ, ఇతర సరఫరాదారుల నుంచి సేకరణ ద్వారా, నర్సరీలలో సేకరిస్తున్న మిగిలిన మొక్కలు 72.52 లక్షలు కాగా, జూలై 2022 నాటికి 72.88 లక్షల మొక్కల ప్లాంటేషన్ పూర్తయింది. అలాగే 142 యుఎల్‌బిలలో ఇప్పటి వరకు 2,290 పట్టణ ప్రకృతి వనాలు అభివృద్ధి చేయబడ్డాయి. కాగా, గ్రీన్ బడ్జెట్ ప్రొవిజన్‌లో భాగంగా 2020 21 సంవత్సరంలో 141 యుఎల్‌బిలలో రూ. 251.32 కోట్లు కేటాయించబడింది. వీటిలో రూ.185.98 కోట్లు వివిధ భాగాల కింద ఉపయోగించడం జరిగింది. 2021 22 సంవత్సరంలో 283.72 కోట్లు, 2022 23 సంవత్సరంలో263.91 కోట్లు కేటాయించగా, ఆగస్టు 2 తేదీ నాటికి రూ.37.46 కోట్లు వినియోగించారు. తెలంగాణ హరిత నిధిలో భాగంగా ట్రేడ్ లైసెన్స్‌ల నుంచి సేకరించిన మొత్తం రూ.128.87 లక్షలు ఉద్యోగులు, ప్రజాప్రతినిధుల మినహాయింపు రూ.14.28 లక్షలు, హరితనిధికి జమ చేసిన మొత్తం రూ.143.15 లక్షలుగా ఉంది.





హైదరాబాద్‌లో శుక్రవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్

## నిజామాబాద్‌లో హోల్‌సేల్ చేపల మార్కెట్

### మత్స్య శాఖ మంత్రి శ్రీనివాసయాదవ్

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** నిజామాబాద్‌లో అత్యాధునిక వసతులతో కూడిన హోల్ సేల్ చేపల మార్కెట్‌ను ఏర్పాటు చేయడానికి అధ్యయనం చేయాలని మత్స్య శాఖ మంత్రి టి శ్రీనివాసయాదవ్ చెప్పారు. హైదరాబాద్‌లో శుక్రవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఇందుకు ఉన్నత స్థాయి అధికారులతో కమిటీని వేయాలన్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టుతో పాటే, ఇతర నీటి వనరుల ద్వారా చేపల ఉత్పత్తి జరుగుతోందని, అందుకు అనుగుణంగా మార్కెట్ ఏర్పాటు చేస్తే వాటిపై ఆధారపడిన కుటుంబాలకు మేలు జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం జరిగినట్లయితే కర్నాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాలకు చేపలనడు ఎగుమతి చేసే అవకాశం ఉంటుందన్నారు. తద్వారా ఇక్కడ మత్స్య రంగ హబ్‌గా అభివృద్ధి చెందే వీలుంటుందని పేర్కొన్నారు.

## ధరలు ఆకాశంలో.. ఉపాధి, ఉద్యోగాలు పాతాళంలో

- ఇదీ ప్రధాని మోడీ పాలన తీరు
- ప్రజావ్యతిరేక పాలనకు చరమగీతం పాడుదాం
- బిజెపి సర్కార్‌పై కాంగ్రెస్ నాయకుల ధ్వజం

**హైదరాబాద్ (ధర్నాచౌక్), ఆగస్టు 5, ప్రభాతవార్త:** మోడీ పాలనలో ఆకాశంలోకి నిత్యా వసర ధరలు, పాతాళంలోకి ఉపాధి ఉద్యోగాలు పోయాయని కాంగ్రెస్ నేతలు ధ్వజమెత్తారు. శుక్రవారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఛలో రాజ్‌భవన్‌కు పిలుపునిచ్చింది. ఇందులోభాగంగా ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో కాంగ్రెస్ శ్రేణులు చేపట్టిన ధర్నా కార్యక్రమంలో సీనియర్ నేతలు భట్టివిక్రమార్క, ములుగు ఎమ్మెల్యే సీతక్క, మహేష్‌కుమార్‌గౌడ్, మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్, మాజీ మంత్రి చిన్నారెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి నదీమ్ జావిద్ పాల్గొని ప్రసంగించారు. దేశంలో ఆర్థిక మాంద్యం, నిత్యావసర వస్తువులు, పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరల పెంపు, జీఎస్టీ, నిరుద్యోగం, అగ్నిపథ్ పై వారు నిరసన వ్యక్తం చేశారు. ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న మోడీ సర్కార్‌కు గుణపాఠం చెప్పాలని వారు పిలుపునిచ్చారు. ఎనిమిదేళ్ల బీజేపీ పాలనలో ధరలు అడ్డూ అదుపూ లేకుండా పెరిగిపోయాయని, పిల్లలు తాగే పాలమీద, బిస్కెట్ల మీద కూడా పన్నులు వేస్తూ, పేద, మధ్య తరగతి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ అనారోగ్యంగా ఉన్నా, ఈడీ విచారణ పేరుతో వేధిస్తున్నారని మండిపడ్డారు. ఈడీని జేబుసంస్థగా మార్చేసి, ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతులను నొక్కే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. మోదీ సర్కార్ ప్రజావ్యతిరేక విధానాలపై గ్రామగ్రామాన రచ్చబండల్లో విస్తృతంగా చర్చజరపాలని, కాంగ్రెస్ పార్టీని ఖతం చేయాలని కుట్ర చేస్తున్న బీజేపీ ఆశలపై నీళ్లు చల్లాలని పిలుపునిచ్చారు. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ఆందోళనలు జరుగుతున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. ఢిల్లీలో పార్లమెంటు వేదికగా మోడీ సర్కార్‌పై రాహుల్ గాంధీ చేస్తున్న న్యాయపోరాటాన్ని ప్రజల ముందుకు తీసుకువెళ్లాలని, మోడీ పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. అనంతరం చలో రాజ్‌భవన్ పేరుతో ర్యాలీగా బయలుదేరిన కాంగ్రెస్ నేతలను పోలీసులు అడ్డుకున్నారు.

### ముషీరాబాద్ కాంగ్రెస్ నేతల ర్యాలీ

నిత్యావసర వస్తువుల ధరలు, జీఎస్టీ, పెట్రోధరల పెంపును నిరసిస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా కార్యక్రమంకు ముషీరాబాద్ కాంగ్రెస్ నేతలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీగా తరలివెళ్లారు. ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎం.అనిల్‌కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం అశోక్‌నగర్ చౌరస్తా నుండి ఇందిరాపార్కు వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలపై వారు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్‌లు ఆర్.కల్పనాయాదవ్, వాజిద్ హుస్సేన్, ఏ బ్లాక్ అధ్యక్షులు వీ.డి.కృష్ణ, బీ బ్లాక్ అధ్యక్షులు అంజి యాదవ్, సిటీ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పాశం అనిల్‌కుమార్ యాదవ్, మేడి సురేష్, రుషీకేశ్, లోకేష్, వల్లభరెడ్డి, ఆర్.ప్రవీణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




కాంగ్రెస్ ధర్నా నుద్దేశించి ప్రసంగిస్తున్న భట్టి విక్రమార్క

# రాజగోపాల్‌రెడ్డి చరిత్రహీనుడు.. నయవంచకుడు

## మునుగోడు సభలో రేవంత్‌రెడ్డి ఫైర్



**నల్లగొండ, ఆగస్టు 5, ప్రభాతవార్త:** భుజాల మీద మోసిన కార్యకర్తలను, ప్రజలను మోసం చేసిన నయవంచకుడు, చరిత్రహీనుడు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అని పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. మునుగోడు గడ్డ మీద కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురుతుందని రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గంలోని చండూర్‌లో నిర్వహించిన సభలో రేవంత్‌రెడ్డి మాట్లాడారు. పార్టీకి ద్రోహం చేసిన వారికి ప్రజలు బుద్ధి చెప్పాలని శ్రేణులను కోరారు. గతంలో పాల్వాయి స్రవంతికి ఇవ్వాల్సిన టిక్కెట్‌ను రాజగోపాల్‌రెడ్డికి ఇచ్చారని, అప్పుడప్పుడు వారి త్యాగాలు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. మునుగోడులో చరిత్ర హీనుడైన రాజగోపాల్‌రెడ్డి నమ్మిన కార్యకర్తలను మోసం చేసి అమీత్‌షా పంచన చేరారు. మునుగోడులో కాంగ్రెస్ కార్యకర్తలకు ఏ కష్టమొచ్చినా గంటలో దామోదర్‌రెడ్డి వస్తారని, రెండు గంటల్లో తాను వస్తానని రేవంత్‌రెడ్డి చెప్పారు. దామోదర్‌రెడ్డితో కలిసి సభావేదికపై నుంచి కార్యకర్తలకు అభివాదం చేశారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీనే మనకు తెలంగాణ తల్లి. అలాంటి సోనియాను హింసిస్తే ఊరుకుంటామా అని రేవంత్ ఆగ్రహం వెళ్లగక్కారు. రాష్ట్రం ఏర్పాటైన తరువాత మన ప్రభుత్వం అధికారంలోకి రాలేదు. అయినా చింత లేదు. ప్రజాప్రయోజనమే తప్ప అధికారం కాదని సోనియా భావించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఎదుర్కొనే సత్తాలేకే మూసేసిన కేసును తెరిచారు. అన్యాయంగా సోనియాగాంధీ, రాహుల్‌గాంధీలకు నోటీలిసు లిచ్చారు. కరోనాతో పూర్తిగా కోలుకోక ముందే సోనియాగాంధీకి మరోసారి నోటీసులిచ్చారన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి 21వేల కోట్ల రూపాయల కాంట్రాక్టు ఒప్పందం కోసం అమిత్‌షా కాళ్లదగ్గర మోకరిల్లాడని అన్నారు. రాజగోపాల్‌రెడ్డి ఆయన అనుచరులకు తనపై కోడిగుడ్లు, టమాటాలు వేయాలని చెప్పినట్లు తెలుస్తుందని, తమపై ఒక గుడ్డపడితే నీ ఇంటిపై పేడ పడుతందని హెచ్చరించారు. కష్టకాలంలో పార్టీకి కార్యకర్తలు అండగా ఉండాలని, వారికి భవిష్యత్తులో తగిన ప్రాధాన్యత లభిస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఎల్‌పినేత భట్టి విక్రమార్క, పిసిసి ఉపాధ్యాక్షుడు మల్లు రవి, వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్‌కుమార్‌యాదవ్, ఏఐసిసి సెక్రటరీ బోసరాజు, నదీం జావీద్, ములుగు ఎమ్మెల్యే సీతక్క, మాజీ పిసిసి, నల్లగొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, మాజీ మంత్రి జి.చిన్నారెడ్డి, మాజీ సిఎల్‌పి నేత జానారెడ్డి, అద్దంకి దయాకర్, మాజీ జడ్పీచైర్మన్ బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లోని రిజర్వాయర్లలో నీటి మట్టం వివరాలు

| రిజర్వాయర్ పేరు | నిల్వ సామర్థ్యం (టిఎంసి) | ప్రస్తుత నిల్వ (టిఎంసి) | ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు) | అవుట్‌ఫ్లో (క్యూసెక్కులు) |
|---|---|---|---|---|
| **కృష్ణా పరీవాహకం** | | | | |
| ఆలమట్టి | 129.72 | 115.24 | 18,000 | 0 |
| నారాయణపూర్ | 37.64 | 35.64 | 4,000 | 4,000 |
| ఉజ్జయిని | 117.24 | 107.19 | 4,840 | 523 |
| జూరాల | 9.66 | 8.07 | 92,000 | 78,188 |
| తుంగభద్ర | 100.86 | 101.15 | 47,090 | 34,524 |
| శ్రీశైలం | 215.81 | 214.85 | 2,38,561 | 2,28,161 |
| నాగార్జునసాగర్ | 312.05 | 245.34 | 1,32,833 | 6,421 |
| మూసీ | 4.46 | 2.84 | 14,833 | 11,878 |
| పులిచింతల | 45.77 | 39.12 | 21,434 | 10,400 |
| **గోదావరి పరీవాహకం** | | | | |
| జైక్వాడి | 102.73 | 95.94 | 11,390 | 2,407 |
| సింగూరు | 29.91 | 28.61 | 19,961 | 30,101 |
| నిజాంసాగర్ | 17.80 | 16.39 | 22,400 | 22,400 |
| శ్రీరామసాగర్ | 90.31 | 78.34 | 82,510 | 88,602 |
| మధ్యమానేరు | 27.50 | 20.47 | 14,943 | 12,113 |
| దిగువ మానేరు | 24.07 | 20.82 | 21,643 | 25,625 |
| కడెం | 7.60 | 3.15 | 2,356 | 3,345 |
| శ్రీపాద ఎల్లంపల్లి | 20.18 | 16.31 | 47,982 | 40,955 |

# స్వతంత్ర భారత వజ్రోత్సవాల నిర్వహణపై జిఓ జారీ

### కలెక్టర్లు, జిల్లా మెజిస్ట్రేట్లు విధిగా పాటించాలని ఆదేశం

**నల్లగొండ, ఆగస్టు 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో స్వతంత్ర భారత వజ్రోత్సవాల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ వేడుకలను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా మెజిస్ట్రేట్లకు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ కార్యదర్శి వి.శేషాద్రి ఉత్తర్వులు జారీ చేశారు. భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలను పురస్కరించుకుని రాష్ట్రంలో ఈనెల 8 నుంచి 22 వరకు రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించాలని సీఎం కేసీఆర్ ఇప్పటికే నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి ఎంపి కేకే నేతృత్వంలో కమిటీ కూడా ఏర్పాటైంది. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రజల్లో దేశభక్తిని పెంపొందించే విధంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు, కవి సమ్మేళనాలు, రంగోలి నిర్వహించనున్నారు. అదే విధంగా ఈనెల 21న అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలను సైతం నిర్వహించనున్నారు. కాగా, స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల కార్యక్రమాలు ఈ నెల 22న ఎల్బీ స్టేడియంలో జరిగే ప్రత్యేక కార్యక్రమాలతో ముగియనున్నాయి.

# ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

### ముఖ్యమంత్రి కెసిఆర్ నివాళులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 5:** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర స్వాప్నికుడు ప్రొఫెసర్ జయశంకర్ జయంతి (ఆగస్టు 6) సందర్భంగా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆయనకు నివాళులర్పించారు. ఉమ్మడి పాలనలో నాడు తెలంగాణకు జరిగిన నష్టాలను, కష్టాలను వివరిస్తూ, తెలంగాణ స్వరాష్ట్ర ఆకాంక్షలను, ప్రజల్లో ఉద్యమ భావజాలాన్ని ప్రొఫెసర్ జయశంకర్ రగిలించాలని సిఎం కెసిఆర్ స్మరించుకున్నారు. జయశంకర్ స్ఫూర్తితో ఉద్యమాన్ని కొనసాగించి, మొక్కవోని దీక్షతో సాహసోపేత పోరాటం చేసి స్వరాష్ట్రాన్ని సాధించుకున్నామని సిఎం కెసిఆర్ తెలిపారు. జయశంకర్ సార్ ఆశించినట్లుగానే స్వయం పాలనలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని సిఎం అన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమానికి పాటుపడుతూ, సకల జనుల అభ్యున్నతిని సాధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ కలను సాకారం చేస్తున్నదని సిఎం అన్నారు.



# ఎర్ర కాలువకు వరద: అప్రమత్తం చేసిన అధికారులు

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త:** జంగారెడ్డిగూడెం మండలం కొంగువారిగూడెం వద్ద గల కరాటం కృష్ణమూర్తి ఎర్ర కాలువ జాలాశయం నుంచి ఎక్కువ పరిమాణం లోనీటిని విడుదల చేస్తున్న దృష్ట్యా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సంబంధిత అధికా రులను అప్రమత్తం చేసినట్లు తహసీల్దార్ కె.స్వీ జోజి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఎర్ర కాలువ జలాశయం దిగువ ప్రాంతాలైన లక్కవరం, పంగి డిగూడెం, పేరంపేట, చక్రదేవరపల్లి, గురవాయిగూడెంలకు సంబంధించిన గ్రామ రెవెన్యూ అధికారులను, రెవెన్యూ సహాయకులను ప్రాజెక్టుకు సంబంధించి భద్రత, ముందు జాగ్రత్త చర్యలు నిమిత్తం ఈ నెల 9వ తేది వరకు 24 గంటలు విధులను కేటాయిస్తూ ఉత్తర్వులను జారీ చేశామన్నారు. సంబంధిత సిబ్బంది ఆయా గ్రామా ల్లోని ప్రజలందరినీ అప్రమత్తం చేస్తూ టాంటాం, ఆటో ప్రచారం ద్వారా గ్రామ ప్రజ లకు తెలియపర్చడంతో పాటు జలాశయానికి సంబంధించిన వివరాలను ఎప్పటిక ప్పుడు తహసీల్దార్ కార్యాలయానికి పంపాలని ఆ ఉత్తర్వుల్లో ఆదేశించామని తహసీ ల్దార్ జోజి తెలిపారు.

# అత్యంత ఘనంగా వజ్రోత్సవాల ప్రారంభ సమావేశం

### డిజిపితో కలిసి హెచ్ఐసిసిలో ఏర్పాట్లను పరిశీలించిన సిఎస్ సోమేశ్‌కుమార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 5:** రాష్ట్రంలో ఈనెల 8వ తేదీ నుంచి 22వ తేదీ వరకు నిర్వహించే స్వతంత్ర భారత వజ్రోత్సవాల ప్రారంభ సమావేశం 8వ తేదీన హెచ్ఐసిసిలో అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రారంభోత్స సమావేశానికి రాష్ట్ర ముఖ్య మంత్రి కెసిఆర్ ముఖ్య అతిధిగా హాజరవుతున్నారని, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జెడ్పీటీసీలు, ఎంపీపీలతో సహా ఇతర ప్రజా ప్రతినిధులు హాజరవుతారని చెప్పారు. తొలుత జాతీయ పతాకావిష్కరణతో ప్రారంభమయ్యే ఈ కార్యక్రమాల్లో భాగంగా 75 వీణ కళాకారులచే దేశభక్తి గీతాల వాయిద్య ప్రదర్శన, స్వతంత్ర సమర యోధులను తలుచుకునే శాస్త్రీయ నృత్యప్రదర్శన, ఫ్యుజన్ డాన్స్ కార్యక్రమాలుంటాయని పేర్కొన్నారు. అనంతరం సిఎం కెసిఆర్ సందేశం ఉంటుందని వివరించారు. అత్యంత వైభవంగా నిర్వహించే ఈ స్వతంత్ర్య భారత వజ్రోత్స వాల ప్రారంభోత్స వ కార్యక్రమానికి హాజరయ్యే వారందరికీ ప్రత్యేక ఇన్విటేషన్లు పంపిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి వచ్చే ఎంపిపి, జెడ్పీటీసీలకు ప్రత్యే కంగా బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. స్వతంత్ర భారత వజ్రోత్సవాల ప్రారంభ సమావేశం నిర్వహించే హెచ్ఐసిసి వేదికలో ఏర్పాట్లను ఆయన డిజిపి మహేందర్‌రెడ్డి, ఇతర అధికారులతో కలిసి శుక్రవారం సాయంత్రం పరిశీలించారు.

# గ్రావెల్ దోపిడీలో వైఎస్సార్సీ నేతలు

### బిజెవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంశీకృష్ణ ధ్వజం

**కావలి(నెల్లూరు), ఆగస్టు 5 ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కావలిలో అక్రమ లేఅవుట్లతో పాటు గ్రావెల్ దోపిడీలో వైసిపి నేతలు నిమగ్నమై వున్నారే తప్ప అభివృద్ధిని విస్మరించారని బిజెపై యం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంశీకృష్ణ తీవ్ర స్థాయిలో ధ్వజమె త్తారు. బిజెవైయం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కేతిరెడ్డి విష్ణుతేజరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం కావలి జాతీయ రహదారిపై బిజెవైయం యువసంఘర్షణ యాత్ర భారీ స్థాయిలో సాగింది. కావలి పట్టణ ఓవర్ బ్రిడ్జి సెంటర్‌లో జరిగిన బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కావలి ఎమ్మెల్యే గ్రావెల్ సంపాదనలో వున్న మక్కువ అభివృద్ధిలో లేదని విమర్శించారు. రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమ న్నారు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే వున్న చందంగా అభివృద్ధి వుందన్నారు. నిధులు లేవన్నారు. రాష్ట్రంలో అరాచక పాలన తప్ప అభివృద్ధి శూన్యమన్నారు. రానున్న ఎన్నికలలో వైసిపి ప్రభుత్వానికి చరమగీతం పాడాలన్నారు. బిజెపి రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ సభ్యులు కందుకూరి వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ కావలి పట్టణంలో, నియోజకవర్గంలో రోడ్లు బాగా దెబ్బతిన్నాయన్నారు. ఓవర్ బ్రిడ్జిపై గుంతలు పూడ్చే దిక్కులేదన్నారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అభివృద్ధిని విస్మరించారన్నారు. ఈ ఎమ్మెల్యే మూడేళ్ళ పాలనలో చేయలేని అభివృద్ధి ఇక పట్టుమని 16 నెలల్లో అభివృద్ధి ఏమి చేయగలడని ప్రశ్నించారు. ఎమ్మెల్యే పరిపాలన తీరు తెన్నులపై విమర్శనాస్త్రాలు సంధించారు.

# ధరలపై దద్దరిల్లిన ఢిల్లీ

దుస్తుల్లోనే హాజరయ్యారు. విపక్షాల గందరగోళంతో ఉభయ సభల కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడింది. వాయిదాల పర్వం కొనసాగింది. పార్టీ నేతలు ఎంపిలు మొత్తం పాదయాత్రగా రాష్ట్రపతి భవన్‌వరకూ వెళ్లాలని సిద్ధం అయినప్పటికీ మధ్యలోనే వారిని పోలీసులు అడ్డుకున్నారు. పార్లమెంటు బయట, ఎఐసిసి కేంద్ర కార్యాలయవద్ద కూడా పోలీసులకు కాంగ్రెస్‌నేతలు ప్రజాప్రతినిధులకు మధ్య వాగ్యుద్ధాలునడిచాయి. ప్రియాంక గాంధీ బారికేడ్లు దాటుకుని వచ్చేందుకు ప్రయత్నించగా మహిళా పోలీసులు ఆమెను లాగిపడేసారు. ఆపై అదుపులోకి తీసుకున్నారు. అదేవిధంగా మాజీ చీఫ్ రాహుల్ గాంధీ పార్లమెంట్ హౌస్‌కాంప్లెక్స్‌వద్ద ధర్నా నిర్వహించారు. ఆ తర్వాత పార్టీ నిర్ణయానుసారం రాష్ట్రపతిభవన్‌కు మార్చ్ నిర్వహించేందుకు సిద్ధం అయ్యారు. ధరల పెరుగుదల, నిత్యావసరాలపై జిఎస్‌టిపెంపు, నిరుద్యోగం వంటి వాటిపై కాంగ్రెస్ దేశవ్యాప్త నిరసనలు కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే. ఎంపిలు నాయకులు వెంటనే జిఎస్‌టిపెంపును విత్‌డ్రాచేయాలని నినాదాలుచేసారు. కాంగ్రెస్ పార్టీ చీఫ్ సోనియాగాంధీ మహిళా ఎంపిలతోకలిసి బ్యానర్ చేతపట్టి పార్లమెంట్ ఒకటవ నెంబరు గేట్‌వద్ద నిరసన నిర్వహించారు. నిరసనకారులను ఢిల్లీపోలీసులు అడ్డుకున్నారు. రాష్ట్రపతి భవన్‌వైపు వెళ్లనీయకుండా వారిని కట్టడిచేసారు. ఇతర ఎంపిలను పోలీసులు విజయ్‌చౌక్‌వద్ద అదుపులోకి తీసుకున్నారు. రాహుల్‌గాంధీతోపాటు సీనియర్ నాయకుడు కెసి వేణుగోపాల్, అధిర్‌రంజన్‌చౌదరి, గౌరవ్‌గగోయ్‌లతోపాటు మొత్తం 64 మంది ఎంపిలను అదుపులోకి తీసుకున్న పోలీసులు వారిని విజయ్‌చౌక్‌నుంచి పోలీస్ వ్యాన్‌లో తరలించారు.

ప్రజాస్వామ్యంఖూనీ అవుతోందని, నిత్యావసరాల ధరలపెరుగుదలపై నిరసన తెలిపితే పోలీసులు దౌర్జన్యంచేస్తున్నారన్నారు. ధర్నా సందర్భంగా కొందరు పార్టీ ఎంపిలను పోలీసులు దారునంగా కొట్టారని తెలిపారు. విజయ్‌చౌక్‌లోని కొన్ని ఫోటోలుకూడా ఈసందర్భంగా చూపించారు. నియంతృత్వ కేంద్ర ప్రభుత్వం భయపడుతోందని, ద్రవ్యోల్బణం పెరుగుతోందని, నిరుద్యోగం మరింత ఉధృతం అయిందని, అధికారపార్టీ విధానాలకారణంగానే ప్రజలు ఇబ్బందులపాలవుతున్నారన్నారు. నిరసన తెలిపిన నేతలను తన అధికార మదంతో అణిచివేస్తోందని రాహుల్‌గాంధీ తెలిపారు. ధర్నాలో పాల్గొన్న నాయకులందరూ నల్లకుర్తాలు, షర్టులు ధరించి నిరసన తెలిపారు. ఢిల్లీపోలీసులు నిరసనలకు అనుమతి నిరాకరించారు. అయినప్పటికీ విపక్ష పార్టీ దేశరాజధానిలో నిరసనప్రదర్శనను నిర్వహించేందుకే నిర్ణయించింది.

**బారికేడ్లు దూకి రోడ్డుపై కూర్చుని ప్రియాంక ధర్నా..**

ధరల పెంపు, నిత్యావసర వస్తువులపై జిఎస్టీ, నిరుద్యోగం వంటి పలు అంశాలపై కాంగ్రెస్ శుక్రవారం చేపట్టిన దేశవ్యాప్త నిరసన తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసింది. దేశ రాజధాని ఢిల్లీలో రాష్ట్రపతిభవన్, ప్రధాని కార్యాలయాన్ని ముట్టడించేందుకు హస్తం పార్టీ ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలోనే ఉద్రిక్త పరిస్థితులు నెలకొనగా పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంకగాంధీ వాద్రా సహా పలువురు నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే ఆందోళనల్లో పాల్గొన్న ప్రియాంకగాంధీని పోలీసులు బలవంతంగా లాక్కెళ్లి వ్యాన్ ఎక్కించడంపై కాంగ్రెస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. దేశ రాజధానిలో భారీ ఎత్తున నిరసనలు చేపట్టేందుకు కాంగ్రెస్ నేడు పిలుపునివ్వగా పోలీసులు అప్రమత్తమయ్యారు. ఆ పార్టీ ప్రధాన కార్యాలయం సహా పలు ప్రాంతాల్లో భారీగా పోలీసులు మోహరించారు. పార్టీ కార్యాలయం పరిసరాల్లో 144 సెక్షన్ విధించారు. కాంగ్రెస్ నేతలను ర్యాలీకి అనుమతించలేదు. దీంతో ప్రియాంక గాంధీ వాద్రా కాంగ్రెస్ ప్రధాన కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన బారికేడ్లను ఎక్కి దూకి రోడ్డుపై కూర్చుని ధర్నా చేపట్టారు. ఇక్కడ నిషేధాజ్ఞలు ఉన్నందున ధర్నా చేయవద్దని పోలీసులు ఆమెకు సూచించారు. కానీ ఆందోళనను విరమించేందుకు ప్రియాంక ఒప్పుకోకపోవడంతో మహిళా పోలీసులు ఆమెను బలవంతంగా లాక్కెళ్లి పోలీసు వ్యాన్ ఎక్కించారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలను కాంగ్రెస్ నేతలు ట్విటర్‌లో పోస్ట్ చేస్తూ కేంద్రంపై మండిపడ్డారు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న ఓ మహిళా నేత పట్ల ఇలాగే ప్రవర్తిస్తారా? అంటూ ధ్వజమెత్తారు. ఆందోళన సమయంలో ప్రియాంక గాంధీ మాట్లాడుతూ ధరల పెరుగుదలను మంత్రులు చూడలేకపోతున్నారు. అందుకే మేం ప్రధాని ఇంటి వరకు వెళ్లి చూపించాలనుకున్నాం. కానీ వారు మాపై దౌర్జన్యం చేయాలని చూస్తున్నారు అని దుయ్యబట్టారు. అంతకుముందు పార్టీ ఎంపిలతో కలిసి రాహుల్ గాంధీ పార్లమెంట్ భవనం నుంచి రాష్ట్రపతి భవన్ వరకు మార్చ్ చేసేందుకు ప్రయత్నించారు. అయితే విజయ్‌చౌక్ వద్ద పోలీసులు వీరిని అడ్డుకున్నారు. పరిస్థితి ఆందోళనకరంగా మారడంతో రాహుల్‌గాంధీ సహా పలువురు నేతలను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

# ప్రతిష్టాత్మకంగా ఆర్మీ నియామక ర్యాలీ

**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 5 ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరులోని ఏసీ స్టేడియంలో సెప్టెంబర్ 15 నుండి 26 వరకు ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీకి ప్రతిష్టా త్మకంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 11 సంవత్సరాల తర్వాత నెల్లూరులో నిర్వహించబోయే ఈ కార్యక్ర మానికి రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి అభ్యర్థులు హాజరవుతారన్నారు. అగ్నిపథ్ పేరుతో నిర్వహించబోయే ఈ ర్యాలీకి ఇప్పటికే 34,338 మంది అభ్య ర్థులు దరఖాస్తు చేసుకున్నారన్న కలెక్టర్ వారిలో 970 మందికి జిల్లాకు చెందినవా రన్నారు. గతంలో కంటే ఈ సారి జిల్లా నుండి 50 శాతం అదనంగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని వారిలో వెనుకబడ్డ తరగతులకు చెందిన వారిని, పేదవా రిని గుర్తించి నియామకాలకు ఎంపికయ్యేలా రెండు బ్యాచ్‌లుగా ఉచితంగా శిక్షణా కార్యకమాలు నిర్వహించనున్నామన్నారు. నెలరోజులపాటు కొనసాగనున్న ఈ శిక్షణ లో ఆయా అభ్యర్థులు శారీరికంగా..మానసికంగా దృఢంగా తయారయ్యేలా చేయ డంతోపాటు రాతపరీక్షలలోనూ ఉత్తీర్ణత సాధించేలా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్న కలెక్టర్ జిల్లా నుండి ఎక్కువమంది అగ్నివీరులు ఎంపికయ్యేలా ఈ శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.

ఇక నగరంలో పదిరోజులపాటు జరిగే అగ్నివీర్ నియామకాలకు సంబంధించి వివిధ జిల్లాల నుండి హాజరయ్యే అభ్యర్థులకు..ఆర్మీ అధికారులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు ప్రణాళికాబద్ధంగా జరుపుతున్నామన్నారు. ఇందులో భాగంగా 24 గంటలపాటు విద్యుత్‌సౌకర్యం, ఇంటర్నెట్ సౌకర్యం, కంప్యూటర్ల ఏర్పాటు, అభ్యర్థులకు బోజన వసతిసౌకర్యాలు, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుధ్య నిర్వహణ, మెడికల్‌బృందాల ఏర్పాట్లు తదితరాలన్నీ పక్కాగా చేస్తున్నామన్నారు.

# నార్మల్ డెలివరీ చేస్తే రూ. 3,000 ప్రోత్సాహం

### వైద్యులు, నర్సులు, ఆయాలు, ఆశాలు, ఎఎన్ఎంలకు ప్రోత్సాహకం

### ఉత్తర్వులిచ్చిన రాష్ట్ర ప్రభుత్వం

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త :** తెలంగాణలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో నార్మల్ డెలివరీ(సాధారణ ప్రసవాలు)లు చేస్తే ప్రోత్సాహం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతి నార్మల్ డెలివీరీకి రూ. 3000 ఆర్థిక ప్రోత్సాహం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను ఆర్థిక శాఖ కార్యదర్శి రిజ్వీ గురువారం జారీ చేశారు. గతంలో సీ- సెక్షన్ చేస్తే రూ. 10,000 నెగిటివ్ ఇంక్రిమెంట్ ఇచ్చేవారు. ఇప్పుడు అలా కాకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లో నార్మల్ డెలివరీలు చేస్తే ఆర్థిక ప్రోత్సాహం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా నార్మల్ డెలివరీ చేస్తే రూ. 3000 ఆర్థిక సాయం చేయనున్నారు. నార్మల్ డెలివరీలో పాల్గొన్న వైద్యులు, నర్సులు, ఆశాలు, ఎఎన్ఎంలకు ఈ ప్రోత్సాహన్ని అందించనున్నారు. డాక్టర్‌కు రూ. 1000, నర్సులకు రూ. 1000, ఆయాలకు రూ. 500, ఆశాలకు రూ. 250, ఏఎన్ఎంలకు రూ. 250 చొప్పున ప్రోత్సాహం అందించనున్నారు.

# ఏలూరులో టిడ్కో గృహాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ షురూ

### 1104 మంది లబ్ధిదారుల ఎంపిక

**ప్రభాతవార్త-ఏలూరు:** ఎట్టకేలకు ఏలూరు నగరపాలక సంస్థ పరిధిలోని పోణంగి ప్రాంతంలో నిర్మితమవుతున్న టిడ్కో గృహాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైంది. రోజుల్లోనే వీటిని పూర్తి చేసి అధికారికంగా ప్రారంభోత్సవాలు చేసేందుకు కార్పొరేషన్ అధికారులు అన్ని చర్యలు తీసుకుం టున్నారు. ఈ మేరకు టిడ్కో గృహాలు కేటాయిం చిన లబ్ధిదారులకు త్వరలోనే అందజేసే చర్యలు తీసుకున్నట్లు కమీషనర్ షేక్ షాహిద్ అన్నారు. ఏలూరు నియోజకవర్గంలో ఎంపిక చేసిన లబ్ధిదా రులకు గురువారం ఏలూరులోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ కార్యాక్రమాన్ని కమి షనర్ షాహిద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ పిఎంఏవై పథకం క్రింద ఏపి టిడ్కో నిర్మిస్తున్న గృహాల్లో మొత్తం 1104 మంది లబ్ధిదారులను అర్హులుగా గుర్తించడం జరిగిందన్నారు. వీరిలో మొదటి విడతగా 576 మంది లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారం భించినట్లు చెప్పారు. త్వరలోనే మిగిలిన లబ్ధిదా రులకు కూడా రిజిస్ట్రేషన్లు పూర్తి చేసి ప్లాట్లు అం దజేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం లబ్ధి దారులకు కేటాయించిన 300 ఎస్ఎఫ్‌టి ప్లాట్ లకు సంబంధించి అన్ని పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. పోణంగి ప్రాంతంలో నిర్మించిన టిడ్కో గృహాలకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. విడతల వారీగా ఎంపిక చేసిన లబ్ధిదారులందరికీ ప్లాట్ల రిజిస్ట్రేషన్ పూర్తి చేస్తామన్నారు. అందువల్ల ప్లాట్లు కేటాయిం చిన లబ్ధిదారులు ఎటువంటి అపోహలకు పోవ ద్దని, దళారులను నమ్మి మోసపోవద్దని కమీషనర్ షాహిద్ హితవు పలికారు. ప్రభుత్వం పిఎంఏవై పథకం క్రింద అందించే ఈ గృహాలు నేరుగా లబ్ధి దారుని పేరు మీదే రిజిస్ట్రేషన్ చేయడం జరుగు తుందని వివరించారు. కాగా పశ్చిమగోదావరి జిల్లాలోని భీమవరం, పాలకొల్లు ప్రాంతాల్లో టిడ్కో గృహాలను గురువారం రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్‌తో ప్రారంభోత్సవాలు చేయించిన నేపథ్యంలో రోజుల వ్యవధిలోనే ఏలూరులో కూడా టిడ్కో గృహాలు మంత్రులతో ప్రారంభోత్సవాలు చేయించే అవకాశం వుంది.



ఏలూరు సబ్ రిజిష్టర్ కార్యాలయంలో టిడ్కో లబ్ధిదారులకు ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేస్తున్న కమిషనర్ షాహిద్

# దృక్పథం ఉండాలి

ప్రజలపైన భారీగా పన్నులు పెంచుతుందని, రాష్ట్రాలు వ్యతిరేకించినా, పలు అంశాలను కేంద్రం పట్టించుకోవడం లేదనే విషయాన్ని తెలిపిన కెటిఆర్, జిఎస్టీ కౌన్సిల్ కేవలం సలహా ఇచ్చే యంత్రాంగం మాత్రమే అని, నిర్ణయం పూర్తిగా కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉంటుందన్న విషయాన్ని స్పష్టం చేశారు. దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలన్నీటిని ప్రైవేటీకరణ చేయడం ద్వారా రైతులు, ఇతర తరగతుల వర్గాల ప్రయోజనాలు తీవ్రంగా దెబ్బతింటాయని కెటిఆర్ అన్నారు. బిజెపి నాయకులు నోటీతో రెచ్చిపోయి ప్రచారంలో దూసుకుపోతుంటే మీరెందుకు నిశ్శబ్దంగా ఉన్నారన్న ప్రశ్నకు సమాధానంగా ఖాళీ పాత్రలు ఎక్కువ శబ్దం చేస్తాయన్నారు. బిజెపి నేతలు గోబెల్స్ శిష్యులని, అబద్దాలను ప్రచారం చేయడం, ద్వేషం పెంచడంలో సిద్ధహస్తులని కెటిఆర్ అన్నారు. అయితే బిజెపి అబద్ధపు ప్రాపగాండను ఎండగట్టడంతో పాటు ఇదే సమయంలో తాము చేస్తున్న పనులు అభివృద్ధి ప్రజల ముందు ఉంచుతామన్నారు. బండి సంజయ్ స్వయంగా ఇంగ్లీష్‌లో ట్వీట్ చేస్తున్నారా అన్న ప్రశ్నకు ఆ విషయం నువ్వే చెప్పాలంటే చమత్కరించారు. వచ్చే సంవత్సరం వివిధ నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు వస్తాయన్న బండి సంజయ్ ప్రకటనపై ముంగేరి లాల్‌కి హసీన్ స్వప్నే అని కెటిఆర్ చమత్కరించారు. బిజెపి జాతీయ వాదం, మతవాదంతో రాజకీయాలు చేస్తూ ఎన్నికల్లో సునాయసంగా గెలించేందుకు ప్రయత్నం చేస్తుందని, ఈ విషయంలో మీరు వెనుకపడ్డారన్న ప్రశ్నకు సమాధానంగా తమది అభివృద్ధి పూర్వక జాతీయవాదమని, దానిపైనే తాము దృష్టి సారించామన్నారు. తెలంగాణ ప్రజల ప్రేమ, ఆశీర్వాదాలతో టిఆర్ఎస్ పార్టీ తెలంగాణకు సేవ చేయడం కొనసాగిస్తుందన్నారు. తర్వాతి ఎన్నికలకు ఎలా సిద్ధమవుతున్నారు? టిఆర్ఎస్ నుంచి సిఎం అభ్యర్థి మీరేనా? అన్న ప్రశ్నకు సమాధానంగా సమర్థవంతమైన ముఖ్యమంత్రిగా సేవలు కొనసాగిస్తున్న కెసిఆర్‌గా తప్పకుండా ప్రజల ఆశీర్వాదంతో మూడోసారి గెలిచి హ్యాట్రిక్ సాధిస్తారని కెటిఆర్ అన్నారు.

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి లేదా కాంగ్రెస్‌తో పొత్తు ఉంటుందా అన్న ప్రశ్నకు సమానంగా తమ పొత్తు తెలంగాణ ప్రజలతో ఉంటుందన్నారు. రాబోయే ఎన్నికల్లో రెండు జాతీయ పార్టీలతో పోరాడాలన్న ప్రశ్నకు సమాధానం ఇస్తూ కేవలం జాతీయ పార్టీలతోనే ఎందుకు అనేక ఇతర పార్టీలు కూడా ఉన్నాయిగా అన్నారు. మునుగోడు ఉప ఎన్నికకు సంబంధించి మీ కామెంట్ అంటే ముందు ఎన్నిక తాలుకు ప్రకటన జారీ అవ్వని అని అన్నారు. తనకు తెలిసినంత వరకు మునుగోడు అంశం కేవలం మరో ఉప ఎన్నిక మాత్రమే అని, దాంతో ఏం మారుతుందని ప్రశ్నించారు. రాష్ట్రంలో విఆర్‌ఏలకు సంబంధించిన [illegible] అన్నారు. ఐఐటీ బాసర విద్యార్థుల సమస్యలను తామెందుకు పట్టించుకోమని ప్రశ్నించిన కెటిఆర్, వాటిపై ఇప్పటికే ప్రభుత్వం దృష్టి సాధించిందని విద్యాశాఖ మంత్రి ఇంద్రారెడ్డితో పాటు వైస్ చాన్సలర్, డైరెక్టర్ క్యాంపస్‌లో ఉండి విద్యార్థుల సంక్షేమం కోసం పాడుతున్నారని కెటిఆర్ తెలిపారు. హైదరాబాద్ నగరంలో మురికి నీటి నిర్వహణకు సంబంధించి ఎస్ఎన్‌డిపి కార్యక్రమం కొనసాగుతుందని దాని పూర్తి ఫలితాలు త్వరలోనే వస్తాయన్నారు. ట్యాంక్‌బండ్‌పైన కొంతకాలం కొనసాగిన సండే ఫన్ డే కార్యక్రమం త్వరలో తిరిగి ప్రారంభించబోతున్నట్లు తెలిపిన కెటిఆర్ అందుకు సంబంధించి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కార్యదర్శి అరవింద్‌కుమార్‌ను ఆదేశించారు. ప్రజలకు మరిన్ని అర్బన్ లంగ్ స్పేస్‌లను సృష్టించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు.

హైదరాబాద్ నగరంలో ప్రత్యేకంగా ఏవియేషన్ యూనివర్సిటీ లేదా ప్రత్యేక విద్యా సంస్థను ఏర్పాటు చేస్తే బాగుంటుందని నెటిజన్ ఇచ్చిన సలహా మేరకు స్పందించిన కెటిఆర్ ఇప్పటికే క్రాన్ ఫీల్డ్ యూనివర్సిటీ భాగస్వామ్యంతో ఏవియేషన్ సంబంధిత సిలబస్‌ని ప్రారంభించినట్లు కెటిఆర్ తెలిపారు. హైదరాబాద్ ఐటీ రంగంలో దేశంలోని అన్ని ఇతర నగరాల కన్నా వేగంగా ముందుకు పోతున్నదని, ఈ ఆర్థిక సంవత్సరంలో అత్యధిక ఉద్యోగాలను సృష్టించబడ్డాయని తెలిపారు. ఐటీ పరిశ్రమను నగరంలోని ఇతర ప్రాంతాలకు కూడా విస్తరించేందుకు అవసరమైన ప్రోత్సాహకాలను గ్రిడ్ పాలసీ ఇస్తుందని కెటిఆర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో స్పెషల్ ఫుడ్ ప్రాసెసింగ్ జోన్ల ఏర్పాటు దాదాపు 10వేల ఎకరాల్లో 19 విభిన్న ప్రాంతాల్లో ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. రానున్న ఐదు ఏళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా 20లక్షల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ పంటను సాగు చేయాలన్న లక్ష్యంతో ముందుకు పోతున్నామని తద్వారా రైతుల ఆదాయాన్ని పెంచడంతో పాటు వంట నూనెల విషయంలో భారతదేశం దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. తన కాలి గాయం నుంచి కోరుకుంటున్నట్లు, త్వరలోనే విధులకు హాజరు కానున్నట్లు కెటిఆర్ తెలిపారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి సిఎం లేదా ఐటీ మంత్రి అవ్వాలన్న ట్వీట్‌కు స్పందిస్తూ తెలంగాణ రాష్ట్రానికి సేవ చేయడంతో సంతృప్తిగా ఉన్నట్లు, పశ్చిమ బెంగాల్ విషయంలో మమతా బెనర్జీ తన బాధ్యతలను సమర్థంగా నిర్వర్తిస్తున్నారు.





# ట్వీట్స్ సూపర్‌గా వైరల్

నందమూరి కళ్యాణ్‌రామ్ నటించిన తాజా చిత్రం 'బింబిసార'. ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో ఈనెల 5న విడుదలైన సంగతి విదితమే..అదేవిధంగా దుల్కర్‌సల్మాన్ నటించిన 'సీతారామం' కూడ శుక్రవారం విడుదలైంది.. హను రాఘవపూడి ఈచిత్రానికి దర్శకత్వం వహించారు..సీతారామంలో దుల్కర్ సల్మాన్, మృణాల్ ఠాకూర్ జంటగా నటించారు. కాగా కళ్యాణ్‌రామ్ బింబిసార వశిష్ట దర్శకత్వంలో రూపొందిన సోషియో ఫాంటసీ మూవీ.. సంయుక్తామీనన్, వరీన హుస్సేన్ , కేథరిన్ థ్రెస్సా హీరోయిన్లుగా నటించారు.. బింబిసార మూవీ సక్సెస్ అందుకోవటంతో పాటు సినిమా గెలవాలి.. ఇండస్ట్రీ ఎదగాలి అంటూ సీతారామం దర్శకుడు హను రాఘవపూడి తనని కోట్ చేస్తూ హను రాఘవపూడి ట్వీట్ చేశారు.. దీనికి బదులుగా ..మీ మూవీ విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి తప్పకుండా త్వరలో మూవీ చూస్తాను.అలాగేసినిమా అనేది ఫైనల్‌గా గెలవాలి' అంటూ నందమూరి కళ్యాణ్‌రామ్ రీట్వీట్ చేశారు. ఇలా ఆరోగ్యకరమైన వాతావరణంలో ఒకరి సినిమా గురించి మరొకరు పోస్ట్‌చేసిన ఈ ట్వీట్స్ ఇపుడు వైరల్ అవుతున్నాయి.

# '1948-అఖండ భారత్'



ఎంవైఎం క్రియేషన్స్ పతాకంపై బహుముఖ ప్రతిభాశాలి ఈశ్వర్ బాబు.డి దర్శకత్వంలో సీనియర్ ప్రొడ్యూసర్ అండ్ డిస్ట్రిబ్యూటర్ ఎంవై మహర్షి నిర్మిస్తున్న చిత్రం '1948-అఖండ భారత్'..అన్ని భారతీయ, ముఖ్య అంతర్జాతీయ భాషల్లో ఈచిత్రం ఈనెల 12న విడుదల కాబోతోంది. ఈచిత్రంలో గాంధీ పాత్రలో రఘునందన్, నాథురాం గోడ్సేగా డాక్టర్ అర్యవర్ధన్ రాజ్,సర్దార్ వల్లభాయ్‌పటేల్ గా శరత్ దద్బావల, నెహ్రూగా ఇంతియాజ్, జిన్నాగా జెన్నీ, అబ్దుల్ గఫర్‌ఖాన్‌గా సమ్మెట గాంధీ ప్రధానపాత్రలు పోషించగా సుమారు 92 ముఖ్యపాత్రలతో అత్యంత భారీగా నిర్మాణం పూర్తిచేసుకుంది.. ఈచిత్రం విడుదలను పురస్కరించుకుని మీడియాతో సమావేశం నిర్వహించారు. నిర్మాత ఎంవై మహర్షి, దర్శకుడు ఈశ్వర్ డి.బాబు, రచయిత మరియు గాడ్సే పాత్రధారి డాక్టర్ ఆర్యవర్ధన్ రాజు, సంగీత దర్శకుడు ప్రజ్వల్ క్రిష్, ఎడిటరన రాజు జాదవ్, నటుడు సుహాన్ పాల్గొన్నారు. నిర్మాతల మండల ప్రధాన కార్యదర్శి ప్రసన్నకుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. ఈచిత్రాన్ని రూపొందించి తీరు అద్భుతం అన్నారు.. మేకర్స్ మాట్లాడుతూ, 70 సంవత్సరాలపాటు దాచిపెట్టిన నిజానిజాలను , ప్రామాణికంగా పరిశోధన చేసే ఈ సినిమాకు స్క్రిప్టును సిద్ధం చేశామని, మహాత్మాగాంధీ హత్యకు గురి కావటానికి 45 రోజులు ముందు నుంచి హత్య తదనంతర పరిణమాల నేపథ్యంలో ఈచిత్రం తెరకెక్కిందని తెలిపారు. వివాదాలకు తావులేకుండా మరుగున పడిపోయిన వాస్తవాలు వెలికితీయటమే లక్ష్యంగా ఈచిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించామని తెలిపారు..




# పూరి మార్క్ మాస్ యాక్షన్ మూవీ




సెన్సేషనల్ హీరో విజయ్ దేవరకొండ హీరోగా డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం లైగర్. స్పోర్ట్స్ డ్రామాగా రూపొందింది.. పాన్‌ఇండియా మూవీగా రిలీజ్‌కు రెడీ అవుతున్న ఈచిత్రంపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. ప్రచార చిత్రాలు, వీడియోలు, పాటలకు మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈచిత్రం సెన్సార్ పూర్తి చేసుకుంది.. యుబై ఎ సర్టిఫికెట్ అందు కుంది.. ఈచిత్రం 2గంటల 20 నిముషాల విడివి ఉంది.. కాగా విజయ్ దేవరకొండ మేకోవరన సినిమాకు హైలెట్‌గా ఉండబో తోంది. .లెజెండరీ బాక్సర్ మైక్‌టైసన్ కీరోల్‌లో నటిస్తున్నారు.. దీంతో ఈచిత్రం మరింత క్రేజ్‌ను సొంతం చేసుకుంది. రమ్యకృష్ణ కీలక పాత్రలో నటిస్తోంది.. బాలీవుడ్ బ్యూటీ అనన్యపాండే హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈనెల 25న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది..



## త్వరలో పెళ్లిపీటలపైకి బ్యూటీ!

సౌత్ టాప్ హీరోయిన్లలో హన్సిక కూడ ఉంది.. ఈ భామ అల్లు అర్జున్ మూవీ 'దేశముదురు' లో తొలిసారిగా కన్పించి అనతికాలంలో ఎనలేని అభిమానులను సొంతం చేసుకుంది.. సుమారు 50 సినిమాల్లో ఇప్పటిదాకా ఆమె నటించింది.. అంతే కాదు దక్షిణాదిని స్టార్ హీరోల సరసన నటించింది.. ఇదిలా ఉండగా ఈభామకు సంబందించి ఓ ఆసక్తికరమైన రూమర్ ఒక్కటి విన్పిస్తోంది.. ఈమె వివాహం త్వరలో జరగబో తోందని దక్షిణాదికి చెందిన ప్రముఖ రాజకీయనాయకుడి కుమారుడితో త్వరలో వివాహం జరగబో తోందని టాక్ విన్పిస్తోంది.. ఇరు కుటుంబాలు చాలా రోజుల క్రితంమే ఈ నిర్ణయం తీసుకున్నారని, నిశ్చితార్థంకు డేట్ ఫిక్స్ అయ్యిందని తెలుస్తోంది.. వాస్తవం తెలియాంటే కొద్దిరోజులు వెయిట్ చేయాల్సిందే మరి.

# కళ్యాణ్‌రామ్ అన్నా నవ్వుతప్ప ఎవరూ చేయలేరు



నందమూరి కళ్యాణ్‌రామ్ నటించిన తాజా చిత్రం 'బింబిసార' శుక్రవారం ప్రపంచ వ్యాప్తంగా విడుదలై పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుని సక్సెస్‌ను అందుకుంది.. ఈచిత్రానికి వశిష్ట దర్శకత్వం వహించారు.. కేథరిన్ థ్రెస్సా, సంయుక్త మీనన్ హీరోయిన్లుగా అలరించారు.. ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించటంతో యూనిట్ ఆనందం వ్యక్తంచేసింది.. ఇదిలా ఉంటే ఈ మూవీపై ప్రీరిలీజ్ ఈవెంట్‌లో యంగ్ టైగర్ ఎన్టీఆర్ చేసిన వాఖ్యలు పరిశీలిస్తే అభిమానుల సాక్షిగా ఈచిత్రం కచ్చితంగా మిమ్మల్ని నిరాశపర్చదని, సంతృప్తి పరిచి నందమూరి అభిమానులు కాలర్ ఎగరేసే విధంగా ఉంటుందని ఆయన పేర్కొన్న విషయం తెలిసిందే. ఎన్టీఆర్ అన్నట్టు రిజల్ట్ రావటంతో ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. దీంతో సోషల్ మీడియా ట్విట్టర్ వేదకిగా ఎన్టీఆర్ షేర్ చేసిన ట్వీట్ ఇపుడు వైరల్‌గా మారింది.. 'దాదాపుఏడాదిన్న విరామం తర్వాత కల్యాణ్‌రామన నుంచి వచ్చిన బింబిసార మూవీ ఆశించిన విజయాన్ని రాబట్టటంతోఎన్టీఆర్ తన ఆనందం వ్యక్తం చేశారు. బింబిసార నుంచి గొప్ప విషయాలు వింటున్నాను.. కళ్యాణ్ రామ్ అన్నా.. నువ్వు తప్ప బింబిసార రాజు పాత్రను ఎవరూ భర్తీ చేయలేరు.. దర్శకుడు చాలా అద్భుతంగా ఈసినిమాను హ్యాండిల్ చేశాడు.. సంగీత దర్శకుడు కీరవాణిగారు వెన్నెముకగా నిలిచారు.. దీన్ని విజయవంతం చేసిన నటులు, సాంకేతిక నిపుణులకు వందనాలు' అంటూ ఎన్టీఆర్‌ట్వీట్ చేశారు..

# మెగాస్టార్ అంటే చాలా ఇష్టం..



అందాల భామ అనుపమ పరమేశ్వరన్.. 'అఆ' మూవీ ద్వారా టాలీవుడ్‌కు హీరోయిన్‌గా పరిచయమైంది. ఈచిత్రానికి త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వం వహించారు. ఈ మూవీలో ఆమె పోషించిన నాగవల్లి పాత్రకు మంచి పేరు వచ్చిం ది.. ఆ తర్వాత వరుసగా సినిమా చేస్తూ కెరీర్ లో ముందడుగు వేస్తోంది.. ఇపు డు నిఖిల్‌తో కార్తికేయ2 చేస్తోంది. ఈచిత్రం ఈనెల 13న విడుదల కానుంది.. ప్రస్తుతం ప్రమోషన్స్ జోరుగా కొనసాగుతు న్నాయి.. ఈసందర్భంగా అనుపమ మూవీ గురించి, తన కెరీర్ గురించి పలు ఆసక్తికరమైన విషయాలున అభిమానులతో పంచుకుంది. ఎంతో కష్టపడ యూనిట్ మొత్తం కార్తికేయ2 మూవీ తెరకెక్కించిందని అన్నారు. ఈమూవీలో తన పాత్రకు రిలీజ్ తర్వాత మంచి లభిస్తుందని ఆశిస్తున్నట్టు పేర్కొంది.. అంతేకాదు ఈమూవీ మంచి విజయం సాధిస్తుందనే ధీమాను వ్యక్తంచేసింది..టాలీవుడ్‌లో ఇష్టమైన నటుడు మెగాస్టార్ చిరంజీవి అంటూ పేర్కొంది.. ఆయన సినిమాలు తనకు ఎంతోఇష్టం అని పేర్కొంది.. అటువంటి టాప్‌స్టార్ మూవీలో ఛాన్స్ వస్తే చాలు వెంటనే చేయటానికి తాను రెడీ అంటూ వివరించింది..

## ఇండియన్ 2.. క్రేజీ అప్‌డేట్!

విశ్వనటుడు కమల్‌హాసన్ నటించిన భారతీయుడు చిత్రానికి ఇపుడు సీక్వెల్‌గా ఇండియన్ 2 తెరకెక్కింది.. లైకా ప్రొడక్షన్స బ్యానర్‌లో ప్రముఖ నటీనటులు, టెక్నీషియన్లతో భారీస్థాయిలో రూపొం దించేందుకు మేకర్స్ సన్నాహాలును కంప్లీట్ చేశారు.. ఇందులో కమల్‌హాసన్, కాజల్ అగర్వాల్, రకుల్‌ప్రీత్‌సింగ్, బొమ్మరిల్లు సిద్ధార్థ్, బాబీ సింహా, సముద్రఖనితదితరులు నటిస్తున్నారు. 65శాతం చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈమూవీ అనుకోని విధంగా నిలిచి పోయింది..ఈ నేపథ్యంలో కమల్‌హాసన్, శంకర్‌లు మళ్లీ చిత్రాన్ని పట్టాలెక్కించటానికి సన్నాహాలుచేస్తు న్నట్టు తెలిసింది. అంతేకాదు తాజాగా కాజల్ అగర్వాల్ ఇన్‌స్టాలైవ్‌లో కొన్ని విషయాలును ప్రస్తావించింది. ఇండియన్ 2 సినిమా షూటింగ్‌కు సంబంధించి క్రేజీ అప్‌డేట్ ఇచ్చింది. సెప్టెంబర్ 13 నుంచి ఈ మూవీ చిత్రీకరణ ప్రారంభం కానుందని పేర్కొంది.. అంతే కాదు వీలైనంత




త్వరలో ముగించి వచ్చే ఏడాది రిలీజ్ చేయాలనే భావనతో మేకర్స్ ఉన్నట్టు వెల్లడించింది. నిజానికి ఈచిత్రం సెట్స్‌లో ప్రమాదం జరగటం, ఆ తర్వాత అపుడే కోవిడ్ తరుణం ఉండటంతో సినిమా షూటింగ్ అప్పట్లో ఆగిపోయింది.. పలు కారణాతో లేట్ అవుతూ వచ్చిన విషయం విదితమే.

# ఓటిటిలోకి...



ప్రముఖ హీరో గోపీచంద్ నటించిన హిట్ మూవీ 'పక్కా కమర్షియల్'. ఈచిత్రంలో గోపీచంద్‌కు జోడీగా రాశిఖన్నా నటించింది..గతనెల 1 ఈచిత్రం థియేటర్లలో ప్రేక్షకులముందుకు ~~చ్చింది. సినిమాకు ప్రేక్షకుల నుంచి మిశ్రమ స్పందన వచ్చింది. గీతా ఆర్ట్స్ 2 బ్యానర్‌లో బన్నీవాసు ఈచిత్రాన్ని అల్లు అరవింద్ సమర్పణలో నిర్మించారు. థియేటర్లలో చూడనివారు ఓటిటి స్ట్రీమింగ్ కోసం ఎంతగానో ఎదురు చూశారు. ఎట్టకేలకు ఈచిత్రం ఓటిటి ప్రేక్షకుల ముందుకు వచ్చింది.. శుక్రవారం నుంచి ప్రముఖ ఓటిటి ఆహాలో స్ట్రీమింగ్ అవుతోంది.. ఫ్యామిలీ ఆడియెన్స్‌తోపాటు యూత్ ప్రేక్షకులుకూడ ఈచిత్రం స్ట్రీమింగ్ కోసం ఆసక్తచూపుతున్నారు..




న్యూఈవెంట్ పిక్: 'బింబిసార' విజయోత్సవంలో నందమూరి కళ్యాణ్‌రామ్, యూనిట్ సభ్యులు




న్యూ ఫొటోలుక్ శ్రద్ధాదాస్

# కోవిడ్ పాజిటిక్



ప్రముఖ హీరో అడివి శేష్ తాజాగా 'మేజర్' చిత్రంలో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.. ప్రస్తుతం తన తదుపరి చిత్రం 'హిట్-2' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు.. ఇది త్వరలోనే విడుదల కానుది.. ఇదిలా ఉండగా, అడివి శేష్ తాజాగా కోవిడ్ నిర్ధారణ పరీక్ష చేయించుకోగా, పాజిటివ్‌గా తేలింది.. ఇదే విషయానిన ఆయన ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు. అంతేకాకుండా శుక్రవారం రిలీజైన 'బింబిసార', 'సీతారామం' రెండు చిత్రాలు సూపర్ ఓపెనింగ్స్‌పట్ల ఆయన ఆనందం వ్యక్తంచేశారు. అంతేకాదు తన బ్లాక్ బస్టర్ మూవీ గూడాచారికి సీక్వెల్‌ను కూడ ఆయన పూర్తిచేయాల్సి ఉంది.. పైగా స్పైథ్రిల్లర్‌గా రూపొందునున్న ఈచిత్రం షూటింగ్ త్వరలో ప్రారంభం కానుంది..

# 'సార్' టీజర్‌పై ఇంట్రెస్టింగ్ కామెంట్స్



ధనుష్ హీరోగా నటించిన తాజా చిత్రం 'సార్'. ఈచిత్రానికి వెంకీ అట్లూరి దర్శకత్వం వహించారు. తమిళంలో వాతి పేరిట తెరకెక్కుతోంది..ఈచిత్రం నుంచి టీజర్‌ను మేకర్స్ విడుదల చేసిన సంగతి తెలిసిందే.. తెలుగు, తమిళ భాషల్లో ఈ టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. ఈచిత్రం టీజర్‌ను చూసిన ప్రముఖ దర్శకుడు హరీశ్ శంకరన తాజాగా ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. 'నేను కొంచెం ఆలస్యంగా క్యాచ్ చేశాను.. ధనుష్‌గారి సార్' మూవీ టీజర్‌ను చూసింనందుకు చాలా హ్యాపీగా ఉంది.. ఇది ఉత్సాహంగా, భారీగా కన్పించింది. వెంకీ అట్లూరి సోదరా .. ఈటీజర్ చాలా బాగుంది.. నీ హార్డ్‌వర్క్ కన్పిస్తోంది. టీజర్ సక్సెస్ అయినందుకు యూనిట్‌కు ఆల్‌ది బెస్ట్'అని పేర్కొన్నారు. ఈచిత్రంలో ధనుష్‌కు జోడీగా సంయుక్తమీనన్ నటిస్తోంది... ఇంకా ఈచిత్రంలో సాయికుమార్, తనికెళ్ళ భరణి, సముద్రఖని, తోటపల్లి మధు, నర్రా శ్రీనివాస్, పమ్మిసాయి, హైపర్ ఆది, శర అడుకలం నరేన్, ఇలవర్సు, హరీష్, ప్రవీణ నటిస్తున్నారు.

# ఆమె పండించిన వరి సువాసనభరితం..



లాల్ బస్నా ధాన్..ఇదో రకం ధాన్యం. దీనికో ప్రత్యేకత ఉంది. అదేంటంటే.. ఇవి సువాసననిస్తాయి. దీనికున్న మరో విశిష్ట తేంటంటే.. దీన్ని ఓ మహిళా రైతు సృష్టించింది. **వ్యవసాయం మీద ప్రేమతో సాగువైపు అడుగుపెట్టిన కాదంబిని. ఈ వంగడం రూపకర్త. అంతేకాదు, తోటి మహిళలకు సాగు నైపుణ్యాలూ నేర్పిస్తూ వారి ఆర్థిక ఉన్నతికి కృషి చేస్తోందీమె.**

రైతు కుటుంబంలో పుట్టిన కాదంబినికి చిన్నప్పటి నుంచి వ్యవసాయమన్నా, తోటమని అన్నా చెప్పలేనంత ఇష్టం. డిగ్రీ తర్వాత పెళ్లితో అత్తింట అడుగుపెట్టింది తను. వీళ్లది ఒడిశాలోని రెథువా గ్రామం. భర్తది కూడా రైతు కుటుంబమే. వాళ్లుండే రఘునాథ్‌పుర్‌లో అందరూ వరి పైనే ఆధారపడతారు. కొన్నాళ్లయ్యాక ఖాళీగా ఉండటం నచ్చలేదు తనకు. స్థానికంగా రైతులు స్థాపించిన 'గోరఖ్‌నాథ్ కృషక్ మహాసంఘా అసోసియేషన్'లో సభ్యురాలిగా చేరింది. వారి వద్ద సాగులో నూతన పద్ధతులను తెలుసుకునేది. సొంతంగా ఒక కొత్త మంగడాన్ని కనిపెట్టాలనుకుంది.

**అవగాహన పెంచుకొని..** నేషనల్ రైస్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఎన్నార్ఆర్ఐ), ఒడిశా అగ్రికల్చర్ యూనివర్సిటీ అండ్ టెక్నాలజీకి వెళ్లి శాస్త్రవేత్తలను కలుసుకునేది కాదంబిని. కొత్త వరి వంగడాల గురించి తెలుసుకునేది. క్రమంగా వరి పంట, కొత్తరకాల విత్తనాల ఉత్పత్తి వంటి వాటిపై అవగాహన పెంచుకుంది. వారి చేయూతతో రెండు రకాల వరి వంగడాలను తక్కువ చోటులో పండించి చూపించింది. అవే కేటాకిజుహా, కుద్రత్-3, ఈ రెండురకాలను ఎన్నార్ఆర్ఐ ఆధ్వర్యంలో జరిగిన పరిశోధనల మేరకు పండించింది. 'రెండు మూడు తరాలుగా ఒకే రకమైనవి పండిస్తున్నారు. ఇలా కాకుండా కొత్త ప్రయోగం చేయాలనిపించింది. అది కూడా మంచి సువాసన కలిగే వరిని పండిస్తే బాగుంటుందన్న ఆలోచన వచ్చింది. ఇది అయిదేళ్ల నాటి మాట, కుద్రత్-3, కేటకిజుహా రకాలు రెండింటినీ కలిపి కొత్త వంగడం చేయాలనిపించింది. శాస్త్రవేత్తల సలహాలను పాటిస్తూ ఆ రెండింటినీ కలిపి విత్తనంగా చేయగలిగా దాన్ని పండించే ప్రయత్నంలో విజయం సాధించా, ఇదంతా ఒక రూపానికి రావడానికి దాదాపు అఇయదేళ్లు పట్టింది. నేను పండించిన ఈ కొత్త రకానికి 'లాల్ బాస్నా ధాన్' అని పేరు పెట్టా,



ఇప్పటివరకు ఈ రకాన్ని ఎవరూ పండించలేదు. ఈ ధాన్యాన్ని నా పేరుతో నమోదు చేయించుకోవడానికి ఢిల్లీ పంపా. అక్కడ వివరాలన్నీ అధ్యయనం చేసి ఈ వరిని ఈ మధ్యే నా పేరుతో రిజిస్టర్ చేశారు. దీన్ని పండించడానికి, విక్రయించడానికి నాకు మాత్రమే హక్కు ఉంది. ఈ కొత్తరకం మరి సాగులో రైతు మిగతాపంటల కన్నా ఎక్కువ లబ్ధి పొందుతాడు. ముఖ్యంగా దీనికి నీరు పెద్దగా అవసరం ఉండదు. అధిక దిగుబడినీ అందుకోవచ్చు. 130 రోజుల్లో పంట చేతికొస్తుంది. ఇన్ని ప్రత్యేకతలున్న ఈ బియ్యం రుచిగానే కాదు, సువాసనగానూ ఉంటుంది. బియ్యంతో చేసే స్వీట్లు, ఖీర్, ముధి వంటి వంటకాలకు ఇది బ్రహ్మాండంగా సరిపోతుంది' అని వివరించింది కాదంబిని, స్థానికంగా ఉండే స్వయం సహాయక బృందాల మహిళలకు చేయూతనివ్వాలనుకుంది. కొత్తరకాల పంటలను పండించడంలో వారికి శిక్షణనిస్తూ మహిళాసాధికారత కోసం కృషి చేస్తోంది. తన ఇద్దరు మగపిల్లలను వ్యవసాయానికి సంబంధించిన కోర్సులనే చదివిసోంది. అందరికీ అన్నం పెట్టే అమ్మ దాన్ని పండించడంలోనూ ఎవరికీ తీసిపోదని నిరూపించింది కాదంబిని. ❑

# శ్రీకృష్ణ కుచేల స్నేహాబంధం





శ్రీకృష్ణుడు కుచేలుడు బంధం విడదీయరానిది. కుచేలుడు శ్రీకృష్ణుడి సహాధ్యాయి. ఈయన అసలు పేరు సుధాముడు, కుచేలోపాఖ్యానము మహా భాగవతము దశమ స్కందములో వస్తుంది. కుచేలుడు శ్రీ కృష్ణునికి అత్యంత ప్రియమైన స్నేహితుడు. శ్రీకృష్ణుడు, బలరాముడు, సుధాముడు సాందీపుని వద్ద విద్యాభ్యాసం చేస్తారు. విద్యాభ్యాసం అయ్యాకా శ్రీకృష్ణుడు ద్వారక చేరుకొన్నాడు. కుచేలుడు తన స్వగ్రామం చేరుకొన్నాడు. కుచేలుడికి వివాహం జరుగుతుంది. చాలా పెద్ద సంతానం కలుగుతుంది. బండెడు సంతానంతో రదిద్రబాధ అనుభవిస్తూ ఉంటే కుచేలుడి 'భార్య లోక రక్షకుడైన శ్రీకృష్ణుడిని దర్శనం చేసుకొని రమ్మంటుంది' కుచేలుడు ద్వారకా నగరం పోయేముందు కుచేలుని భార్య ఒక చిన్న అటుకుల మూట కట్టి ఇస్తుంది. కుచేలుడు ద్వారక నగరం చేరుకొని అక్కడ ఉన్న దివ్యమైన భవనాలు రాజప్రాకారాలు చూసి ఈ రాజధానిలో నన్ను శ్రీకృష్ణుడిని కలవనిస్తారా అని సందేహపడతాడు. తన మదిలో లోక రక్షకుడిగా భావించే శ్రీకృష్ణుడి దర్శనం లభిస్తుంది. శ్రీకృష్ణుడు కుచేలుడిని స్వయంగా రాజ సభలోకి ఆహ్వానించి ఉచితాసనం ఇచ్చి కాళ్ళు కడిగి ఆ నీళ్ల తన శిరస్సుపై చల్లుకొంటాడు. ఆ విధంగా ఉపచారాలు అందుకొంటున్న కుచేలుడిని చూసిన సభలో ఉన్నవారు కుచేలుడి అదృష్టాన్ని కొనయాడుతారు. అతిథి మర్యాదలు అన్ని పూర్తయిన కుచేలుడీతో శ్రీకృష్ణుడు చిన్ననాటి జ్ఞాపకాలు జ్ఞప్తికి తెచ్చుకొని ఒకసారి మన గురుపత్ని దర్భలు తెమ్మని పంపితే వర్షం పడడం వల్ల ఎంతకు రాకపోవడం వల్ల మన గురువుగారు మనల గురించి ఎంత ఆందోళనపడిన విషయం గుర్తుచేసుకుంటారు. తరువాత శ్రీకృష్ణుడు కుచేలునితో తనకు ఏమైన తీసుకొని వచ్చావా అని అడుగుతాడు. కుచేలుడు సిగ్గుతో తాను తెచ్చిన అటుకుల మూట దాచుతుంటే శ్రీకృష్ణుడు ఈ విధంగా పలికి ఆ అటుకులు తింటాడు. రెండు మారు మళ్లీ ఆటుకులు గుపెటితో తినబోతుండగా రుక్మిణి స్వామ మీరు మొదటి సారి అటుకులు తినడం వల్లే కుచేలునికి సర్వసంపదలు కలిగాయి అని చెబుతుంది. ఆ తరువాత కుచేలునికి వీడ్కోలు పలుకుతాడు. స్నేహితుల రోజు సందర్భంగా పవిత్రమైన ప్రేమకు ప్రతీక అయిన శ్రీకృష్ణకుచేల స్నేహ బంధం మననం చేసుకుంటే సకల శుభాలు కలుగుతాయి. ఆ స్వామి దయ మనపై వర్షిస్తుంది. ❑

ఆధ్యాత్మికం

**చెలి చిట్కా**


పచ్చిమిర్చిని కోశాక పంచదార కలిపిన చల్లటి నీళ్లతో చేతుల్ని కడిగితే మంటగా ఉండదు. ❑



# అందమైన చిట్టి చిట్టి ముత్యాలు

చిట్టిచిట్టి ముత్యాలని అందంగా, పొందిగ్గా ఒక చోటకు చేరిస్తే? చూడముచ్చటగా ఉంటాయి కదా! ఇప్పుడదే ఫ్యాషన్ నడుస్తోంది. బోలెడు ముత్యాలు.. ఒక పెండెంట్‌ని కలిపి వేసుకోవడం సరికొత్త ట్రెండుగా మారింది. సంప్రదాయ వస్త్రధారణకి నిండుదనం తెచ్చే ఈ ముత్యాల ముచ్చటని మీరూ ఓసారి చూసేయండి.






















# సౌండెక్కువైతే.. అసలుకే మోసం..



ఉదయాన్నే నిద్ర లేపే అలారం దగ్గర నుంచి.. పడుకునే ముందు చూసే టివి వరకు రోజూ రకరకాల తీవ్రతలు గల శబ్దాలు వింటుంటాం. అయితే మన చెవిలో చాలా సున్నితమైన కణాలుటాయి. ఇవి శబ్ద తీవ్రతను కొంతవరకు మాత్రమే తట్టుకోగలవు. కానీ.. మనం వినే మితిమీరిన శబ్దాలు ఈ కణాలపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంటాయి. ఈ క్రమంలో మనం పూర్తిగా వినికిడి శక్తిని కోల్పోయే ప్రమాదం కూడా ఉంది. పైగా ఇలా కోల్పోయిన వినికిడి శక్తిని తిరిగి మనం పొందగలిగే అవకాశాలు చాలా తక్కువన ఇచెబుతున్నారు నిపుణులు. ఈ క్రమంలో అధిక బరువు సమస్యను వ్యాయామాలు డైటింగ్‌లతో ఎలాగైతే పరిష్కరి స్తామో.. శబ్ద తీవ్రత సమస్యను కూడా 'నాయిస్ డైటింగ్'తో నియంత్రించవచ్చు. అది ఎలాగో తెలుసుకుందాం..

మనం సాధ్యమైనంత వరకు చెవులకు ప్రమాదం కలిగించే శబ్దాల నుంచి దూరంగా ఉండడం మంచిది. శబ్ద తీవ్రత ఎంత ఎక్కువగా ఉంటే మన చెవులకు అవి అంత ప్రమాదమని గుర్తుపెట్టుకోండి.

**ఇవి పాటించండి...**

శబ్ద కాలుష్యం గురించి విశ్లేషించేటప్పుడు మనం రెండు విషయాలు దృష్టిలో పెట్టుకోవాలి. మొదటిది. మనం వినే శబ్దం ఎంత తీవ్రత కలిగుంది? రెండోది.. ఆ శబ్దాన్ని మనం ఎంతసేపు వింటున్నాం. 80-85 డెసిబెల్స్ తీవ్రతతో ఉన్న శబ్దాన్ని 15-30 నిమిషాల పాటు వింటే మన వినికిడి శక్తి దాదాపు పాడవుతుందని నిపుణుల అంచనా. ఈ క్రమంలో మనం తీసుకోవాల్సిన కొన్ని జాగ్రత్తలేంటో చూద్దాం..

**ఇయర్ ప్లగ్స్ వాడండి..** అధిక తీవ్రత గల శబ్దాల నుంచి చెవులను రక్షించేందుకు ఇయర్ ప్లగ్స్‌ను వాడండి. ఒకవేళ శబ్దం వెలువడే చోట మీరు కచ్చితంగా ఉండాల్సిన పరిస్థితి ఉంటే ఇయర్ ప్లగ్స్ వాడడం వల్ల చెవులకు కాస్త విశ్రాంతి లభిస్తుంది.

**అంత సౌండ్ వద్దు ...** వివిధ రకాల గ్యాడ్జెట్లలో మ్యూజిక్ వినేటప్పుడు తక్కువ సౌండ్‌తో వినడం అలవాటు చేసుకోండి. వాటివల్ల మనం అధిక శబ్దాల నుంచి మన చెవులను రక్షంచిన వాళ్లమవుతాం. ఇది కాకుండా ఫోన్‌లో సంభాషించేటప్పుడు ఫోన్ వాల్యూమ్ తక్కువ చేసి మాట్లాడండి.

**60:60 రూల్ పాటించండి...** సంగీతం వినేటప్పుడు మ్యూజిక్ ప్లేయర్‌లో 60% వాల్యూమ్ పెట్టి వినండి. అది కూడా 60 నిమిషాలపాటే. ఆ తర్వాత చెవులకు కొద్దిసేపు విశ్రాంతి ఇవ్వడం అవసరం. ప్రైవేట్ పార్టీలు, కన్సర్ట్స్‌కి వెళ్లినప్పుడు స్పీకర్స్‌లో మ్యూజిక్ వినాల్సి వచ్చినప్పుడు ఇయర్ ప్లగ్స్ వాడండి. అవి దాదాపు 15 నుంచి 35 డెసిబెల్స్ వరకు శబ్దాన్ని మన చెవుల్లోకి వెళ్లకుండా నియంత్రిస్తాయి.

**కారులో జాగ్రత్త ..**

సాధారణంగా కారులో ప్రయాణం చేసేటప్పుడు ఎక్కువ సౌండ్‌తో మ్యూజిక్ వింటుంటారు చాలామంది. కానీ అది ప్రమాదకరం. తక్కువ సౌండ్‌తో మ్యూజిక్ ఎంజాయ్ చేయడానికి ప్రయత్నించండి. ❑

# మచ్చలు లేకుండా..



మనలో కొందరికి బ్రా స్ట్రాప్స్ వల్ల ఆ ప్రాంతమంతా రంగు మారి పోతుంది. ఎందుకిలా జరుగుతుంది. ఆ మచ్చలను పోగొట్టాలంటే ఏం చేయాలో చూద్దామా..

నీ పాలు.. బాదం నూనె : మరకలు పడిన చోట పాలు, బాదం నూనె మిశ్రమాన్ని రాసి మృదువుగా మర్దనా చేయాలి. తర్వాత ఆ ప్రాంతాన్ని తువాలుతో మూసేసి పది నిమిషాలు ఆగాక గోరువెచ్చటి నీటితో కడిగేయాలి. సబ్బు వాడొద్దు.

**నిమ్మ రసం, చక్కెర స్క్రబ్ :** ఈ మిశ్రమంతో మెడ వద్దే కాదు ఈ మరకలున్న భుజాలనూ శుభ్రం చేసుకోవలి. చెంచా చక్కెరలో అర చెంచా నిమ్మరసం వేసి బాగా కలిపి ఆ మిశ్రమాన్ని మరకలున్న చోట రాసి మర్దనా చేయాలి. ఇలా తరచూ చేస్తే మరకలు పోతాయి.

**ఎస్సెనియల్ నూనెల్ లావెండర్,** టీ ట్రీ లాంటి నూనెలతో ఆ ప్రాంతాన్ని మృదువుగా రుద్దాలి. వీటి నుంచి చక్కగా పోషకాలు అంది చర్మం కాంతులీనుతుంది.

**సన్‌స్క్రీన్ :** దీన్ని తరచూ రాస్తూ ఉంటే సూర్యరశ్మి నుంచి వచ్చే అతినీల లోహిత కిరణాల బారినుంచి చర్మాన్నికాపాడు కోవచ్చు. పూర్వపు మరకలు మరింత పెరగకుండానూఉంటాయి.

**వాటర్ థెరపీ :** నీళ్ల చర్మ ఆరోగ్యానికి చాలా అవసరం. తగినన్ని నీళ్ల తాగడం వల్ల ఆరోగ్యంగా ఉండటమే కాకుండా చర్మం కూడా తాజాగా, కాంతులీనుతుంది. అంతేకాదు మరకలు, మచ్చలు కాకుండా ఉంటాయి.

**పెరుగు, పసుపు పూత..** చెంచా పెరుగలో చిటికెడు పసుపు వేసి బాగా కలపాలి ఈ మిశ్రమాన్ని మచ్చలున్న చోట రాయాలి. ఇల తరచూ చేస్తూ ఉంటే మార్పు మీకే తెలుస్తుంది.

**సరైంది ఎంచుకోండి..** వీటన్నింటి తోపాటు వీలైతే స్ట్రాప్‌లెస లేదా చిన్న స్ట్రాప్స్ ఉండే బ్రాలను ఎంచుకోండి. ❑

# ఇంట్లోనే వ్యాయామం ..



**స్పాట్ జాగింగ్ ..** జాగింగ్ తెలుసు కదా! దాన్ని ఒకే ప్రదేశంలో నిల్చొని చేయడమన్న మాట. కాళ్లతోపాటు చేతులనీ కదపాలి. దీన్ని అరగంట చేస్తే 215 కేలరీలు కరుగుతాయట.

**యోగా..** దీంతో శరీరంతోపాటు మానసిక ఆరోగ్యం అదనం. శరీరమూ ఫ్లెక్సిబుల్‌గా తయారవుతుంది. పైగా ఇంట్లోనే చేయొచ్చు. ప్రాణాయామం, సూర్య నమస్కారాలను ప్రయత్నించండి. ఆరోగ్యం, రోజంతా ఉల్లాసం.

**స్ట్రెంత్ ట్రైనింగ్..** రెండు లీటర్ వాటర్ బాటిళ్లను నీటితో నింపేయండి. రెండు చేతుల్లో వాటిని పైకి ఎత్తి ఉంచండి. కుర్చీలో కూర్చున్నట్లుగా ఉండి రెండు చేతులతో రెండు బాటిళ్లను కాళ్లపై పెట్టకుండా 30 సెకన్ల పాటు ఉండండి. ఇవీ ఎముకల్నీ దృఢపరిచేవే! రోజు మొత్తంలో ఎప్పుడు వీలు కుదిరినా చేస్తుంటే 200 కేలరీల వరకూ ఖర్చు అవుతాయట.



**ప్లాంక్ :** బోర్లా పడుకోవాలి. మోచేతులు, అరి కాళ్లను ఆధారంగా చేసుకొని శరీరం మొత్తాన్నీ పైకి లేపి ఉంచాలి. 30 సెకన్లు అలా ఉండటానికి ప్రయత్నించాలి. ఓ పది సెట్లు చేయాలి! రోజులు గడిచేకొద్దీ సమయాన్ని క్రమంగా పెంచుకుంటూ వెళితే సరి. 100 కేలరీలు కరుగుతాయి. అదనంగా పొట్ట వద్ద కొవ్వు కరుగుతుంది. వెన్నెముక గట్టి పడతుంది.

**తాడాట :** ఎముకలకే కాదు.. గుండె ఆరోగ్యానికీ ఇది మేలంటారు నిపుణులు. పిరుదులు, నడము దగ్గర పేరుకున్న కొవ్వునీ కరిగించేస్తుంది. 30 నిమిషాలు చేస్తే 280 కేలరీలు దూరం చేసుకోవచ్చు.

# జుట్టు చివర్లు ..



జుట్టు తడిగా ఉన్నప్పుడే పడుకోవడం, గట్టిగా ఉండే దుప్పట్లు, దిండ్లు, కాలుష్యం, పోషకలేమి, సౌందర్య ఉత్పత్తులు, సాధనాలు, సంరక్షణ లేకపోవడం.. ఇలా జుట్టు చిట్లడానికి బోలెడు కారణాలు..

కురులు ఆరోగ్యంగా, చిట్లకుండా ఉండాలంటే పోషకాహారం తీసుకోవాలి. ముఖ్యంగా ప్రొటీన్, ఇనుము, ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలున్న పదార్థాలను తీసుకోవాలి. పాలు, పాల ఉత్పత్తులు, గుడ్లు, చేపలు ఆకు కూరలను రోజువారీ ఆహారంలో చేర్చుకోవాలి.

- జుట్టుకు తప్పనిసరిగా పూతలు, కండిషనర్ వాడాల్సిందే. పూతలు కేశాలకు కావాల్సిన పోషణను అందించి తేమగా ఉంచు తాయి.

మూడు నెలలకోసారి జుట్టు చివర్లను కత్తిరిస్తూ ఉండాలి.

తేనె, పెరుగు, అరటిపండు, బొప్పాయిలతో పూతలను ఇంట్లోనే ప్రయత్నించొచ్చు. వీటిని జుట్టుకు పట్టించి ఇరవై నిమిషాల తర్వాత కడిగేయాలి. షాంపూ చేసుకున్నాక కండిషనర్ వాడటం మరవొద్దు. ❑

# ఆసియాకప్ భారత్ జట్టుపై సెలెక్టర్ల కసరత్తు!



**న్యూఢిల్లీ:** టి20 ప్రపంచకప్‌కు ముందు ట్రైలర్ తరహాలో ఆసియాకప్ 2022 టోర్నీకి సమయం దగ్గరపడుతోంది. దుబాయ్‌వేదికగా ఈనెల 27 నుంచి మినీ ప్రపంచకప్ జరుగుతుంది. మెగా టి20 టోర్నీకి ముందు జరుగుతుండటంతో ఈసారి టి20 ఫార్మాట్‌లో ఆసియాకప్ జరుగుతున్నది. ఇప్పటికే ఈ టోర్నీలోపాల్గొనే కొన్ని దేశాలు జట్లు ప్రకటించాయి. భారత్ జట్టును బిసిసిఐ ఎంపిక కసరత్తులుచేస్తోంది. ఈనెల 8వ తేదీ చేతన్‌శర్మ సారథ్యంలోని సెలక్షన్ కమిటి 15 మంది సభ్యులతో కూడిన జట్టును ప్రకటిస్తుంది.
టోర్నీకి ఓపెనర్లుగా కెఎల్‌రాహుల్ అందుబాటులోకి వస్తే రోహిత్‌శర్మతోకలిసి కొనసాగుతాడు. రాహుల్ పూర్తి ఫిట్‌నెస్‌తో ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే రోహిత్‌కూడా వెన్నుగాయంనుంచి కోలుకున్నట్లు తేలింది. ఇంకా మూడు వారాల సమయం ఉన్నందున ఆతడుకూడా బరిలోకి వస్తాడని అంచనా. మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ ఈటోర్నీతో మళ్లీ రీ ఎంట్రీ ఇస్తాడు. మూడోస్థానంలో ఆతడు ఆడనుండగా నాలుగోస్థానంలో సూర్యకుమార్ యాదవ్ బరిలోకి రావచ్చు. ఇక బ్యాకప్ మిడిలార్డర్‌గా శ్రేయస్ అయ్యర్, దీపక్ హుడాల్లో ఒకరు బరిలోకి దిగనున్నారు. ప్రస్తుత ఫామ్ నేపథ్యంలో దీపక్ హుడాకే ఎక్కువ ఛాన్స్ ఉంది. హార్దిక్ పాండ్యా, రిషబ్ పంత్, రవీంద్ర జడేజా, దినేశ్‌కార్తీక్ బిగ్ హిట్టర్లుగా జట్టులో ప్లేస్ సాధిస్తారు. రవీంద్రజడేజా గాయంతో బాధపడుతున్నాడు. ఆసియా కప్‌లో పాల్గొనడంపై సందేహాలుకూడా ఉన్నాయి. ఫిట్‌గా ఉంటే ఆతనికి ఛాన్స్ ఖాయం. బౌలింగ్‌పరంగా యుజ్వేంద్ర చాహల్ ఏకైక స్పిన్నర్‌గా బరిలోకి వస్తాడు. 3వ స్పిన్నర్ ఆప్షన్‌గా అక్షర్‌పటేల్, రవిచంద్రన్ అశ్విన్‌లో ఒకరికి ఛాన్స్ ఉంటుంది. రవిబిష్ణోయ్‌ను కూడా పరిశీలించే అవకాశం ఉంది.
పేసర్లుగా జస్‌ప్రీత్‌బుమ్రా, భువనేశ్వర్‌కుమార్‌కు అండగా హర్షల్‌పటేల్, అర్షదీప్‌సింగ్‌లు జట్టులోకి వస్తారు. లెఫ్టార్మ్ పేసర్ అయితే ఆవేశ్‌ఖాన్‌కు ఛాన్స్ ఉంటుంది. దాదాపుగా భారత్ జట్టులో రోహిత్‌శర్మ, కెఎల్‌రాహుల్, విరాట్‌కోహ్లీ, సూర్య కుమార్‌యాదవ్, శ్రేయస్ అయ్యర్/దీపక్‌హుడా, రిషబ్‌పంత్, దినేశ్‌కార్తీక్, హార్దిక్‌పాండ్యా, రవీంద్ర జడేజా, భువనేశ్వర్‌కుమార్, జస్‌ప్రీత్‌బుమ్రా, అర్షదీప్‌సింగ్, హర్షల్‌పటేల్, యుజ్వేంద్రచాహల్; రవిచంద్రన్ అశ్విన్, అక్షర్‌పటేల్‌లు ఉంటారు.



## పారా పవర్‌లిఫ్టింగ్‌లో సుధీర్‌కు గోల్డ్‌మెడల్

**బర్మింగ్‌హామ్:** కామన్వెల్త్‌క్రీడల్లో భారత్‌ఖాతాలో ఆరోస్వర్ణంచేరింది. మొత్తం పతకాలు 20కి పెరిగాయి. ఆరు బంగారు, ఏడు రజం ఏడు కాంస్యపతకాలున్నాయి. ముందురోజు అర్ధరాత్రి దాటిన తర్వాత జరిగిన పురుషుల పారా హెవీ వెయిట్‌లిఫ్టింగ్ కేటగిరీలో సుధీర్ బంగారుపతకం సాధించాడు. కామన్వెల్త్ రికార్డు అధిగమించాడు. 134.5 పాయింట్లతో సుధీర్ స్వర్ణం గెలుచుకోగా నైజీరియాకి చెందిన క్రిస్టియన్ 133.6 పాయింట్లతో రజతం, ఇంగ్లండ్ పారా వెయిట్‌లిఫ్టర్ మిక్కీ యులే కాంస్యపతకం దక్కించుకున్నాడు. తొలిప్రయత్నంలో 208 కిలోలు ఎత్తిన సుధీర్ తన రెండోవిడతలో 212 కిలోలు ఎత్తి 134.5 పాయింట్లుసాధించాడు. 27 ఏళ్ల సుధీర్ ఆసియాన్ పారాగేమ్స్‌లో రతజం సాధించాడు. ఇపుడు కామన్వెల్త్‌లో గోల్డ్ సాధించడం విశేషం. గతజూన్‌లో దక్షిణకొరియా వేదికగా ప్రపంచ పారా పవర్‌లిఫ్టింగ్ ఆసియా ఓసియన్ ఓపెన్ ఛాంపియన్‌షిప్‌లో 214 కిలోలు ఎత్తి రజతం సాధించాడు. 2013లో సోనిపట్‌లో పవర్‌లిఫ్టింగ్‌ను కెరీర్‌గా ప్రారంభించాడు. సుదీర్‌పతకం సాధించడంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, కేంద్రమంత్రి హర్‌దీప్‌సింగ్ పూరీలు అభినందించారు.

## క్వార్టర్‌ఫైనల్స్‌లోకి పివిసింధు



**బర్మింగ్‌హామ్:** కామన్‌వెల్త్‌గేమ్స్ 2022లో పివిసింధు క్వార్టర్‌ఫైనల్‌లోకి ప్రవేశించింది. ఉగాండా షట్లర్ హుసీనా కబుగాబెతో శుక్రవారం జరిగిన ఉమన్స్ సింగిల్స్ ప్రీక్వార్టర్‌ఫైనల్‌లో పివిసింధు వరుససెట్లలో విజయం సాధించింది. ఇటీవల ముగిసిన భారత మిక్స్‌డ్ ఈవెంట్‌లోనూ సింధు మెరిసినా మిగిలిన షట్లర్లు మలేసియాపై నిరాశ పరచడంతో భారత్ రజతంతో సరిపెట్టుకుంది. శుక్రవారం ప్రీక్వార్టర్స్‌లో పివి సింధు ఆరంభం నుంచే దూకుడుగా ఆడేసింది.
కేవలం 21 నిమిషాల్లోనే ముగిసిన ఈ మ్యాచ్‌లో పివిసింధు 21:10, 21:9 తేడాతో అలవోకగా గెలిచింది. ఏదశలోనూ సింధుకి హుసీనా పోటీ ఇచ్చినట్లుకనిపించలేదు. సింధు స్పీడ్, ఫిట్‌నెస్ ముందు ఉగాండ షట్లర్‌పూర్తిగా తేలిపోయింది. దాంతో సింధుపెద్దగా కష్టపడకుండానే క్వార్టర్స్‌కు చేరిపోయింది.
మాల్దీవుల షట్లర్ ఫాతిమా నబాహతో ముందురోజు జరిగిన మ్యాచ్‌లోకూడా పివిసింధు ఇలాగే వరుససెట్లలో విజయం సాధించింది. ఆ మ్యాచ్‌లో 21:4, 21:11 తేడాతోగెలిచిన సింధు అదేజోరు మరుసటిరోజు కూడా ఉగాండా షట్లర్‌పై కొనసాగించింది. కామన్‌వెల్త్‌గేమ్స్‌లో భార తపతాకధారిగా పివిసింధు వ్యవహరించిన సంగతి తెలిసిందే.

## కామన్వెల్త్‌లో గల్లీఫైట్
### ఒకరికి రెడ్‌కార్డు, మరొకరికి యెల్లోజారీ

**బర్మింగ్‌హామ్:** కామన్వెల్త్‌క్రీడలత్లో హాకీ క్రీడాకారులమధ్య గల్లీఫైట్ నడిచింది. ఇంగ్లండ్ ప్లేయర్ చొక్కా పట్టుకుని కెనడా ప్లేయర్ దౌర్జన్యానికి దిగడంతో ఒకరికి రెడ్‌కార్డు, మరొకరికి ఎల్లోకార్డు జారీచేసారు. సోషల్ మీడియాలో ఈ ఫైట్ ఇపుడు వైరల్ అవుతోంది. ఇద్దరు హాకీ ప్లేయర్లు సహనం కోల్పోయి ఘర్షణ పడ్డారు. పూల్‌బిలో భాగంగా ఇంగ్లండ్, కెనడా మధ్యజరిగిన హాకీ మ్యాచ్‌లో బాల్రాజ్ పనేసర్, క్రిస్ గ్రిఫ్తిన్స్ గొడవపడ్డారు. దాంతో మ్యాచ్ అధికారులు ఇద్దరు ప్లేయర్లని మందలించడంతోపాటు ఒకరికి రెడ్‌కార్డ్ ఇచ్చి వెలుపలికి పంపించారు. మరొకిరిక యెల్లోకార్డ్ ఇచ్చారు. మ్యాచ్‌లో హాఫ్ టైమ్ ముంగిట ఇంగ్లండ్ 4:1తో ఆధిక్యంలోనిలిచిన దశలో ఈ ఘర్షణ జరిగింది. ఇంగ్లండ్‌కి చెందిన క్రిస్ తొలుత నోరుజారగా కెనడాకి చెందిన బాల్రాజ్ సహనం కోల్పోయి వెంటనే ఆతని జెర్సీ పట్టుకున్నాడు. దాంతో ఇద్దరిమధ్య కాసేపు గల్లీ ఫైట్ నడిచింది. సహచరులు విడదీసే ప్రయత్నం చేసినా ఇద్దరూ ఒకరినొకరు తిట్టుకుంటూ ఒకరినొకరు తోసుకున్నారు. దాంతో మ్యాచ్ అధికారులు రంగప్రవేశంచేసి ఇద్దరికీ సర్దిచెప్పారు. తొలుత ఇంగ్లండ్ ప్లేయర్ జెర్సీని పట్టుకున్న బాల్రాజ్‌కి రెడ్‌కార్డు చూపించి బయటికి పంపించేసారు. అలాగే క్రిస్‌కి యెల్లోకార్డు ఇచ్చారు. ఈ గొడవ తర్వాత మ్యాచ్‌లో అనూహ్యంగా దూకుడు పెరిగింది.

## పారా టేబుల్ టెన్నిస్‌లో ఫైనల్స్‌కు భవీనా



**బర్మింగ్‌హామ్:** కామన్వెల్త్‌క్రీడల్లో భారత్‌కి మరోపతకం ఖాయం అయింది. శుక్రవారం పారా టేబుల్‌టెన్నిస్‌లో పోటీపడిన భవీనా 11:6, 11:6 తేడాతోఇంగ్లండ్‌కి చెందిన సుబెయిలీని ఓడించి ఫైనల్‌కు చేరింది. దాంతో భారత్ ఖాతాలో మరో మెడల్ చేరడం కూడా ఖాయం అయింది. బర్మింగ్‌హామ్ వేదికగా 8రోజులనుంచి జరుగుతున్న కామన్వెల్త్‌గేమ్స్‌లో భారత్ అథ్లెట్లు మెరుగైన ప్రదర్శన ఇస్తున్నారు. ఇప్పటికే వెయిట్‌లిఫ్టింగ్, బాక్సింగ్, లాన్‌బల్స్ తదితర ఈవెంట్లలో భారత్‌కు పతకాలు దక్కాయి. ఈక్రమంలో ఇప్పటికే 20 మెడల్స్‌ని ఖాతాలో వేసుకున్న భారత్ పతకాల పట్టికలో ఏడోస్థానంలో ఉంది. ఇందులో ఆరు బంగారుపతకాలు, ఏడురజతాలు, ఏడు కాంస్యపతకాలున్నాయి. మొత్తంగా పతకాలపట్టిలో ఆస్ట్రేలియా 132 మెడల్స్‌తో టాప్‌లో ఉంది. తర్వాత వరుసగా ఇంగ్లండ్ 118, కెనడా 59, న్యూజిలాండ్ 37, స్కాట్లాండ్ 34పతకాలతో టాప్‌ఐదులో కొనసాగుతున్నాయి.


## క్వార్టర్‌ఫైనల్‌కు చేరిన కిడాంబి శ్రీకాంత్



న్యూఢిల్లీ: కామన్వెల్త్‌క్రీడల్లో భారత షట్లర్ కిడాంబిశ్రీకాంత్ జోరు కొనసాగుతోంది. బ్యాడ్మింటన్ పురుషుల సింగిల్స్‌లోభాగంగాశుక్రవారం శ్రీలంక షట్లర్ దుమిందు అబీ విక్రమతో ప్రీక్వార్టర్‌ఫైనల్‌లో తలపడిన కిడాంబిశ్రీకాంత్ సులువుగా విజయం సాధించాడు. మ్యాచ్‌లో భారత షట్లర్‌కి కనీసపోటీని కూడా దుమిందు ఇవ్వలేకపోయాడు. మ్యాచ్ ఆరంభంనుంచి దూకుడు కొనసాగించిన కిడాంబిశ్రీకాంత్ తొలిసెట్‌ని 21:9తో అలవోకగా చేజిక్కించుకున్నాడు. ఆ తర్వాత రెండోసెట్‌లో దుమిందు పుంజుకునే ప్రయత్నంచేసినా శ్రీకాంత్ ఆతనికి అవకాశం ఇవ్వలేదు. చరకచకా పాయింట్లు సాధిస్తూ 21:12తో రెండోసెట్‌ని గెలవడంద్వారా మ్యాచ్‌ని ముగించేసాడు. ముందురోజు ఉగాండా షట్లర్ డేనియల్‌పై కూడా ఇదేవరుస సెట్లలో కిడాంబి గెలిచాడు. మొదటి సెట్‌నుంచి డేనియల్ తేలిపోగా కిడాంబి 21:9, 21:9 తేడాతో మ్యాచ్‌ని గెలిచాడు. కిడాంబి జోరుచూస్తుంటే కామన్వెల్త్‌గేమ్స్‌లోభారత్‌కి పతకం అందించేలా ఉందని క్రీడాభిమానులు చెపుతున్నారు.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఆగస్టు 5:** ఆర్‌బిఐ రేట్ల పెంపు అంచనాలకంటే స్వల్పంగా ఎక్కువే ఉన్నప్పటికీ, మార్కెట్లు శుక్రవారం లాభాలతో ముగిసాయి. ఉదయం సానుకూలంగా ప్రారంభమైన మార్కెట్లు చివరి గంటన్నరలో కాస్త ఒడుదుడుకులకు లోనైనప్పటికీ చివరికి స్వల్ప లాభాలతో ముగిసాయి. ఆర్‌బిఐ రేట్ల పెంపునకు ఇన్వెస్టర్లు ముందే సిద్ధమై ఉన్న నేపథనంయలో సూచీలు పెద్దగా చలించలేదు. ఆర్‌బిఐ ప్రకటన వెలువడిన వెంటనే ఇంట్రాడే గరిష్టాలను నమోదు చేసిన మార్కెట్లు గరిష్టాల వద్ద అమ్మకాలతో కిందకు దిగొచ్చాయి. రూపాయి బలపడడం, చమురు ధరలు 95 డాలర్ల దిగువకు రావడం కూడా సూచీలకు కలిసొచ్చింది. సెన్సెక్స్ మార్కెట్ ప్రారంభంలో 89.13 పాయింట్లు పెరిగి 58,387.93 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 15.50 పాయింట్లు లాభపడి 17,397.50 పాయింట్ల వద్ద నిలిచింది.




డాలరుతో మారకంలో రూపాయి విలువ 79.47 రూపాయల వద్ద ట్రేడయింది. అల్ట్రాటెక్ సిమెంట్స్, ఐసిఐసిఐ బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, ఇన్ఫోసిస్, విప్రో, యాక్సిస్ బ్యాంకు, ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎల్‌అండ్‌టి, ఐటిసి, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, రిలయన్స్ ఇండస్ట్రీస్, మారుతి సుజుకి, ఇండస్ ఇండ్ బ్యాంకు, బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డిఎఫ్‌సి, టాటా స్టీల్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వంటి షేర్లు నష్టపోయాయి. భవిష్యత్తులో బలమైన వృద్ధి అంచనాల నేపథ్యంలో టాటా ఎలెక్సీ షేర్లు ఇంట్రాడేలో 5శాతానికిపైగా పుంజుకున్నాయి.

## మహీంద్రా నికర లాభం రూ.2,360.70 కోట్లు

**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో మహీంద్రా అండ్ మహీంద్రా ఏకీకృత ప్రాతిపదికన రూ.2,360.70 కోట్ల లాభాలను ప్రకటించింది. వాహన, వ్యవసాయం విభాగాలు రాణించడం భారీ లాభాలకు ఊతమిచ్చాయి. అంతకుముందు ఏడాది ఇదేత్రైమాసికంలో కంపెనీ రూ.331.74 కోట్ల నష్టాల్ని ప్రకటించింది. 2021 ఏప్రిల్-జూన్‌లో నమోదైన రూ.19,171.91 కోట్ల కార్యకలాపాల ఆదాయం ఈ సారి రూ.28,412.38 కోట్లకు పెరిగింది. అదే సమయంలో వ్యయాలు రూ.20,286.24 కోట్ల నుంచి రూ.26,195.01కోట్లకు చేరాయి. వహన విభాగం నుంచి మహీంద్రా అండ్ మహీంద్రా రూ.12,740.94 కోట్ల ఆదాయం లభించింది. క్రితం యేడాది ఇదే సమయంలో ఈ విభాగం నుంచి కంపెనీకి రూ.6,316.79 కోట్ల ఆదాయం వచ్చింది వాహన విక్రయాలు కూడా 85,858 యూనిట్ల నుంచి 1,49,803 యూనిట్లకు చేరాయి. అమ్మకాల్లో 74 శాతం వృద్ధి నమోదు కావడం విశేషం. ట్రాక్టర్లు సహా ఇతర వ్యవసాయ యంత్ర పరికరాల విభాగం నుంచి కంపెనీ రూ.8,427.66 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. క్రితం యేడాది ఇదే త్రైమాసికంలో ఈ విభాగం నుంచి కంపెనీకి రూ.7,188.74 కోట్ల ఆదాయం లభించింది. ట్రాక్టర్ల విక్రయాలు 99,127 యూనిట్ల నుంచి 1,17,413 యూనిట్లకు చేరాయి. దాదాపు 18 శాతం వృద్ధి నమోదైంది. ఆర్థిక సేవల విభాగం నుంచి రూ.2,876.61 కోట్లు, హాస్పిటాలిటీ నుంచి 613.19 కోట్ల ఆదాయం వచ్చింది. ఒక్క స్థిరాస్తి విభాగంలోమాత్రం సమీక్షాత్రైమాసికంలో ఆదాయం రూ.149.51 కోట్ల నుంచి రూ.94.82 కోట్లకు తగ్గింది.

## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు) (Rs. Per Kg)

| | | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 87 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 109 |
| విత్ స్కిన్ | (with skin) | 158 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 180 |

## ఎన్ఆర్ఐలకు ఆర్‌బిఐ గుడ్‌న్యూస్

**ముంబై, ఆగస్టు 5:** సీనియర్ సిటిజన్లకు భారీ ప్రయోజనం కలిగేలా ఆర్‌బిఐ కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలోని విద్యుత్, నీటి బిల్లులు, ఇతర యుటిలిటీ బిల్లులను నేరుగా భారత్ బిల్లు చెల్లింపు వ్యవస్థ (బిబిపిఎస్) ద్వారా చెల్లించడానికి ప్రవాస భారతీయులకు అనుమతినిచ్చేందుకు ప్రతిపాదించింది. ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్, తాజా ద్వైమాసిక ద్రవ్య విధాన ప్రకటనలో శుక్రవారం ఈ మేరకు ప్రతిపాదించారు. క్రాస్-బోర్డర్ ఇన్‌వర్డ్ పేమెంట్‌ల ఆమోదానికి వీలు కలగనుంది. తద్వారా దేశంలో నివసి స్తున్న వారికి మాత్రమే అందుబాటులో ఉన్న ఈ సేవ ఇకపై ఎన్ఆర్ఐలకు లభించనుంది. దీంతో ఎన్ఆర్ఐలకు కూడా భారీ ఊరట కలుగనుంది. దీనికి సంబంధించి విధి విధానాలను త్వరలో జారీచేయనున్నామని గవర్నర్ చెప్పారు. తాజా నిర్ణయం ప్రకారం ఎన్ఆర్ఐలను భారతదేశంలోని వారి కుటుంబాల తరపున యుటిలిటీ, విద్య,ఇతర బిల్లు చెల్లింపులు విదేశాల నుంచే సులభంగా చేసుకోవచ్చు. ఇప్పటికే నెలవారీ ప్రాతిపదికన ఎనిమిది కోట్లకు పైగా లావాదేవీలను ప్రాసెస్ చేస్తున్న ఈ ఇంటర్ ఆపరబుల్ ప్లాట్‌ఫారమ్ విదేశాల్లో నివసిస్తున్న భారతీయులకు, ప్రత్యేకించి వారి కుటుంబాల్లోని సీనియర్ సిటిజన్లకు ప్రయోగకరంగా ఉంటుందని నిపుణులు పేర్కొన్నారు. బిబిపిఎస్ సేవల వృద్ధితో పాటు అదనంగా విదేశీ మారక ద్రవ్యాన్ని పొందవచ్చని యురోనెట్ వరల్డ్‌వైడ్ ఇండియా ఆ సౌత్ ఆసియా మేనేజింగ్ డైరెక్టర్ ప్రణయ్ ఝవేరి అన్నారు.

# వాణిజ్యం

## రెపోరేట్లు పెంచిన ఆర్‌బిఐ

**ముంబై, ఆగస్టు 5:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా మానిటరీ పాలసీ కమిటీ శుక్రవారం కీలక నిర్ణయం తీసుకుంది. మార్కెట్ నిపుణులు, విశ్లేషకుల అంచనాలకు అనుగుణంగానే రెపో రేటును 50 బిపిఎస్ పాయింట్లు మేర పెంచుతూ నిర్ణయాన్ని ప్రకటించింది. ఎంపిసి కమిటీ ఏకగ్రీవంగా ఈ నిర్ణయం తీసుకుందని ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ వెల్లడించారు. తాజా పెంపుతో రెపో రేటు 5.4శాతానికి చేరింది. అలాగే స్టాండింగ్ డిపాజిట్ ఫెసిలిటీ 5.15శాతానికి సర్దుబాటు చేసింది. జిడిపి వృద్ధిని 7.2శాతంగా అంచనా వేశారు. ద్రవ్యోల్బణం 6శాతం కంటే ఎక్కువగానే ఉంటుందని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సిపిఐ ద్రవ్యోల్బణం 6.7శాతంగా ఉంటుందని, 2023-24 ఆర్థిక సంవత్సరానికి 5 శాతంగా ఉంటుందని ఆర్‌బిఐ గవర్నర్ అంచనా వేశారు. భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచ ఆర్థిక పరిస్థితులకు సహజంగానే ప్రభావితమవుతోందని తెలిపారు. ఆర్థికవ్యవస్థ అధిక ద్రవ్యోల్బణంతో సతమతమవుతోంది. ద్రవ్యోల్బణం 6 శాతం కంటే ఎక్కువగానే ఉంటుందని అంచనా వేశారు. త్వరలోనే వంటనూనెలు దిగి రానున్నాయని ఆయన చెప్పారు. కాగా గత మూడు నెలల్లో రెపోరేటును పెంచడం ఇది వరుసగా మూడోసారి. గవర్నర్ శక్తికాంత దాస్ నేతృత్వంలో మూడు రోజుల సమావేశాల అనంతరం కమిటీ పాలసీ విధానాన్ని ప్రకటించింది. అధిక ధరలు, ద్రవ్యోల్బణం, ప్రపంచ ఆర్థికమాంద్యం ఆందోళనల నేపథ్యంలో ఆర్‌బిఐ రేటు పెంపునకే మొగ్గుచూపింది. కొవిడ్ ముందే వృద్ధిరేటు



మందగించడంతో రెపోరేటును 2019 ఫిబ్రవరి నుంచి ఆర్‌బిఐ తగ్గిస్తూ వచ్చింది. కొవిడ్ తొలిరోజుల్లో 2020లో మార్చి, మే నెలల్లో 75 బేసిస్ పాయింట్లు, 40 బేసిస్ పాయింట్ల చొప్పున కోత వేసింది. 2019 నుంచి 2020 మేలోపు రెపోరేటులో 250 బేసిస్ పాయింట్ల మేర కోత విధించి, రికార్డు కనిష్టమైన 4 శాతానికి చేర్చింది. ఆ తర్వాత 11 సార్లు ద్వైమాసిక సమీక్ష జరిగినా రేట్లు సవరించలేదు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మేలో 40 బేసిస్ పాయింట్లు పెంచి, 4.40 శాతానికిచేరింది. జూన్‌లో మరో 50 బేసిస్‌పాయింట్లు పెంచి, 4.90 శాతం, ఇప్పుడు మరో 50 పాయింట్లు పెంచి 5.40 శాతానికి చేర్చింది. దీంతో కీలక వడ్డీరేట్లు కొవిడ్-19 ముందు స్థాయికి చేరాయి. రెపోరేటును 50 బేసిస్ పాయింట్లు పెంచేందుకు పరపతి విధాన కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారని శక్తికాంత దాస్ పేర్కొన్నారు. రెపో రేటుకు తగ్గట్టుగా స్టాండింగ్ డిపాజిట్ ఫెసిలిటీ, మార్జినల్ స్టాండింగ్ ఫెసిలిటీ రేట్లను కూడా 50 బేసిస్ పాయింట్లు పెంచి వరుసగా 5.15 శాతం, 5.65 శాతానికి ఆర్‌బిఐ చేర్చింది.

## పేటిఎం సేవలకు అంతరాయం !

**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** ప్రముఖ పేమెంట్ ప్లాట్‌ఫాం పేటిఎం సేవలకు శుక్రవారం ఉదయం అంతరాయం ఏర్పడింది. పేటిఎం యాప్, వెబ్‌సైట్ వినియోగదారులు పేమెంట్ సమయంలో అవాంతరాలు ఎదుర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఈసమస్య తలెత్తింది. దీనిపై ఫిర్యాదులు అందడం తో పేటిఎం స్పందించి సమస్యను పరిష్కరిం చింది. శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల మధ్య దేశ వ్యాప్తంగా పేటిఎం సేవల్లో అంతరాయం ఏర్పడినట్లు డౌన్ డిటెక్టర్ వెబ్‌సైట్ ద్వారా తెలిసింది. పేమెంట్ చేయడానికి ప్రయత్నించినప్పుడు అకౌంట్ లాగౌట్ అవ్వడంతో పాటు తిరిగి లాగిన్ చేయడానికి ప్రయత్నించినా అవ్వకపోవడంతో యూజర్లు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీనిపై సామాజిక మాధ్యమాల్లో ఫిర్యాదులు చేశారు. దీనిపై వెంటనే పేటిఎం స్పందించింది. నెట్‌వర్క్ఎర్రర్ వల్ల అంతరాయం ఏర్పడిందంటూ ట్వీట్‌చేసింది. మూడు గంటల తర్వాత సమస్యపరిష్కారమైందని పేర్కొంటూ మరో ట్వీట్ చేసింది. భవిష్యత్‌లో ఇలాంటి అవాంతరాలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని, ఎవరికైనా ఇబ్బంది తలెత్తి ఉంటే తమకు వ్యక్తి గత మెయిల్ చేయాలని సూచించింది.

## ఎలక్ట్రిక్ వెహికల్ టెక్నాలజీ ఎక్స్‌పో షురూ

**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** దేశ రాజధాని నగరం న్యూఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లో 15వ ఎలక్ట్రిక్ వెహికల్ టెక్నాలజీ ఎక్స్‌పో 2022 అట్టహాసంగా ప్రారంభమైంది. శుక్రవారం మొదలైన ఈ షో మూడు రోజుల పాటు అంటే ఆగస్టు 7 వరకు కొనసాగుతోంది. అతిపెద్ద ఆటో షోగా భావిస్తున్న ఈ ప్రదర్శనలోల ఎలక్ట్రిక్ వాహనాలు, ఆటో ఉపకరణాలు, బ్యాటరీలు, ఇతర ఉత్పత్తులను ఇక్కడ ప్రదర్శిస్తారు. కేంద్ర సమాచారం ప్రసార క్రీడల మంత్రి అనురాగ్ ఠాకూర్ ఈ ఎక్స్‌పోను ప్రారంభించారు. ద‘ ఇండియాస్ ఇవి సెక్టార్, రోడ్ మ్యాప్ ఫర్ గ్లోబల్ లీడర్‌షిప్’ పేరుతో ఆగస్టు 4న నిర్వహించిన ఒక రోజు సెమినార్ తర్వాత ఈ ఎక్స్‌పో జరుగుతోంది. ఆల్టియస్ ఆటో సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈ ఎక్స్‌పో జరుగుతోంది. సుమారు 100 మంది భారతీయ అంతర్జాతీయ సంస్థలు పాల్గొంటున్నాయి. ముఖ్యంగా ఎలక్ట్రిక్ బైక్‌లు, సైకిళ్లు, స్కూటర్లు, రిక్షాలు, కార్ట్‌లు, ఇతర ఆటో ఉత్పత్తులు ఈ వేదిక ప్రధాన ఆకర్షణగా నిలువనున్నాయి. దేశంలో ఎలక్ట్రిక్ వాహనాలకు ఆదరణ లభిస్తోందని, రానున్న కాలంలో డిమాండ్ మరింత పుంజుకోనుందని ఎక్స్‌పో 2022 నిర్వాహకుడు రాజీవ్ అరోరా ఆశాభావం వ్యక్తం చేశారు. ఇ-వాహనాల తయారీదారులందరిని ఒక వేదిక మీదకుతీసుకొస్తున్న ఈ ఎక్స్‌పోలో పలు లాంచ్‌లు జరగనున్నాయని తెలిపారు. ఈ ఎక్స్‌పో ప్రధాన లక్ష్యంగా కొత్త వ్యాపారాన్ని సృష్టించడం, పర్యావరణ పరిరక్షణ అని ఆయన పేర్కొన్నారు.

## 7 కోట్లు దాటేసిన డీమ్యాట్ ఖాతాలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** డిపాజిటరీ సేవలను అందించే సిడిఎస్ఎల్ మరో కొత్త మైలురాయిని అధిగమించింది. సంస్థ నిర్వహణలో డీమ్యాట్ ఖాతాలు 7 కోట్ల మార్క్‌ను దాటాయి. సిడిఎస్ఎల్ 1999లో కార్యకలాపాలు ప్రారంభించింది. డీమ్యాట్ ఖాతాల ద్వారా ఇన్వెస్టర్ల సెక్యూరిటీల లావాదేవీలకు ఈ సంస్థ సేవలు అందిస్తుంటుంది. తాము ఏడు కోట్ల ఖాతాల మైలురాయిని అధిగమించడం తమకు మాత్రమే కాకుండా, మొత్తం భారత సెక్యూరిటీల మార్కెట్ ఎకోసిస్టమ్‌కు ప్రోత్సాహాన్నిస్తున్నట్లు సిడిఎస్ఎల్ ఎండి, సిఇఒ నెహల్ వోరా అన్నారు. యాక్టివ్ డీమ్యాట్ ఖాతాల సంఖ్యపంగా సిడిఎస్ఎల్ దేశంలోనే అతిపెద్ద డిపాజిటరీ సేవల సంస్థగా ఉంది. మరో సంస్థ ఎన్ఎస్‌డిఎల్ కూడా ఇదే విధమైన సేవలు అందిస్తుంటుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.